ఆంధ్రసచిత్రవారపత్రిక

4-4-75
60 పైసలు





శ్రీ వాణీ ఆర్ట్ కంబైన్స్

పుట్టింటి గౌరవం

కథ-నిర్మాత: ఎన్.వి.సుబ్బరాజు * స్క్రీన్‌ప్లే దర్శకత్వం: పి.చంద్రశేఖరరెడ్డి B.A.,

Rama Rao Arts

అన్నపూర్ణా ఫిలిమ్స్

ANNAPURNA

ఆంధ్రసచిత్ర వారపత్రిక

స్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)

శుక్రవారం : 4-4-'75
ఆనందనామ సం. ఫాల్గుణమాస బ అష్టమి
సంపుటము : 68 సంచిక . 29

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

★

సంవత్సర చందా – రు 33-80 పై.
ఆరుమాసాల చందా – రు 16-90 పై
విడిప్రతి వెల 60 పైసలు

ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520003.

విషయానుక్రమణిక

అట్టమీద బొమ్మ
డింపుల్ కపాడియా చెల్లెలు
సింపుల్ కపాడియా

ఉత్తరాలు

ముఖచిత్రం

14—3—75 ఆంధ్రపత్రిక "వెన్నెలాడై నిర్మల" ముఖచిత్రంతో ఎంతో అందంగా ఉన్నది సీరియల్స్ చాల ఇంటరెస్టింగా సాగుతున్నయ్ "బాలి" గారి బొమ్మలు కథలకు జీవం పోస్తున్నవి బాలి గారి రాపిడ్‌హాండ్ సూపర్బ్

వెంకటే, స్వామి, వి. ఎస్. రావ్ (తెనాలి)

కథలు

'రాజీ' ముగింపు బాగానే వుంది 'రంగులవల' కొత్త సీరియల్ ప్రారంభంలోనే నాలుగు విభిన్న మనస్తత్వాలుగల పాత్రలతో ప్రారంభమయి చాలా ఆసక్తికరంగా వుంది

యుస్ ఎ రాజా, (బి ఎ), యుస్ పద్మా ప్రియ దర్శిని, మత్తి, దావణగెరె తాలూకా, కర్నాటక

* * *

'రాజీ' కథ నన్నెంతో ఆకర్షించింది కన్నెవయసులో కలలు కనడం మానవ సహజం, ప్రకృతిసిద్ధం కాని ఆ కలలు కల్లలుగా చేసుకొని జీవితంలో 'రాజీ' పడక తప్పదు అందులో మూర్తి పాత్ర చిరకాలము మనస్సులో మధుర స్మృతిగా ఉండిపోతుంది

కుమారి జుత్తాడ సావిత్రి (విజయనగరం)

సీరియల్

14—3—1975 వ తారీఖు సంచికలోని శ్రీమతి పరిమళా సోమేశ్వర్‌గారి "అహం—అనురాగం (సీరియల్)లో రఘు "నాకు ఐ ఏ ఎస్ పరీక్షకు కట్టాలని ఉంది వదినా! వచ్చే జులైలోనే పరీక్షలు" అని అంటాడు కాని ఐ ఏ ఎస్ పరీక్షలు ప్రతీ ఏడు సెప్టెంబరు—అక్టోబరు మాసాల్లోనే జరుగుతాయి జులైలో జరుగవు ఈ విషయము రచయిత్రి శ్రీమతి పరిమళా సోమేశ్వర్‌గారు గమనించ ప్రార్థన

కుమారి నూర్జహాన్ బేగం, కుమారి గౌసియాబేగం (గన్నవరం)

మనలో మాట

18—4—'75 సంచిక ఉగాది సంచికగా వేస్తున్నాము ఈ ప్రత్యేక సందర్భంలో వేసే వ్యాసాలు, కవితలు మొదలైనవాటి ఎన్నిక పూర్తయింది కనుక దయచేసి యిక పంపవద్దని రచయితలకు మనవి చేస్తున్నాము .

ఈ సంచికలో ప్రారంభమయిన వ్యంగ్య రచన కాన్ఫరెన్సుల తిరునాళ్లు రాసిన క వ న శర్మగారు పాఠకులకు సుపరిచితులే .


ఫాలాక్షునిడైరీ యీ వారం అందలేదు అట్టమీద బొమ్మ సింపుల్ కపాడియా 'బాబీ' చిత్రంలో యావద్భారత ఖ్యాతిగాంచిన డింపుల్ (కపాడియా) ఖన్నా చెల్లెలు అన్న విషయం పాఠకులలో చాలామంది ఎరుగుదురు అనే అనుకుంటున్నాము కొత్త నవల ఉగాది సంచిక నుంచి ప్రారంభించాలనుకుంటున్నాము ఈ లోగా మా పాఠకులకు సీరియల్‌తో పాటు సీరియల్ వ్యంగ్య రచన ఒకటి, పెద్దకథ ఒకటీ ఉండనే వున్నాయికదా

ఈలపాట యికలేదా !

తెలుగు తెరకు తెలియని ఏదో శాపం
లేకుంటే యేమిటి మరి యీ పాపం
తీరలేదు ఘంటసాల లేని లోపం
మళ్ళీ వినిపించెని వార్త అశనిపాతం
మరి లేదింక రఘురామయ్య యీలపాట
అని వినగానే పడిపోయింది నా నోటిమాట

డాక్టరు కె అప్పలనాయుడు పాటూరు (విశాఖజిల్లా) ★

లోకం పోకడ * -ఊహమెక్



గంట అయిదయింది. విప్పుడెప్పుడా అనుకుంటున్న మేము కాలేజీలోంచి బయటపడ్డాం.

త్వర త్వరగా ఎదురుగావున్న బస్సుస్టాండు చేరాము. రెండు మూడు బస్సులు వచ్చాయి కానీ ఆగకుండా వెళ్లిపోయాయి. ట్రాన్సుపోర్టు వాళ్లని విమర్శిస్తూ బస్సుకొరకు ఎదురు చూడసాగాము. ఇంతలో ఉన్నట్టుండి ఎవరో 'అమ్మా' అని అరచిన అరుపు వినపడ్డది. అంతా అటువైపు పరుగెట్టాము. ఎవరో, 'అయ్యో పాపం' అన్నారు. ఇంకొకరు 'చ్చొ చ్చొచ్చొ' అన్నారు. 'కళ్లు వళ్ళు తెలియదు' అన్నారు ఇంకొకరు. ఎవరికి తోచినట్టు వాళ్లు అంటున్నారు గుంపులోంచి ముందుకెళ్లి చూశాను. ఎవరో ఓ పధ్నాలుగేళ్ళ కుర్రాడు క్రింద పడున్నాడు అతని మీద ఒక విరిగిన సైకిల్ పడుంది అతనికి అంత దూరంలో ఒక సంచి ఆ సంచిలోంచి మట్టిలోపడ్డ బియ్యపు నూకలు పడున్నాయి. ఇంకొక ప్రక్కగా ఒక స్కూటరతను తన స్కూటరును సరిచేసుకొంటున్నాడు.

'అయ్యో! పాపం సైకిల్ పాడయింది' అన్నారు మరలా ఇంకొకరు

'సైకిల్ పోతే పొయ్యింది, ఆ అబ్బాయికి దెబ్బలు తగల్లేదుకదా' అందో ముసిలావిడ.

'సోడా' అని అరచాను.

ఒకతను సోడా కొరకు పరుగెత్తాడు. అంతలో పెద్ద గుంపే తయారయింది. అంతా కసిగా ఆ స్కూటరతనువైపు చూస్తున్నారు. స్కూటరతను స్కూటరుని నిలబెట్టడానికి ప్రయత్నిస్తున్నాడు.

ఆ అబ్బాయి తన సైకిల్ లేపేందుకు ప్రయత్నిస్తున్నాడు. కానీ లాభం లేకపోతోంది. పీక్కుపోయిన కళ్లతో అర్థంకాని బాధతో అందరివైపు చూస్తున్నాడు. ఒంటికి చినిగిన బనీను. ఆ చినిగిన కంతల్లోంచి ఖాళీ కడుపు అల్లాడుతూంది. భయం భయంగా సైకిల్‌వైపు చూసుకొంటున్నాడు. కన్నీళ్లు కారిపోతూన్నాయి. కాళ్లు 'నిలబడమంటూ' స్ట్రైకు చేస్తున్నాయి. సరిగ్గా నిలబడలేకపోతున్నాడు.

'అయ్యో! బిడ్డ నిలబడలేకపోతున్నాడు' అందా ముసిలావిడ.

'కొద్దిలో తప్పింది లేకుంటే ప్రాణం పొయ్యేది!' అన్నారు మరలా ఎవరో చుట్టు

ప్రక్కలవాళ్ళు ఏవేవో అంటూనే వున్నారు. ఏవీ ఆ అబ్బాయి చెవికి ఎక్కడం లేదు. సైకిల్ వైపే చూస్తున్నాడు. ఒక చక్రం ముందుకి వంగిపోయింది దాన్ని తీసెయ్యాల్సిందే.

ఇంతలో, 'ఏంగురో! ఇదా! యాక్సిడెంటా' అంటూ అందర్నీ తోసుకొని ముందుకొచ్చాడో తాగుబోతు. అటునివైపునుంచి వచ్చే జనమంతా అంతా ప్రక్కకి తప్పుకుని దారి చ్చారు. అందరూ అతనివైపు చూశారు. ఆ అబ్బాయి మాసి నిస్సహాయతతో కూడుకున్న ముఖం పెట్టాడు. ఆ వచ్చిన తాగుబోతు విషయం గమనించాడు. అంతా స్కూటరతన్ని తిట్టున్నారని గమనించాడు. స్కూటరతను తన స్కూటరుని స్టార్టు చేసేందుకు ప్రయత్నిస్తున్నాడు. అది స్టార్టు అవడం ఆగిపోవడం జరుగుతూంది. 'ఇతను వెళ్ళిపోతే తన గతేంకాను' అన్నట్లు చూస్తున్నాడా సైకిలబ్బాయి. 'సిదారిన నీవు వెళ్తితే ఆ అబ్బాయి గతేంకాను' అన్నట్లుకుంటు

'అరె మహాస్కా నియ . . . గారి గుర్నలు కుట్టాయి పిండుపోనాయి. బాబు గారికి అడ్డంగా ఎందుకు రావాలేటు' అంటూ ఆ తాగుబోతు ఆ స్కూటరతనికి సపోర్ట్గా పలికాడు.

ఈ సపోర్టుకి స్కూటరతనికి కొంచెం ధైర్యం వచ్చింది ఆ తాగుబోతు అటుయిటు తనవైపు పడబోతే ప్రక్కకితప్పుకొని సమయం కొరకు చూస్తున్నాడు.

ఆ సైకిలబ్బాయి సొమ్ముకి చేతులు కాయి తుంటే తన సంచిలోంచి బాండు ఎయిడ్ తసి ఆ సైకిలబ్బాయి కాలికి అతికించి మిగతాది తన సంచిలో పెట్టుకొని స్కూటరు స్టార్టు చేశాడు. అది ఉన్నట్లుండి స్టార్టయింది. లో దానిమీద ఎక్కి వెళ్ళిపోయాడు. అందరు అతనివైపు చూశారు. అంతసేపటు అంకెడో చిల్లర ముట్టవచ్చని చూస్తున్న ఆ తాగుబోతు 'థూ! ఎదవ ఎదవలు' ఎళ్ళిపోయాడు అని తిట్టుకుంటూ ... వెళ్ళిపోయాడు. అందరూ ఆ తాగు... అంగోలా అయిందని గ్రహించి ... నవ్వారు. సైకిలబ్బాయి కన్నీరు కార్చాడు.

మనసు ఆలోచనలో పడింది.

* * *

'అమ్మా నే వెళ్తానమ్మా'

'వద్దురా. నే చెప్పి ఇనుకోరా. నీకు సైకిల్ బాగా చాతకాదు.'

'వర్లేదు. మధ్యాహ్నం. జాగ్రా వనిగితే సైకిలిత్తాడు నే వెళ్తానమ్మ.'

'నే చెప్పింటే ఇనుకోవురా.'

'ఒక్క నిమిషంలో నే వెళ్తొత్తా. అయ్యన్ని ఆ మ్మెసి మాకలిట్టి కొత్తాగా' అంటూ దీనంగా అడుగుతున్నాడు ఆవిడ తన పద్నాలుగేళ్ళ కొడుకు ఆకలి బాధతో సైకిల్ సరిగ్గా త్రొక్కలేడని వద్దంటూంది. కాని ఆ కుర్రాడు ససేమిరా పోతానంటున్నాడు.

'నీ కేటికిరా ఈ గోల మీ అయ్యొత్తాడుగా.'

'ఆఁ వత్తాడు మబ్బులు అంగట్లో తాగి పడుంటాడు. నీకెందుకు నే వెళ్తాన్నే.'

'వద్దురా. మూణ్ణాళ్ళనుంచి గంజన్నా తాగినవ్ కావు కడుపుమాడు ఎలా తొక్కుతుంటున్నాడో' అంది తల్లి.



డాక్టరు సలహాలు

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

వి. వి. ఆర్ - మార్టూరు.

నా భార్య 2 నెలల క్రితం "ల్యూకేమియా" అనే వ్యాధివల్ల మరణించింది. అప్పటికి మా పాప వయస్సు 1 సంవత్సరం ఈ జబ్బు లక్షణాలేమిటి? ఇది అంటువ్యాధా? మా పాపకు వచ్చే అవకాశంవుందా?

22 సంవత్సరముల వయస్సులోనే ఈ రోగంతో మరణించటం, చాలా విచారపడవలసిన విషయం, 'ల్యూకేమియా' ఎందువలన వస్తుందనేది ఇంతవరకూ నిర్ధారణగా తేలలేదు. ఇది రక్తములోనే తెల్లకణములకు ఏర్పడే 'కేన్సర్'.

పైన వివరించిన దానిబట్టి ఇది అంటువ్యాధి అని చెప్పలేరు, తరచూ జ్వరం రావటం, ఆకలిలేమి, వెత్తురుగడ్డలు ఏర్పడటం, రక్తస్రావం మొదలయినవి ఈ రోగలక్షణాలు.

ఈ రోగం ఎందువలన వస్తుందో తెలియదు కాబట్టి—అనవసరంగా ఆందోళన పడవద్దు మీ పాపకు, ఇతరులకు వస్తుందని రూఢిగా చెప్పలేరు.

బి. ఆర్. ఆర్ - కాకినాడ

నేను 'అమీబి యాసిస్‌తో' 1 సంవత్సరం నుండి బాధపడుతున్నాను ఎన్ని ఇంగ్లీషు మందులు వాడినా తగ్గలేదు. పూర్తిగా 'క్యూర్' అవటానికి ఏమి చెయ్యాలి?

'అమీబియాసిస్' అనే రోగం కంటికి కనబడని సూక్ష్మజీవులు (ఎంటమీబా హిస్టొలిటికా) జీర్ణ కోశంలో చేరటంవల్ల ఏర్పడుతుంది. కొన్నిరోజుల తర్వాత ఇవి 'లివరు'కు చేరే అవకాశం ఉన్నది.

క్రమ పద్ధతిలో వైద్యంచేస్తే తప్పక నయమయ్యే రోగాలలో ఇది ఒకటి. మందులు వాడి తర్వాత తిరిగి మల పరీక్ష చేయించుకొని, తగ్గక పోతే తిరిగి వైద్యం చేయించుకోవటం ఈ రోగ చికిత్సకు చాలా అవసరం. మందులను నిర్ణీత సమయంలోను, నిర్ణీతకాలంవరకూ వాడటం చాలా అవసరం.

ఎస్. ఎస్.—కుప్పం

నాకు 50 సం. లు. 1956లో తలనొప్పి ఆరంభమయినది. ప్రస్తుతము 4 సం ల నుండి ఎడమవైపు రొమ్ము నొప్పి ఆరంభమయినది. రొమ్ము అణచిపెట్టినట్లు నొప్పి, కండ్ల మంట, తలనొప్పి, వెర్రికముగా నుండుట, ఊపిరి వదలటం, తీసుకొనటం కొన్ని సమయములలో కష్టముగు చున్నది. రక్త పరీక్షలు మూత్ర పరీక్ష, ఇ. సి. జి. పరీక్షలలో దోషములు లేవని వైద్యులు తెలిపిరి.

మీరు కడుపులో పుండు ఉన్నదా లేదా అని, తీర్మానించటం ఛాతీ ఎక్స్—రే తీయించటం, ముఖ్యంగా చేయాలి. వీటి ఫలితాలను వైద్యులకు చూపి రోగ నిర్ణయం జరిగిన తర్వాత తగిన చికిత్స చేయించుకోవలసి ఉంటుంది.

పి. ఎల్. ఆర్లగడ్డ

ప్రతిసారి మూత్ర విసర్జన యందు నాకు భరించరాని మంట, చురుకు, పోటు కలుగుతున్నది. మా వారికి ఎటువంటి దురలవాట్లు లేవు 4 సం లుగా ఈ బాధను అనుభవిస్తూ చేయించు కొనిన వైద్యమంతా వృథా అయినది

మీ వారికి ఎటువంటి దురలవాట్లు లేవని మీరే నిర్ధారణ చేసుకొని, చివరికి అందువల్ల మూత్ర విసర్జన సమయంలో మంట లేదనుకోవటం తప్పని నా అభిప్రాయం.

మీ వారి రక్తం, మీ రక్తం కూడా పరీక్ష చేయించుకొని దాని ఫలితాలను బట్టి వైద్యం చేయించుకోవలసి వుంటుంది ఆడ వారిలో "తెలుపు" అవుతూ వుంటే దానిని వైద్యులు పరీక్ష (వెజైనల్ స్మియర్ / స్క్రాప్‌తో) చేసి రోగ నిర్ధారణ చేయగలరు.

రాలిన కన్నీళ్ళు

'నాకేటి సిన్నోడికి పాలుకూడ నేవు.' అంటూ ఆరునెల్ల తమ్ముడివైపు చూశాడు. చింకిరి బట్టతో చినిగిన చాపమీద బోర్లా పడి ఏడుస్తున్నాడు ఆర్నెల్ల తమ్ముడు. కళ్లల్లో నీళ్లతో వాడిదగ్గరకెళ్లి.'

'ఏడవమాకు. నే నెల్లి డబ్బులట్టు కొత్తాగా' అని బుజ్జగించి మరలా అమ్మ దగ్గరకి వచ్చాడు.

'నీరసించిపోనావ్. నువ్వేటికిరా పోతా నంటావ్. నీ కేమన్నా అయితే ఎలారా' అంది తల్లి మరలా.

'నాకేటి అవుతాది నువ్వు కంగారు పడ మాకు' అని ఎలాగో సర్దిచెప్పి భాషా షాపువైపు పరుగెత్తాడు. భాషా ఆ కుర్రాడ్ని చూసి,

'నీకి ఎక్కా తొక్కాది బే సైకిల్' అన్నాడు.

'బాసా బాసా నాకు చాతవను'

'మూస్తే హేలెడ్ లేవ్ సిటీకి సైకిల్ తొక్కానంటావ్ సైకిల్ లేదు పోబే.'

'బాసా నీకు దన్నం పెడ్తాను. మూన్నాళ్ల నుంచి తిండిలేదు. సొరకాయలు అమ్ముకుంటే గాని సైప్రలావు అయ్య తాగినట్టున్నాడు ఇంటికి రాలా. సిన్నోడికి పాలుకూడ నేవు' అంటూ ఏడ్వసాగాడు.

'అరే జావ్ అబ్బా తాగివుండాడ్. బేటా సైకిల్ తొక్తాడ్' అన్నాడు బాషా.

'బాసా బాసా'

అంటూ ప్రాధేయపడుతున్న ఆ కుర్రాడ్ని చూస్తుంటే ఓ ఐడియా తట్టింది,

'అచ్ఛాభే! రెండు సొరకాయల్ కమిషన్ ఇచ్చి సైకిల్ "హత్కాపో" అన్నాడు.

'అలాగే బాసా' అంటూ సంతోషంగా ఇంటివైపు పరు గెత్తాడు. ఇంట్లో అంతకు ముందు కోసివుంచిన సొరకాయలు పట్టుకొని బయలుదేరాడు.

'రే సిన్నోడా వుండేది అవే'అవి కాస్తా పాడు చేశావంటే పదిరోజులు పస్తే' అంటూ అరిచింది తల్లి.

'నీ కేటికి నేనెల్లి నూకలట్టుకొత్తాగా' అంటూ పరుగెత్తాడు ఆ పరుగులో త్వరగా నూకలు తేవాలని, తమ్ముడికి పాలు తేవాలనే ఆత్రుత కన్పించి, కట్టుకొన్నోడికి ఆ తాప త్రయం లేనందుకు నిట్టూర్చిందావిడ

బాషాకి రెండు సొరకాయలిచ్చి మిగతావి సైకిల్ మీద కట్టుకుని సిటీకి బయలు దేరాడు.

* * *

అని అమ్మేసి నూకలు తీసుకొని వచ్చే టప్పుడు ఇలా అయింది. బాషాకి ఏవనిచెప్పాలి. అమ్మకి ఏవని చెప్పాలి. మనస్సు బావురు మంటూంది. కన్నీళ్లు కారిపోతున్నాయి.

'పోన్లె బ్రతికి బయటపడ్డావు ఈ సైకిల్‌పోతే ఇంకోటి' అన్నారు ఎవరో.

'లేదండీ నా బతుక్కంటే ఈ సైకిల్ ఇలువే ఎక్కువ, నా ప్రాణం పోయినా బావుణ్ను' అని బోరున ఏడ్చాడు.

దెబ్బలేవీ బలంగా తగలనందుకు సంతోష పడకుండా ఒక డొక్కు సైకిల్ దెబ్బతిన్న దానికి ఆ కుర్రాడు ఎందుకు ఏడుస్తున్నాడా అన్పించింది నాకు.


కన్నీళ్ళు నింపుకొని ఆ విరిగిన సైకిల్ భుజంమీద వేసుకొని అంతా తేరపార చూశాడు. ఆ త్రాగుబోతు ఆ చుట్టు ప్రక్కలున్నాడా అన్నట్టు రోడ్డువైపు చూశాడు. అతనే తన తండ్రి అని అక్కడ గుమిగూడిన వారికేం తెలుసు. ఇంకొకసారి రోడ్డు చివరికంటా చూసి మెల్లగా బయలు దేరాడు.

ఆ కుర్రాడి కన్నీటి వెనక ఎంతబాధ వుందో అన్పించింది నాకు.

ఈ స్వతంత్ర భారతదేశంలో ఒక డొక్కు సైకిల్ విలువెక్కువా? లేక బక్కచిక్కిన ఆ బాలుని బ్రతుకెక్కువా అన్పించింది.



ఆమె పెరిగి పెద్దదైన చాలా కాలం తర్వాత కూడ ఆ ఫొటో గుర్తుంటుంది.



ఒక 120 ఫిల్మ్‌రోల్ మీద 12 పెద్ద (6×6 సెం.మీ.) ఫోటోలు వస్తాయి.

సున్నితమైన ప్రింట్లు మరియు ఎన్‌లార్జ్‌మెంట్ కోసం అగ్ఫా గెవర్ట్ ఫోటో పేపరునే కావాలని అడగండి.

అగ్ఫా-గెవార్ట్ అధీకృత విక్రయదారుల అందరి వద్ద దొరుకుతాయి.

AGI

సీరియల్

రంగులవల

శ్రీ

పాలడుగు వెంకటేశ్వరరావు

(గత సంచిక తరువాయి)

ఆ డాబాముందు సన్నజాజి చెట్టు వుంది. ప్రక్కగా స్కూటరు నిల్చుని వుంది.

గుమ్మంముందు నిలబడి 'రామ్మోహన్ గారూ! రామ్మోహన్‌గారూ!' అంటూ పిలిచాడు రాజారావు. లోపల్నుంచి వైట్ పాంటూ, బుష్‌షర్టూ వేసుకున్న విగ్రటి శరీరచ్ఛాయగల ఒక యువకుడు వచ్చాడు. వస్తూనే 'మీరా! రండి. రండి. కూర్చోండి' అంటూ ఆహ్వానించేడు.

వరండాలో సోఫాలున్నాయి. వాటిమీద డన్లప్ పిల్లోస్ వున్నాయి. టీపాయ్‌మీద ఫ్లవర్‌వేజులో అప్పుడే కోసివుంచిన గులాబీల గుత్తి వుంది.

సోఫాల్లో కూలబడ్డారు యిద్దరూ. కాసేపట్లో కాఫీలు పట్టించుకు వచ్చాడు రాంమ్మోహన్.

'అయ్యో. ఇప్పుడివి వెందుకండీ. మీకు శ్రమ ఇస్తున్నాం.' నొచ్చుకున్నాడు రాజారావు.

'ఇందులో శ్రమేముంది ? కాఫీయేగదా. తీసుకోండి...' అన్నాడు రాంమోహన్.

'అన్నట్టు చెప్పటం మరిచాను. వారు మా బావగారండి. లక్షాధికారి. అమ్మాయికి సంబంధంచూడటాన్కి వచ్చారు. ఒక్కతే ఆడపిల్ల.' అన్నాడు రాజారావు.

రాంమోహన్ నమస్కారం చేశాడు. భూషయ్య కూడా రెండుచేతులు జోడించాడు.

'మరి సంబంధం కుదిరిందా?'

'కుదుర్తూ కుదుర్తూ వుందండి!'

'దానికేంలెండి. రాజాలాంటి సంబంధం వస్తుంది. అన్నట్టు ఏంటీ విశేషాలు?'

'ఏవున్నాయండి?'

'అన్నట్టు ఈ మధ్యని క్లబ్బుకి రావటం లేదేమిటి? మనం టెన్నిస్ ఆడి చాలా రోజులయింది.'

'ఎక్కడా ? పన్తో తీరిక దొరకటం లేదు. చుట్టాలొచ్చారు. అవతల కాలేజి వుందా? అన్నీ చూసుకోవాలి.'

'తొందరలో తీరిక చేసుకొని రావటానికి ప్రయత్నించండి. టెన్నిసు ఆడితే మీతోనే ఆడాలి.'

భూషయ్య నోరు విప్పబోయాడు. 'ఎందుకయ్యా? ఈ టెన్నిసులూ గిన్నిసులూ? ఎలాగయినా ఒక రూపాయి సంపాదించుకోవటాన్కి చూడాలి గాని' అందామనుకున్నాడు. కాని రాజారావు మాటలు జ్ఞాపకం వచ్చి నోరు మూసుకున్నాడు.

రాజారావు తనే కాసేపు మాట్లాడాడు.

తర్వాత లేచాడు. "మీకు టయిమయినట్టుంది. వస్తాము మరి". అంటూ ఇవతలకి వచ్చారు. రాంమోహన్ గేటు వరకూవచ్చి వీడ్కోలు చెప్పాడు.

> ***జరిగిన కథ 4 :*** మంజులను పెండ్లాడే ప్రయత్నంలో వచ్చిన బోసుబాబును భూషయ్యబావ అవమానించి పంపగా, అక్క కాంతమ్మను సంప్రదించడానికి తానే వస్తాడు రాజారావు. మంజులకి నచ్చిన డాక్టర్ సుందరావు భూషయ్యకీ నచ్చుతాడు. సుందరావు అన్నయ్యతో మాట్లాడ్డానికి బయల్దేరి పిల్లి ఎదురు రాగా కొంత హతాశులై వెళతారు రాజారావు, భూషయ్యలు.

కారులో కూర్చున్నాక భూషయ్య అడిగాడు. 'ఈతను ఎవరన్నావ్?'

'చెప్పానుగా. పెళ్ళికొడుకు అన్నగారు. రాంమోహన్‌రావని. నోస్పటల్లో గవర్నమెంటుద్యోగం. ఇతనూ డాక్టరె. అన్నదమ్ములు విడిపోయారు. ఎట్లావున్నాడంటావు?' అడిగాడు రాజారావు.

'దర్జాగానే వున్నాడనుకో.'

'మరి ఇటువంటి వాళ్ళదగ్గరికి నడిచెళ్ళి మాట్లాడ్తానంటావు నువ్వు.'

'అబ్బ. పోడవబాకయ్యో. సర్లె అని వప్పుకున్నానుగా. కానీ. నీ యిష్టం వచ్చినట్టు తగలెయ్యి. సంబంధం కుదర్టమె నాకు కావాల్సింది!'

'అలా అన్నావు, బాగుంది. అంతా నా కొదిలెయ్యి. మళ్ళీ మళ్ళీ కర్చుపెట్టొచ్చావా! పెట్టావా ? ఇప్పటికి మాత్రం నాలుగు డబ్బులు నీవి కావనుకో. మనకి పని ముఖ్యం గదా!'

'అవునవును' అంటూ నకిలించాడు భూషయ్య. కాని లోలోపల పళ్ళు నూరాడు. 'కానీ. మహానుభావా! నీ డబ్బయితేగా? పరాయివాడి సొమ్మయితే నేనూ నీళ్ళలా ఖర్చుపెట్టగలను. నాది పోతూంది గనకనే ఏడుపు. రోజులు నీవి. జుట్టు నీ చేతి కిచ్చాను. నోరుమూసుకుని భరించక తప్పుతుందా? గంతులువేసి ఏం లాభం ? కానీ...కానీ. అవసరం తీరినాక నిన్ను కుక్కను తరిమినట్టు తరమకపోతే నా పేరు భూషయ్యకాదు–నేను రత్తయ్య కొడుకునికాదు' అంటూ ప్రతిజ్ఞ చేసుకొన్నాడు లోపల్లోపలే. అంతలో అతనికి రాం మోహన్ తలపుకి వచ్చాడు.

'అవునూ. ఇతని పేరేమిటన్నావు? రాంమోహనా? మనిషికి గర్వంలాగుందే. ముక్తసరిగా మూడు మాటలు మాట్లాడి పంపించేశాడు.'

'కాఫీ ఇచ్చేడు కాదా ?'

'ఆ కాఫీలు దేముందిలే. బిచ్చరిదగ్గరకి వెళ్ళినా కాఫీలు ఇవ్వటమేగా ?'

'అక్కడికి నువ్వు ఇచ్చేట్టు ? ! ఎదటివాడు తాగిపోతున్నాడే అని దిష్టిచూపులు చూసి చొంగలు కారుస్తూ, బాధపడిపోతావు గాని !' పొడిచాడు రాజారావు.

'అబ్బ పొడవకయ్యా. చచ్చిన పాముణేం చంపుతావు ? ఇంతకీ నా ప్రశ్నకి జవాబు చెప్పలేదు ?'

'ఏమిటది ?'

'ఇతనికి గర్వంలాగ వుంది ?'

'డబ్బున్న ప్రతివాడికి వచ్చే జబ్బేఅది. నీకు మాత్రంలేదూ ?'

మాట్లాడితే ఇంకా పొడుస్తాడని భయమేసి వూరుకొన్నాడు భూషయ్య.

13

మర్నాడు ఆదివారం. పైగా భూషయ్య పోరు ఎక్కువయింది. అందుకని ఆ సాయంత్రమే టిఫిను తీసుకొని బయల్దేరారు. అర డజను అరిటిపళ్లూ, నాలుగు చపాతీలు, పావుశేరుపాలూ త్రాగి త్రేవుమని త్రేన్చాడు భూషయ్య. హైదరాబాదు చూస్తానని తనూ బయలుదేరింది మంజుల. కారు ఖాళీగానేవుందిగదా మేమూ వస్తామని బయలుదేరారు నీలమ్మా, కాంతమ్మా.

కారు ఆరాత్రి సూర్యాపేట దాటినాక మొండికేసింది.

చెడి కూర్చున్న ఆకారుని తిట్టుకుంటూ కూర్చున్నాడు భూషయ్య.

రాత్రంతా జాగరమే అయింది.

రాజారావు డ్రైవరుతో మాట్లాడేడు. డ్రైవరు సూర్యాపేట వెళ్ళిమెకానిక్‌ని పిల్చుకు వస్తానన్నాడు. తెల్లవారు ఝామున ఏదో లారీ పట్టుకొని అతను సూర్యాపేట వెళ్ళాడు

తెల్లవారింది.

భూషయ్య కడుపులో పేగులు గుడ గుడ మన్నాయి.

తిట్టుకుంటు తిమ్ముకుంటు కూర్చున్నాడు.

ఇదిగో వస్తారు. అదిగో వచ్చాడు అనుకుంటూ క్షణక్షణమూ ఎదురు చూసారు.

కాఫీ ఫలహారాలు లేవు.

అందరూ చెమటతో తడిసి ముద్దలయ్యారు.

మెకానిక్‌ని తీసుకొని డ్రయివరు మధ్యాన్నానికి దిగాడు.

'ఇంతాలస్యం అయిందేం ?' అని విసుకున్నాడు భూషయ్య. 'వాళ్ళు రావద్దూ ? నన్నేం చెయ్యమంటారు ?' అంటు పురిమి చూశాడు డ్రయివరు. అతనొస్తే కలబడదామనుకున్నాడు భూషయ్య. రాజారావు అతన్ని పట్టుకొని అవతలకి తీసుకు వెళ్ళాడు.

'బావయ్యా. మాటలవల్ల ప్రయోగం ఏమిటి ? తొందర పనికిరాదు' అని నచ్చచెప్ప పోయాడు.

'లేకపోతే ! దమ్మిడికి పనికిరాని వెధవ. మాటకి మాట అంటాడా ? పైగా పురిమి చూస్తాడా ? నన్ను ?!' భూషయ్య రొప్పాడు.

'నలభై ఎకరాల మాగాణీ. మువ్వయ్యెకరాల మెట్ట వున్న లక్షాధికారైన నీతో అతను అలా మాట్లాడ గూడ దంటావు.'

'అవునూ.'

'కానీ అవేమీ ఇప్పుడు అక్కరకు రావు స్వామీ. ఏపడంతటివాడు వాడు. అంత వున్న వాడివయితే సొంతకారు కొనుక్కుని అందులో వెళ్ళరాదా అంటాడు వాడు. అయినా వాడితో మనకెందుకు ? కారు ట్రబులిస్తే అతను మాత్రం ఏం చేస్తాడు? ఈరోజుల్లో ఎవర్నంటే మాత్రం ఎవరు పడతారు ?'

భూషయ్య విసుక్కున్నాడు. 'ఈమధ్య ప్రతిదానికి నువ్వు నన్నే అనటం నేర్చుకున్నావు. ఏమిటిట నీ వ్యవహారం ?'

రాజారావు నవ్వాడు 'మనం ఇద్దరం బయల్దేరినది ఒక వ్యవహారం మీదే. కాస్త నిదానం అలవర్చుకోవటం ఎవరికయినా మంచిది.'

భూషయ్య ఇక మాట్లాడలేదు.


సాయంత్రానికి కారు రిపేరయింది. అందరూ సంతోషంగా వూపిరిపీల్చుకొన్నారు. మెకానిక్‌ని తీసుకెళ్ళి సూర్యాపేటలో దించి మరల వెనక్కి మళ్ళారు.


'వాడికి ఎంత ఇచ్చావ్ ?' గుసగుసగా అడిగాడు భూషయ్య.

'ఏభయి రూపాయలు.'

'అమ్మో అంత డబ్బే ! నచ్చి ఏం చేసి







ఏట్లా ? ఏదో కాస్త అటు ఇటు సర్ది డబ్బు ఖర్చు పెట్టాం, అంతేగా. దానికి అంతా ?'

'రాజారావు వచ్చాడు. అగి అంతలే బావా!'

'అప్పుడే. ఆ ఖర్చు ఈ దయ్యగాడు పెట్టుకోవాలి గదా. నువ్విచ్చావెందుకు ?' రాజారావు చెవి కొరికినంత పని చేశాడు భూషయ్య.

'నిశ్శబ్దంగా ఉండు. కంపెనీ ఖర్చు ఉందిలే. వూరుకో. వాడు వినగలడు.'

భూషయ్య నవ్వు ఆపుకున్నాడు. నాలుగు గదుల్లో పేరున్నవాళ్లు గురగుర మన్నారు.

రైలు సికింద్రాబాద్ చేరేసరికి రాత్రి పదయింది.

తిన్నగా హోటల్కి వెళ్ళి, స్నానాదులు కానిచ్చి తిని అలిసిపోయి పక్కల మీద వాలిపోయారు.

మర్నాడుదయం టీ తాగి స్నానం పూర్తి చేసుకొని అందరూ తయారయినా ఇంకా భూషయ్య నిద్ర పోతూనే వున్నాడు.

'బావయ్యా, బావయ్యా' తట్టి లేపాడు రాజారావు.

కళ్ళు తెరిచి నవ్వాడు భూషయ్య.

'లే. లేచి తయారవు. ఈలోగా మేము అలా వెళ్ళి వస్తాం. అప్పుడు చలపతిరావు గార్ని కలుద్దాం. ఏం ? మొహం కడుక్కొని ఈ బెల్లు నొక్కు. కుర్రాడు వస్తాడు నీకు ఏం కావాలో చెప్పు. తీసుకువస్తాడు బాగా టిఫినుచేసి కాఫీ తాగు. స్నానంచేసి మరీ ఆలస్యం చెయ్యమాకు. ఏం ?'

తల వూపాడు భూషయ్య.

రాజారావు, ఆడంగులకి సాలార్జంగ్ మ్యూజియమూ, హుసేన్ సాగరూ చూపించేసరికి పదిన్నరయింది, అట్లాగే డి. పి. ఐ ఆఫీసుకి వెళ్ళి తన స్వంతపని ఒకటి వుంటే అది చూసుకున్నాడు. వస్తూ వస్తూ ఆబిడ్స్లో రెడీమేడ్షాపులో బట్టలుకొన్నాడు. నారాయణగూడా సెంటర్లో కారుఆపించి తను దిగి వెళ్ళి ఏదో పని చూసుకువచ్చాడు. పనిలో పనిని యూనివర్సిటీ చూపించి తిరిగిహోటలు చేరేసరికి ఒంటిగంటయింది.

రంగుల వల

అసహనంగా వీళ్లకోసంచూసి చూసి చిరుబుర్రులాడుతున్నాడు భూషయ్య. రాజారావు నవ్వుకుని 'ఆలస్యమయ్యింది బావా!' అన్నాడు.

'అదే ఎందుకయిందని ?'

'పట్నంకదా! అదని ఇదని సమయం ఇట్టే గడిచిపోతుంది మరి !'

'అసలు వచ్చినపని వదలి అదని ఇదని తిరుగుతున్నావన్నమాట. భలే వాడివయ్యా'

'కాదులే స్వామీ. నీ పనిమీదే తిరిగాను. చలపతి రావుగారు వూళ్లో లేరు మరి !'

'వూళ్ళో లేరా?! మరి ఎట్లా ?'

'కంగారు పడకు. ఆయన ఈ పూటే బొంబాయినుంచి దిగుతున్నారట. ఫోను చేసి కనుక్కున్నాను.'

భూషయ్య సంతోషించాడు

'సాయంత్రం వెళ్లి కలిసి అన్నీ సెటిల్ చేద్దాం.'అన్నరాజారావు మాటకి పుల్లరుగా తల వూపాడు.

డైనింగ్ హాల్ కి వెళ్లి భోజనాలుచేసి వచ్చి అందరూ ఒక కునుకు తీసారు. హాయిగానిద్ర పట్టింది. అలసిన ప్రాణాలు కాసేపు ఎటో వెళ్లాయి అనిమరల తిరిగివచ్చేసరికి సాయంత్రం మూడున్నరయింది. అందర్లోకీ ముందు లేచిన భూషయ్య ఒకొకర్నీ నిద్రలేపి కూర్చో పెట్టాడు.

ఉషారుగా అందరూ అరగంటలో తయారయేరు.

మంజులని మాత్రం గదిలోనే వుంచేద్దామా అని అన్నాడు భూషయ్య. తనూ వస్తానని భీష్మించింది మంజుల. 'పోనిలే. పట్నంలో ఆడపిల్ల నౌకర్లు, హోటలు గదిలో వదిలి పోవటం ఎందుకు. రానీ రాదా' అని వంత పాడింది శాంతమ్మ 'అవునవును ఈరోజుల్లో అవన్నీ ఎవరు చూస్తున్నారు. రానియ్యమని' సలహా ఇచ్చాడు రాజారావు.

పది నిమిషాల్లో గుమ్మంలోంచి ఒక పెద్ద హోటల్లో టాక్సీ ముందు నిలబడ్డారు. అందరూ.


'ఇదేమిటి ? వాళ్ళు వుంటున్నది హోటల్లోనా ?' అంటూ ఆశ్చర్యం వెలిబుచ్చాడు భూషయ్య.

'కాదులే. ప్రస్తుతం ఆయన 'ఫామిలీ' ఇక్కడ వుంటములేదు ఆయనకి బంజారాహిల్సులో ఒక పెద్ద బంగళావుంది. తను ఒక్కడికీ ఆ బంగ్లా ఎందుకని అది రెండు వేలకి ఎవరికో అద్దె కిచ్చాడు. తను మాత్రం వచ్చినప్పుడు ఇలా హోటల్సులో దిగుతాడు. ఏదీ అసలు ఆయన ఒక వూళ్ళో వుంటేగా ఇవాళ ఇక్కడ. రేపు మద్రాసు. ఎల్లుండి కలకత్తా మరోరోజు బొంబాయి. లక్షల మీద వ్యాపారం తిరుగుడురోనే ఎక్కువ రోజులు గడుస్తాయి ఆయన్కి.' అని చెప్పి కాలింగ్బెల్ నొక్కాడు రాజారావు.

వెంటనే తలుపు తెరుచుకుంది.

చలపతిగారు గుమ్మంలో నిలబడి వున్నారు. ఆయన కుదమట్టం మనిషి. బట్ట తలలాడే

(44వ పేజీ చూడండి)


మీ పసిపాప
గట్టిపళ్ళు, పటిష్టమైన
ఎముకల కోసం
మీరు కాల్షియం-శాండోజ్ తీసుకోండి
పసిపాప పెరుగుదలకు తల్లే ఆధారం. కేవలం కాల్షియం మాత్రమే పసిపాప యొక్క ఎదిగే పళ్ళు, ఎముకలను వృద్ధి చెయ్యగలదు. మీ పసిపాపకు కావలసిన కీలకమైన పాళ్ళలో కాల్షియం ఇవ్వటం కోసం మీరు తప్పని సరిగా 3-4 కాల్షియం శాండోజ్ బిళ్ళలను రోజుకు 3 సార్లు చొప్పున వప్పురించాలి. కమ్మని, రాస్‌బెరీ రుచి కలిగిన కాల్షియం-శాండోజ్ విటమిన్లు సి, డి మరియు బి12తో పుష్టివంతం చేయబడింది.
శాండోజ్‌ను విశ్వసించండి—వారు ప్రపంచంలో శ్రేష్ఠమైన కాల్షియం తయారీలో ముందంజ వేశారు.
కాల్షియం-శాండోజ్®
ప్రతి రోజు ప్రతివారికి
SANDOZ
పాలిచ్చే తల్లికి మిగతావారి కన్న 3 రెట్లు ఎక్కువగా కాల్షియం అవసరం. మీకు అవసరమైనంతగా లభిస్తోందా?

దృక్పథాలు

కోటురాధాకృష్ణమూర్తి

"వెయ్యి రూపాయలా ఎందుకండీ అంతడబ్బు ?" అంది కనకదుర్గ నోట్లు కట్ట లెక్కపెడుతూ ..

మధుసూదనరావు భార్యకళ్ళల్లోకి పరిశీలనగా చూసి నవ్వాడు.

"రైలు చార్జీలకు రెండు వందలు. చిల్లర ఖర్చులకు మరో వంద మొత్తం మూడొందలు మహావితే మరో యాభై. అంతేగా"

"అబ్బ! గట్టిగా మాట్లాడకు అమ్మ వింటుంది" అన్నాడు మధుసూధనరావు విసుగ్గా.

"మొత్తం నాలుగొందలు చాలవటండీ? అత్తగారిదసలే భారీవెయ్యి వృధాగా డబ్బు దుబారా చేస్తుంది"

"ఇదిగో కనకం! వెళ్ళేది యాత్రాభారం చేతినిండా డబ్బుంటే ఎందుకైనా మంచిది మా తలిదండ్రుల యిలాటి వేళ ఎన్ని ధార పోస్తే ఈనాటికి నేను ఆఫీసరునై కార్లెక్కి తిరుగుతున్నానో, పట్టుచీరలు కట్టుకొని మువ్వు కులుకుతున్నావో కొంచెం ఆలోచించు" అన్నాడు మధుసూదనరావు కొంచెం కోపంగా

కనకదుర్గ ముఖం మాడ్చుకొంది

"ఊ! త్వరగా!"

మధుసూదనరావు ఎండ ప్రచండుడు మారు మాట్లాడకుండా నోట్లకట్ట చేతి కందించింది కనకదుర్గ

ఆరోజే సీతమ్మగారి కాశీ ప్రయాణం తెల్లారకట్ల నిద్రలేచి పూజా పునస్కారాలు ముగించుకొని, చిన్న ట్రంకులో బట్టలు, తది తర సామగ్రి సర్దుకొని రుద్రాక్షమాల తిప్పు కుంటూ వరండాలో ఓ మూల కూర్చుంది సీతమ్మ. సీతమ్మగారికి ముగ్గురు కొడుకులు పెద్దకొడుకు మధుసూదనరావు సెంట్రల్ గవర్నమెంటాఫీసరుగా పనిచేస్తూ నెలకు వాలుగంకెల జీతం తెచ్చుకుంటున్నాడు రెండోవాడు నరసింహం స్టేట్ బ్యాంకిలో కనిష్ఠుగుమాస్తాగా వున్నాడు. కనకదుర్గను చూస్తే సీతమ్మకు కొంచెం భయం. కనుచుఅగుపించేంతవరకు వీధి గుమ్మం దగ్గర నిలబడి తర్వాత హాల్లో ఓ మూల చంద్ర శేఖరాష్టకం పఠిస్తూ జపమాల తిప్పుకుంటూ కూర్చుంది సీతమ్మ

నరసింహమూ, జానికమ్మా జట్కాలో ఒచ్చిదిగారు

"కాశీయాత్ర ఖర్చంతా బావగారిదే కాబోలు' అంది జానికమ్మ దోవలో

"ఆ! ఆ!" అన్నాడు నరసింహం

"బావగారు కనీసం ఐదొందలైనా యిస్తారనుకుంటాను మనం వందరూపాయ లిస్తే నామోషీగా ఉండదటండీ ?" అంది జానకి లౌక్యాన్నీ వ్యంగ్యాన్నీ మిళితంచేస్తూ

"వెధవది సమయానికి డబ్బు చేతిలో లేదు నాలుగైదు రోజుల్లో సర్దుతానంటూ ఓ స్నేహితుడిదగ్గర అప్పు తెచ్చాను" అన్నాడు నరసింహం

మరో ఐదు నిమిషాల్లో జట్కా మధు యిలనోటు తల్లి చేతి కందించబోయాడు నరసింహం.

"మీ అన్నయ్య వెయ్యిరూపాయ లిచ్చాడురా! ఎందుకురా ఈ డబ్బంతా! ఏం చేసుకొంటాను ?" అంది సీతమ్మ

"ఫర్వాలేదమ్మా! తీసుకో" బలవంత పెట్టాడు నరసింహం ట్రంకుపెట్టె తెరచి నోటును భద్రపరచుకొంది సీతమ్మ

సుబ్రహ్మణ్యం చొక్కా జేబు తడిమి చూసుకున్నాడు ఒక పది రూపాయలనోటు, చిల్లరడబ్బులు మాత్రం చేతికి తగిలినై సుబ్రహ్మణ్యం మనస్సు చివుక్కుమంది అవును తన అన్నయ్యలిద్దరూ ఆర్థికంగా పీలోటూ లేనివాళ్ళ తను ఎలిమెంటరీ స్కూలు టీచరు కన్నతల్లి కాశీ యాత్రకు వెళ్ళుతూంటే కనీసం పాతిక రూపాయలైనా ఆమె చేతిలో పెట్టలేని అసమర్థుడు ఛీ! సుబ్రహ్మణ్యం పెట్టుకట్టాడు గాఢంగా ఒక నిట్టూర్పు నిడిచి నోటును కొంగున ముడి వేసుకుంది సీతమ్మ.

గడియారం పన్నెండున్నర కొట్టింది. కారు కదిలింది. సుబ్రహ్మణ్యం, సావిత్రి స్టేషను దాకా వెళ్ళి సీతమ్మను సాగనంపారు.

రెండు వారాలు గడిచాయి.

ఆరోజు ఆదివారం. కాశీయాత్ర నుంచి సీతమ్మగారు తిరిగొచ్చేరోజు. ఆఫీసులకూ, స్కూళ్ళకూ సెలవు కావడంవల్ల అన్నదమ్ము లందరూ సతీసమేతంగా మధుసూదనరావు గారింట్లో సమావేశమైవారు. వరిగ్గా సాయంత్రం నాలుగు గంటలకు సీతమ్మ యిల్లు చేరుకుంది అందరూ చుట్టుముట్టి ప్రశ్నల వర్షం కురిపించారు. కాశీ క్షేత్రాన్నీ యాత్రా విశేషాలనూ వర్ణించి చెప్పి ట్రంకు పెట్టెలోంచి ఓ పెద్ద ప్యాకెట్టు ను బయటకు తీసింది సీతమ్మ

ప్యాకెట్టుకేసి అందరూ ఆత్రంగా చూశారు.

ప్యాకెట్టు ముడి మెల్లిగా విప్పి మూడు బెనారసు చీరలు బయటకు తీసి తలా ఒక్క చీర ముగ్గురు కోడళ్ళ చేతి కందించింది సీతమ్మ. అన్నీ ఒకేచీరలు ఒకటేవెల ఎలాటి హెచ్చుతగ్గులూ లేవు.

"కోడళ్ళకు బెనారసు చీరలు తెచ్చావు మరి మా మాటేమిటి ?" అన్నాడు మధుసూధనరావు నవ్వుతూ

అందరూ గలగలా నవ్వారు.

"డబ్బు పైపై మిగలకుండా ఖర్చు పెట్టుకోమన్నావు గదరా యాత్ర ఖర్చు మూడొందలైంది మిగతా పైకంతో

హెడ్ క్యాషియరు మూడో కొడుకు సుబ్రహ్మణ్యం ఆ వూరిదగ్గర్లో ఓ చిన్న పల్లెటూళ్ళో స్కూలు టీచరుగా పని చేస్తున్నాడు

అంటు సీతమ్మగారికి ఎన్నాళ్ళనుంచో కాశీ వెళ్ళాలని సంకల్పం ఆ వీధిలో ముగ్గురు "ఈ సెలవుల్లో మేమంతా కాశీ వెళ్ళాలను కుంటున్నాం ఒకరికొకరు తోడుగా వుంటాం! మీరూ రండి" అంటూ ఆహ్వానిస్తే ప్రయాణానికి తయారు సిద్ధపడింది సీతమ్మ

"అమ్మా! యిదిగో డబ్బు" అంటూ పైకం తల్లి చేతిలో పెట్టాడు మధుసూదన రావు.

"ఎందుకురా ఇంత డబ్బు ?" అంది సీతమ్మ నవ్వుతూ

"వెధవడబ్బు, పోనీమ్మా! దర్జాగా ఖర్చు పెట్టుకో. ఈ మొత్తంలో పైపైనా పదే మళ్లీ మిగిల్చి నా చేతికిస్తే నేనొప్పు కోను" అన్నాడు మధుసూదనరావు నవ్వుతూ.

నన్నగా నవ్వుకొని డబ్బు ట్రంకులో భద్రపరచుకొంది సీతమ్మ

"ఆఫీసులో అర్జంటు పనుందమ్మా! నేను వెళ్తున్నాను సరిగ్గా పన్నెండింటికి కారు పంపిస్తాను స్టేషను కందరూ కారులో వెళ్ళండి" అంటూ రిస్టువాచి చూసుకున్నాడు మధుసూదనరావు

'నర్సిగాడూ, సుబ్బిగాడూ యింకా రాలేదుటా!'' అంది సీతమ్మ ఆదుర్దాగా.

"ఆఫీసు కెళ్ళాక బ్యాంకికి నేను ఫోను చేస్తాను సుబ్బిగాడూ, సావిత్రీ ఈ పాటికి బయల్దేరి వుంటారు మరేం భంగారుపడకు. ఆరోగ్యం జాగ్రత్త, కాశీ చేరుకోగానే కార్డు ముక్క వ్రాయండేయ్" అంటూ కారెక్కి వెళ్ళిపోయాడు మధుసూదనరావు. కారు



మధుసూదనరావు గారిల్లు చేరుకుంది అప్పటికే భోజనాది కార్యక్రమాలు పూర్తి చేసుకొని ప్రయాణానికి సిద్ధంగా కూర్చుంది సీతమ్మ

సీతమ్మ మూడో కుమారుడు సుబ్రహ్మణ్యం, కోడలు సావిత్రి కూడా వచ్చేశారు. వాకిట్లో కారు సిద్ధంగా వుంది.

"వందనమ్మా!" అంటూ వంద రూపా

చీ! వెధవ ప్రజకు అప్రయత్నంగా సుబ్రహ్మణ్యం కళ్ళు చెమర్చినై. ఎవ్వరూ చూడకుండా కళ్ళు తుడుచుకొని జేబులోంచి మాసిన పదిరూపాయల కాగితాన్ని బయటకు లాగి తల్లికివ్వబోయాడు సుబ్రహ్మణ్యం.

'పిచ్చివాడ' యింకా ఎందుకురా డబ్బు" అంటూ సీతమ్మ వారించబోయింది. కాని

మూడు బెనారసు చీరలు పెట్టుకొచ్చాను. రేపు శ్రావణ శుక్రవారం నోముల కు మీ భార్యలు బెనారసు చీరలు కట్టుకొని ఇంట్లో తిరుగుతుంటే చూడాలని ముచ్చటుగా వుంది'' అంది సీతమ్మ.

"మంచిపని చేశావమ్మా" అన్నాడు మధుసూదనరావు భార్య కళ్ళలోకి చూస్తూ.

"మా యింటాయన వెయ్యి రూపాయ లిచ్చాడు అందరికీ ఒకేరకం చీరలా! హు! యింటికి కాకుల్ని కొట్టి గద్దలకు వేసినట్లైంది డబ్బుఅంతా నాశనమైంది" అనుకుంది కనకదుర్గ, మనసులో బాధ ముఖంలో కనపడనీయకుండా.

"మావారు వంద రూపాయలిచ్చారు. ఆ మొత్తంతో ఖర్చుపెడితే సిల్కుచీర కింకా ఎంత చెల్లించాల్సి వుంటుందో" అనుకుంటూ లెక్కలు కట్టడం ప్రారంభించింది. రెండో కోడలు జానికమ్మ.

"బావగారిచ్చిన వెయ్యి రూపాయల్లో అత్తయ్య చీర తెచ్చింది పాము వాళ్ళది. షోకు మనది. ఏ ముఖం పెట్టుకొని చీర కట్టుకోవటం కనకదుర్గ ఏమనుకుంటుందో ఏమో" అనుకుంటూ దీర్ఘాలోచనలో మునిగి పోయింది సావిత్రి కానీ సీతమ్మగారి కిలాంటి ఆలోచనలేవి పట్టలేదు శ్రావణ శుక్రవారం నాడు తలంటు పోసుకొని బెనారసు చీరలు కట్టుకొని తలనిండా మల్లెపూలు పెట్టుకొని ముగ్గురు కోడళ్ళూ ఇంట్లో అటూ ఇటూ తిరుగుతున్న దృశ్యమే కళ్ళముందు మెదిలింది. కోడళ్ల ముఖాలలో సంతోషరేఖల కోసం వెదుకుతూ అలాగే కూర్చుంటామె

వారఫలం

—మహేష్—

4-4-1975 శుక్రవారం మొదలు 10-4-1975 గురువారం వరకు

మేషం :— అన్ని వ్యవహారాల్లోను గౌరవం బాగుంటుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

వృషభం :— వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. మీకంటే పెద్దవారు కూడా మీ సహకారాన్ని కోరవలసివస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి. స్త్రీలకు - పుణ్యకార్యాలుచేస్తారు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మిథునం :— చేజిక్కిన అవకాశాలు కూడా జారిపోవచ్చును. వ్యాపారంలో శ్రమకలుగుతుంది. వారం మధ్యలో ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

కర్కాటకం:— ఇతరులతో కలిసిచేసే వ్యాపారాలు బాగుంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. వారం మధ్యలో అనవసరమైన శ్రమకలుగుతుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. బంధువులకు చికాకులు ఏర్పడతాయి.

సింహం :— వ్యాపారంలో పోటీవారిపోటీ పెరుగుతుంది రాజకీయ వ్యవహారాల్లో శ్రమకలుగుతుంది మీ ఆలోచనలు ఫలిస్తాయి ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి పోటీవారిలో గౌరవం బాగుంటుంది ప్రయాణాలు వాయిదా పడతాయి స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది దైవకార్యాలు నెరవేరతాయి

కన్య :— వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. నూతన వ్యవహారాలు బాగుంటాయి. వారం మధ్యలో మీ కార్యక్రమాలకు మార్పులు రాగలవు. అనవసరమైన సందేహాలు కలుగుతాయి. ఇతరుల నిమిత్తం శ్రమకు గురి కావలసివస్తుంది. స్త్రీలకు వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. ఆడంబరం కోసం వ్యయం జరుగుతుంది.

తుల :— అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. పెద్దలతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. స్త్రీలకు ఆరోగ్యం బాగుంటుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు.


వృశ్చికం :— వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. మీ మంచితనమే మీకు ఇబ్బందిని కలిగించగలదు. స్త్రీలకు—సంతోషకరమైన వార్తలను వింటారు. పుణ్యకార్యాలు చేస్తారు.

ధనుస్సు :— మీఆలోచనలు ఫలిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. వృత్తిలో అనుకూలమైన వార్తలను వింటారు. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు- ఆరోగ్యం బాగుంటుంది. విలాస వస్తువులు కొంటారు.

మకరం :— మీ కార్యక్రమాలు బాగుంటాయి. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి. ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. ఇతరులతో కలిసిచేసే వ్యాపారాలు లాభిస్తాయి స్త్రీలకు —కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కుంభం :— మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. వారం మధ్యలో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. సాంఘిక వ్యవహారాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. ప్రయాణాలు వాయిదాపడతాయి స్త్రీలకు ఆరోగ్యం బాగుండదు. అలంకార వస్తువులు కొంటారు.

మీనం :— వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వారం మధ్యలో వ్యతిరేకమైన వార్తలు వింటారు. ఉద్యోగంలో ఎవరినీ విశేషంగా నమ్మడం తగదు. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు★



నువ్వు కత్తుల వ్యాపారంలో ఇంత డబ్బెలా సంపాదించగల్గావయ్యా ?
సింపిల్ — నా వ్యాపారం అంతా పరీక్షా హాలుల బయట నడిపించాను !


సమర్పించు
మిస్
నిర్మాత: వి. వెంకటరావు
దర్శకత్వం: సేతుమాధవన
సంగీతం: సత్యం

ఉపోద్ఘాతం:

ఒక ఆలోచనా బడి ప్రకారం "విడిగా ఏమీ చెయ్యలేని ప్రముఖులు కలసి ఏమీ చెయ్యటానికి వీలవదు అని జమిలిగా తీర్మానించే సభలు—కాన్ఫరెన్సులు"


కాన్ఫరెన్సులు అనబడే తిరునాళ్ళ కథలు

కవనశర్మ

మరో ఆలోచనాబడి ప్రకారం "ఎప్పుడూ ఏమీ చెయ్యని ఎక్కువమంది, కొద్దిగా చేసినందుకుగాను కొంతమందిని విమర్శించే సభలు ఈ 'కాన్ఫరెన్సులు'" కాన్ఫరెన్సులు ఏమైనా కాకపోయినా అవి ఏ ఆదర్శాలు సాధించటానికైతే ఏర్పాటుచేస్తారో అవిమాత్రం అక్కడ కాగడా వేసి వెదకినా కనిపించవు.

భారతదేశం అన్నివిధాల వెనకాతలబడింది. ఉన్నమాటంటే మనకి బోలెడుకోపం అందుకని మన దేశానికి "అభివృద్ధి చెందుతున్న దేశం" అంటూ పేరుపెట్టుకున్నాం. ఈ అభివృద్ధిచెందుతున్న దేశాలలో శాస్త్రం(సైన్సు) మరియు (అండ్) సాంకేతిక విజ్ఞానం (టెక్నాలజి) లకి ప్రాముఖ్యం పెరిగింది. ఎస్ అండ్ టి అంటూ దానికి మంత్రుల్ని, సెక్రటరీలను, ప్రభుత్వం హడావిడిగా ఏర్పాటు చేసింది దానికి అనుబంధంగా ఆర్ (రిసెర్చి) అండ్ డి (డెవలప్‌మెంట్) అంటూ మరి కొంత హడావిడి జరుగుతోంది.

కొత్తగా ఏర్పడ్డ మంత్రులు "మాకు మినిస్ట్రీలు రాగానే అవి పోతాయేమోనని భయపడి స్పేస్‌రేస్‌గా తయారయ్యాం అటువంటి మాకు సైంటిస్టులే వెన్నెముకలు" అంటూ దేశసేవకోసం నినాదాలిచ్చారు. ఈ విజ్ఞులు ఎప్పటికైనా తమ నెత్తిమీది బరువు దింపుతారని సామాన్యులు ఎదురుచూస్తున్నారు ఏదైన చిన్నవిషయంలో, అతి చిన్న పరిశోధన జరిగితే "ఇంతంత చిన్న బుర్రలకి అంతంత పెద్ద ఆలోచనలు ఎలా వస్తాయో!" అంటూ సైంటిస్టుల్ని చూసి ప్రజలు గౌరవపూర్వకంగా ఆశ్చర్యపోతారు.



దేశంలో సైంటిస్టులు, ఇంజినీర్లు ఎడాపెడా రిసెర్చి చేసిపారేస్తున్నారు ఏడాదికో సారో రెండుసార్లో ఢిల్లీలోనో, కాశ్మీర్‌లోనో కలుసుకుంటుంటారు ఆ సమావేశాల్ని కాన్ఫరెన్సులంటారు దేశంలో ఇటువంటివే రచయితల సభలనీ, మరేవో అనీ తిరునాళ్ళు జరుగుతూనే ఉన్నాయి. వాటి గురించి నాకంతగా తెలియదు కాని సైంటిస్టుల కాన్ఫరెన్సులు మన దేశంలో ఎలా జరుగుతాయో కొంత చూసాను చూడనిది, ఇతర్లవద్ద విన్నాను.

కన్నది, విన్నది క్లుప్తంగా చెప్తాను పాఠకులు చదవటానికి వీలుగా అతిశయోక్తులు కలిపాను అక్కడక్కడ. నిప్పు లేకుండా పొగరాదు నిజం లేకుండా కథ రదు

ప్రారంభం!



''సంసారం''లో

కిరణ్ అవుట్‌డోర్ విశేషాలు

కిరణ్ ప్రొడక్షన్స్‌వారు నిర్మిస్తున్న వర్ణ చిత్రం ''బతుకే ఒక పండుగ'' దాదాపు పూర్తయినట్లే. ఇప్పటికి 13 రీళ్లకు పైగా వచ్చింది ఇటీవల కొన్ని ముఖ్య సన్నివేశాలను, పాటలను చిత్రీకరించడానికి కిరణ్ యూనిట్ అవుట్‌డోర్ వెళ్లింది

చంద్రమోహన్, భవానిల రొమాన్స్ సాంగ్‌ను (ఇన్ని ఎన్ని ముద్దులున్నవి) పూంతోటల్లో, కోవలం బీచ్ దగ్గర, మహాబలిపురం దగ్గర షూట్ చేశాడు దర్శకుడు పి సి రెడ్డి. భవానీ, సత్య మలు పాడే ''పద్దావటే పిల్లా పద్దావటే'' అనే మరో పాటకూడా చిత్రీకరించబడింది కోవలం దగ్గర. రమాప్రభ, కె వి చలాన్ని వెక్కిరిస్తూ పాడే ''నడదానికి ఒక్క మొగుడుండాలి'' అనే పాటను విజయా గార్డెన్స్, కరుణానిధి పార్కు మున్నగు చోట్ల షూట్ చేసారు దర్శకుడు పి సి రెడ్డి, ఛాయాగ్రాహకుడు లక్ష్మణ్‌గోరే. ఫిబ్రవరి మొదటి వారంలో విద్యార్థుల సమ్మె ఆర్భాటాన్ని కొన్ని నాన స్థలాల్లో చిత్రీకరించారు

కొత్తవాళ్లు ఆనంద్, రాధిక, భవానీ, శ్రీప్రియ, సుధ, లక్ష్మీకుమార్‌రెడ్డి, ఆచంట వెంకటరత్నం, సుబ్బారావు, డాక్టర్ సుబ్బారావు, పాతవాళ్లు చంద్రమోహన్, కె వి చలం, అల్లు రామలింగయ్య, సూర్యకాంతం, నిర్మల, రమాప్రభ, వగైరా ముఖ్య పాత్రలను పోషించిన ఈ చిత్రానికి క్రిష్టఫర్, పి హనుమంతరావులు నిర్మాతలు

పి వి రమణయ్య సమర్పించే ఈ చిత్రానికి, మాటలను సత్యానంద్, సంగీతాన్ని మహాదేవన్, కటరావు కళను, కె గోపాలరావు కూర్పును సమకూర్చారు

మీనా తదుపరి చిత్రం

''మీనా'' లాంటి ఉత్తమ చిత్రాన్ని అందించిన పి వి రమణయ్య విజయకృష్ణ ఫిలింస్ పతాకం క్రింద స్వంతంగా ఓ చిత్రాన్ని మే నెల నుంచి ఆరంభించాలనే ఆలోచనలో వున్నారు కథ ఎన్నుకోవడం జరిగింది స్క్రిప్టు వర్కు జరుగుతోంది తారాగణం ఎన్నికగూడా జరుగుతోంది

దాదాపు ఆంధ్రా అవుట్‌డోర్ ప్రాంతాల్లో షూటింగ్ జరుపుకునే ఈ చిత్రానికి పి సి రెడ్డి దర్శకత్వాన్ని, లక్ష్మణ్‌గోరే ఛాయాగ్రహణాన్ని, కె వి మహాదేవన్ సంగీత సారధ్యాన్ని నిర్వహిస్తారు

ప్రస్తుతం రమణయ్య నిర్వాహకంలో క్రిష్టఫర్, హనుమంతరావులు నిర్మించే ''బతుకే ఒక పండుగ'' వర్ణ చిత్రం పూర్తయింది శ్రీ ఫిలింస్ ద్వారా పై చిత్రం విడుదలౌతుంది దాదాపు అందరూ కొత్తవాళ్లే నటించిన పై చిత్రంలో కథ, సంగీతం, ప్రేక్షకులను తప్పకుండా ఆకట్టుకుంటాయి అన్న రమణయ్య వార్తల్లో వాస్తవం వుందనిపించింది చిత్రం చూసినపుడు మరి, మహదేవన్ సంగీత దర్శకుడాయె!

''అమ్మాయిల శపథం''లో ఒక దృశ్యం



మా యింటి దేవుడు

చక్రపాణి మూవీస్ నిర్మించిన వర్ణ చిత్రం ''మా యింటి దేవుడు'' మహిళాలోకాన్నే గాక, పురుష ప్రపంచాన్ని కూడా మంత్రముగ్ధుల్ని చేస్తుంది ఇదొక విచిత్రమైన కథ తారుమారైన అనుబంధాల సంఘర్షణ ప్రధాన యితివృత్తం కథను రాసిన బి వి ప్రసాద్ దర్శకత్వంకూడా నిర్వహించారు

చిత్రం కొంత భాగాన్ని చూశాను చూచినంత వరకు గొప్పగా ట్రీట్ చెయ్యబడింది బి వి తను క్రియేటివ్ జీనియస్ అని నిరూపించుకొన్నాడు ఈయనకు సాగర్‌రెడ్డి సహాయకుడు

కథానాయిక పాత్రను విజయలలిత పోషించింది ఆమెలో యింతటి నటనాశక్తి వున్నదా, వున్న ప్రతిభను పరిగ్గా వుపయోగించుకుంటె, ఎంత మంచి నటి లభిస్తుంది అనిపించింది విజయలలిత యొక్క గ్లామర్‌ను గూర్చి ప్రేక్షకులకు తెలియచెయ్యాలా? కానీ, ఆమె పాత్ర పోషణకు ''హ్యాట్స్ ఆఫ్'' చెప్పి తీరాల్సిందే

ఈ చిత్రానికి మాటలను రాసిన పేరాల సుబ్రమణ్యం మంచి భవిష్యత్తును ఎదురు చూడొచ్చు ఎస్ ఎస్ లాల్ ఛాయాగ్రహణం, సత్యం సంగీతం పెద్దగా తోడ్పడ్డాయి

ముఖ్య పాత్రలను హరిబాబు, రాఘవన్, మిశ్రో, బ్రహ్మం, పి ఎస్ రెడ్డి, పి ఎస్ నారాయణ, సీతారామిరెడ్డి, విజయభాను, ఫణి, వాణి, వసుంధర, బెజవాడ చంద్రకళ పోషించారు

ఒక మంచి చిత్రాన్ని నిర్మించిన జయరామిరెడ్డికి జయమగుగాక!

దేవుణ్ని ప్రశ్నించిన మూగమనిషి!

ఆవేదన శ్రుతిమించినపుడు, సృష్టించిన దేవునిపై విరక్తి కలగడం సహజం మనస్సులో చెలరేగే విషాదపుటలల్ని ఎదుర్కొనే శక్తిలేక, విధిని తిట్టుకుంటూ కుమిలిపోవడంకూడా సహజమే సీత విషయంలో కూడా అలాగే జరిగింది

సీత ఓ అందాలబరిణె అణకువ, నమ్రత, ఆవిడ సుగుణాలు అన్నీ యిచ్చిన ఆ భగవంతుడు ఒక్క విషయంలో ఆవిడకు అన్యాయం చేశాడు ఆవిడను మూగదాన్నిగా చేసాడు అందుకావిడ అసంతృప్తి చెందలేదు తన దురదృష్టాన్ని నిందించుకోలేదు అనుకోకుండా ఆవిడ జీవితంలోకి ఉత్తముడైన రాము ప్రవేశిస్తాడు విధి చేసిన లోటును అతని సాన్నిధ్యంలో, సాన్నిహిత్యంలో తీర్చుకోవచ్చు అని మురిసిపోతుండిన ఆవిడ ఆనంద సాగరంలోకి ఓ బడబాగ్నిని విసిరాడు ఆ భగవంతుడు రాముని అవిటివాడ్ని చేసాడు

సీత తను మూగదాన్నే అని బాధపడలేదుగానీ, రాము అంగవైకల్యం చూచి ఆక్రందన చేసింది ఆవేదనతో, ఆవేశంగా అరిచింది అంచులు దాటిన దుఃఖంలో ఆ దైవాన్నే ఇలా ప్రశ్నించింది

''ఎవరడిగారా దేవుడ్ని
మనిషిగ పుట్టించమని'' అంటూ పిచ్చిగా, ఘోషించింది

పై వ్రాసిన వుదంతమంతా ఉమామూవీస్‌వారి ''అయినవాళ్లు'' చిత్రంలోనిది బోణంఆంజనేయులు నిర్మాతగా ఈ చిత్రానికి ఈశ్వర్ దర్శకుడు

కథా ప్రారంభం

మణి "సినిమా కెళ్దామండి" అని ముద్దుగా అడిగింది. ఎవరికైనా పెళ్లాం అంటూ ఉన్నాక, ఆ పెళ్లాం చిన్న కోరికలు కోరకుండా ఉండదుకదా!

"నాకు వీలవదు" అన్నాడు డాక్టర్ గోపాల్రావ్ ఉరఫ్ గోపన్న. మణి చిన్నబుచ్చుకుంది తనేమన్నా శేషగిరి పెళ్లాం శకుంతలలాగా చీరలు కావాలందా? నగలు కావాలందా? కేవలం ఒకే ఒక పంథొమ్మిది రీళ్ల తెలుగు సినిమా చూద్దాం అని ముద్దుగా అడిగింది. దానికి "నాకు వీలవదు" అంటూ గిరీష్ కర్నాడ్ సినిమాల్లోలాగా రెండు మాటల డైలాగు చెప్పేసి మొగుడు పుస్తకంలో తల దూరిస్తే మణికి ఏడుపొచ్చింది.

అమెరికాలో గోపాల్రావ్ పిహెచ్. డి. చేస్తుంటే పాచి పన్ల దగ్గరనుంచి పాకీ పన్దాక చేసిందే కాని నోరెత్తిందా! మణికి అమెరికా దేశం నచ్చలేదు అక్కడ మల్లెపూలు లేవు. తెలుగు సినిమాలు లేవు. లేవంటే లేవనికాదు ఎప్పుడో వస్తాయి అందుకని గోపాల్రావు చదువైపోగానే "ఇండియా వెళ్లిపోదాం. మా నాన్న ఒక్కడే ఉన్నాడు." అంటూ పోరు పెట్టింది.

గోపాల్రావు ఇండియా తిరిగొచ్చేసరికి ప్రభుత్వం సి, ఎల్, ఆర్, డి, యస్, టి, ఇ లాంటి అక్షరాలతో గారడి చేసి, రక రకాల వరసలలో వ్రాసి, వరుసకో సంస్థ స్థాపించి వరసలో నిలబెట్టింది. గోపాల్రావు మేనమావ, మణి తండ్రి అయిన సదరు సిద్దయ్య మెరిట్ చూసి ఉద్యోగాలిచ్చే రోజులు ముందున్నాయని, ప్రస్తుతం మంత్రుల్ని జూసి ఉద్యోగాలు తెచ్చుకోవాలని గ్రహించి అల్లుడిని వెంట బెట్టుకుని అందర్ని జూసొచ్చాడు శాస్త్రజ్ఞులలో ఎ, బి, సి, డి, ఇ, అంటూ కులాలున్నాయి. అందులో బి కులంలో గోపాల్రావుని చేర్చుకున్నారు

కోతికి కొబ్బరికాయ దొరికింది. ఉద్యోగం వచ్చినప్పటినుంచి గోపాల్రావు దిదీ వరస "నాకు టైము లేదు. నేను లాబ్‌కి వెళ్లాలి భోజనం అక్కడికే పంపు. సినిమాకి మీ నాన్నన్తీసుకువెళ్లు" అనడం మొదలు పెట్టాడు. మణి మనస్సీరోజు కష్టపడింది ఆ పిల్ల మనస్సు కష్టపడగానే ఆ పిల్ల తండ్రైన సిద్దయ్యతాలూకు పితృ హృదయం బాధపడింది.

"అమ్మాయంతగా ముచ్చట పడుతుంటే సిన్మాకి తీసుకుపోరాదేంటి గోపన్నా!" అంటూ మేనల్లుడిని మందలించాడు.

"నాకు బోలుడు పనుంది పేపర్ రాయాలి. ఇండియన్ ఇంకుతో ట్రేసింగ్ షీట్లమీద బొమ్మలు గీయించి, అమ్మోనియా ప్రింట్లు తీయించాలి స్లైడ్లు చేయించాలి. ఆ పైన పేపర్ ప్రెజెంట్ చెయ్యటం ప్రాక్టీస్ చెయ్యాలి." అంటూ వివరించాడు గోపన్న

"ఏంటేంటి?" అని అడిగాడు సిద్దయ్య అర్థంకాక

"వచ్చే నెల నాకు ఢిల్లీలో కాన్ఫరెన్స్ ఉంది" అన్చెప్పాడు గోపన్న.

"వచ్చే నెల కదా! ఈ రోజు సిన్మాకి పోతే ఏంరా? ఆ తిరునాళ్ల కెళ్లే ఓళ్లంతా నీలాగే నెల్రోజుల ముందునుంచి బెంగెట్టుకుంటారా!" అన్నాడు సిద్దయ్య "నీది మరీ చోద్యం" అన్న ధోరణిలో ఆపైన 'అలాగైతే రోజుకో కాన్ఫరెంచు కెళ్లే సుబ్బారెడ్డి ఈ పాటికి కడుపులో గుబులికి చచ్చిపోయేవోడు."

"అవి వేరు ఇవి వేరు ఇవి సైన్సు కాన్ఫరెన్సులు. ఇక్కడ విజ్ఞానానికి సంబంధించిన విషయాలు మాట్లాడ్తారు ఒకడు మాట్లాడేది తప్పో ఒప్పో గ్రహించగలిగిన శాస్త్రవేత్తలు సభనిండా ఉంటారు. నోటి కొచ్చింది మాట్లాడ్తే, పుస్తకాలలో కెక్కించి, ఏకిపారేస్తారు. నువ్వు చెప్పేవి పాలిటీషియన్ల కాన్ఫరెన్సులు అక్కడేంచేసినా చెల్లుతుంది. నువ్వన్నట్టవి తిరునాళ్లే" అన్నాడు గోపన్న నేను నీతో కొన్ని విషయాల్లో పూర్తిగా ఏకీభవిస్తానన్న ధోరణిలో.

"ఓషోష్! మీ కాన్ఫరెంచులు తిరునాళ్లు కావా? సైంటిఫిక్కోళ్ల విషయం నాకేం దెలియదనుకున్నావా? నేనూ నువ్వు దేశమంతా దిరగలేదా? ఇక్కడ సైంటిక్కోళ్ల యావారం చూసి నీ తల్దిరగ లేదా? అందుకని ఆ మాటలు కట్టిపెట్టి, అమ్మాయితో, సిన్మాకి వెళ్లు" అంటూ మణి పక్షం పలికాడు సిద్దయ్య.

"చూడు మావయ్యా! ఇది నేనిండియాకి తిరిగొచ్చాక జరగబోతున్న మొదటి కాన్ఫరెన్సు ఇందులో నే నిచ్చే 'ఇంప్రెషన్'నిబట్టి నా విలువ ఆధారపడి ఉంటుంది దానిమీద నా భవిష్యత్తు ధారపడుతుంది. కనుక నేను సినిమాకి వెళ్లను." అని నిక్కచ్చిగా, ఆపైన పెరట్లోకి వెళ్లి నీళ్ల కాగు కిందపెట్టిన కట్టె విరిచి, పక్కనున్న కుండ బద్దలు కొట్టి మరీ చెప్పాడు.

"పోరా పిచ్చి సన్నాసి! అమెరికా వెళ్లొచ్చిన వాళ్లకి మతిగాని పోతుందేంట్రా! ప్రెమోషన్లకి కాన్ఫరెంచులకి సంబంధమేంట్రా!" అని నవ్వాడు సిద్దయ్య.

"అక్కడికి మా ఫీల్డులో ఉన్న పెద్దవాళ్లందరు వస్తారు" అన్నాడు గోపన్న మొండిగా.

"ఆ మాటన్నావ్ బాగుంది ఆళ్లన్సుమ్మకో. అంతేగాని పేపర్లు, ప్రెజెంట్ చెయ్యడాలు అని పెట్టుకోకు. అందరు పేపర్ల గొడవలోపడి కొట్టుకుంటుంటే ఆళ్లని పట్టించుకునేదెవరు?" అన్నాడు సిద్దయ్య, మేనల్లుడికి బాగుపడే మార్గం చూపుతూ.

గోపన్న, సిద్దయ్య మావతో ఏం జెప్పినా చెవిటివాడి చెవులో శంఖం ఊదటంతో సమానమే ననుకుని ఊరుకున్నాడు. ఆపైన భార్యని "మణీ! ప్లీజ్ అండర్‌స్టాండ్‌మీ!" అని బతిమాలుకున్నాడు. చెట్టంత మొగుడు ప్రాధేయపడుతుంటే మణి కరిగిపోయింది. "ఓకే! డార్లింగ్" అంది.

డెప్యుటేషన్ కథ

గోపాల్రావ్ కష్టపడి తను ఇండియాకు వచ్చాక చేసిన రిసెర్చినంతా క్రోడీకరించి ఒక పేపరు వ్రాసాడు అది ఇతగాడు వ్రాస్తున్నన్ని రోజులు ఇతనిపైనున్న డాక్టర్ గాలం రామరాజు "వాట్ షేప్ అవర్ పేపర్ ఈజ్ టేకింగ్" అంటూ పలకరించేవాడు రామరాజు సైంటిస్టు ఇ. రామరాజుకి రాయల్ వుయ్ వాడటం అలవాటుంది. అందుకని గోపాల్రావ్ ఊరుకున్నాడు.

ఓ రోజున డాక్టర్ గాలం "ఎప్పుడు పంపిద్దాం మన పేపర్" అని అడిగాడు గోపాల్రావుని. రామరాజు అమెరికా వెళ్లినప్పుడు వాళ్లు అతని పేరుని గల్లంతు చేసి రామ ఆర్ గాలం చేసూరుకున్నారు

గోపాల్రావ్‌కి డాక్టర్ గాలం తన పేపరు కోసం గాలం వేస్తున్నాడన్న అనుమానం వచ్చి "నా పేపరు తాలుకు ఎడ్వాన్స్ కాపీలు కాన్ఫరెన్స్ కన్వీనర్‌కి పంపాను. దాని ఒరిజినల్ మీ ద్వారా పంపుదామనే ఇప్పుడు మీ దగ్గరకు వచ్చాను" అంటూ గోపాల్రావ్ ఆ కాపీ గాలం ముందు పడేసాడు. గాలం పేపర్ మీద గోపాల్రావ్ పేరే కాని తన పేరు లేకపోడం గమనించి భృకుటి ముడిచాడు పెదవి విరిచాడు గోపాల్రావ్ ముందు జాగ్రత్తలో ఉన్నాడు. ఇప్పుడు చేసేందు కేమీలేదు అందుకని

"అల్లాగే పంపుతాను." అన్నాడు.

"నన్ను, డెప్యుటేషన్‌కి రికమెండ్ చెయ్యాలి మీరు. మన ఆర్గనైజేషన్ తరపున కాన్ఫరెన్సుకి నేను డెలిగేట్‌గా వెళ్లాలనుకుంటున్నాను."

"అహా! చూద్దాం" అన్నాడు, గాలం చేద్దాం అనలేదు అమెరికాలో వీలుకాకపోతే నిర్మొహమాటంగా వీలవదని చెప్తారు. అందుకని, రికమెండు చేస్తాడన్న ధైర్యంతో ఇంటికి వెళ్లాడు.

ఓ వారం రోజులు పోయాక గాలం లాబ్ అటెండర్ని రిజర్వేషన్లకై రైల్వే స్టేషన్‌కి పంపాడు. సరిగ్గా అదే సమయంలో గోపాల్రావ్‌కి తను కాన్ఫరెన్స్‌కు పంపిన పేపర్లో చేసిన స్టేట్‌మెంటు గురించి ఓ చిన్న అనుమానం వచ్చింది. నిజానికి ఆ అనుమానం ఈ క్రితం రోజు రాత్రే వచ్చింది. అందుకనే రాత్రి "తెల్ల చీర కట్టుకున్న దెవరికోసము, మల్లెపూలు ముడుచుకున్న దెవరికోసము" అంటూ మణి భావగర్భితంగా పాటలు పాడుతున్నా చెముడు నటించి తన స్టేట్‌మెంట్ తప్పో ఒప్పో తేల్చి చెప్పగల ప్రయోగాన్ని మనస్సులో నిర్మించుకున్నాడు

అందుకని తెల్లారగానే లాబ్‌కి పరిగెత్తాడు. ఎక్స్‌పరిమెంటల్ రిగ్‌లో మల్టిపుల్ ఛానెల్ యు. వి. రికార్డర్ కావాల్సి వచ్చింది. అది అటెండర్ ఎక్కడో పెట్టాడు. గోపాల్రావ్ అటెండర్ కోసం ఎదురు చూస్తూ కూర్చున్నాడు. మధ్యాహ్నం ఒంటిగంటయ్యేసరికి అటెండర్ వచ్చాడు. గోపాల్రావ్ అమెరికాలో చాకుల్లాంటి ఆడ అసిస్టెంట్లచేత పని చేయించుకువచ్చాడు వాళ్లు తొమ్మిదంటే తొమ్మిదింటికే వచ్చేవారు. ఎనిమిదంటే ఎనిమిదింటికే వచ్చేవారు గోపాల్రావ్ అటెండర్ మీదాదందుకని ఎగిరిపడ్డాడు.

"అటెండరూ! అటెండరూ! నువ్వెందుకు

కాన్ఫరెన్సుల తిరునాళ్ల కథలు

టై ముకి లాబ్‌కి రాలేదు'' అని అడిగాడు గోపాలావ్.

''రాజుగారు రైలు స్టేషన్‌కి వెళ్లి, ఢిల్లీకి రిజర్వేషన్లు చేయించుకురమ్మన్నారు ఢిల్లీ రైళ్ల కౌంటర్ దగ్గర ఎంత క్యూ వుంటుందో మీకు తెలియదా ? అందుకని ఆలస్యం అయింది'' అన్నాడు అటెండర్.

అక్కడితో గోపాలావ్, గాలం దగ్గరకు వెళ్లి ''డాక్టర్ గాలం, డాక్టర్ గాలం మీరెందుకు అటెండర్ని రైలు స్టేషన్‌కి పంపారు'' అని అడిగాడు

గాలం ఫెళఫెళా నవ్వాడు ''బాగుంది. మనం అటెండర్ని రైలు స్టేషన్‌కి పంపకపోతే, వాళ్లు రిజర్వేషన్ల గుమస్తాని మన లాబ్‌కి పంపుతారా ?'' అని అడిగాడు.

''మీ పర్సనల్ పనిమీద లాబ్ అటెండర్ని పంపటం అదేం ధర్మం ?''

''నా పర్సనల్లా ! భలేవారే ! ఢిల్లీలో ఏదో కాన్ఫరెన్స్ వుంది మన ఆర్గనైజేషన్ నన్నక్కడికి డెలిగేట్‌గా పంపుతోంది. కనీసం ఆర్గనైజేషన్ పనిమీద ప్రయాణం చేస్తున్నప్పుడైనా, అటెండర్ని పంపకపోతే ఎట్లా? నే వెళ్లాలా ? నాకేంపట్టింది ఆ మాటకొస్తే నాక్కోపంపిస్తే ఢిల్లీ వెళ్లటం మానేస్తాను ఆ'' అన్నాడు గాలం

గోపాలావ్‌కి హఠాత్తుగా గుర్తుకువచ్చింది, కాన్ఫరెన్స్‌కి వెళ్లటానికి తనూ రిజర్వేషన్లు చేయించుకోవాలని అసలు విషయం మర్చిపోయి ''నా డెప్యుటేషన్ మాటేమైంది ?'' అని అడిగాడు.

''ఏమవాలి ?'' అంటూ ఆశ్చర్యం నటించాడు గాలం.

''మిమ్మల్ని రికమెండు చెయ్యమని కోరాను కదా !'' అన్నాడు గోపాలావ్ నిజంగా ఆశ్చర్యపోతూ

''మీరోసారి అట్లాంటిదేదో అన్నారు మీరు మళ్లీ ఆ విషయం గురించి ఎత్తలేదు దాన్దేముంది గాని, పైకి మీరా విషయం ఉత్తరం రాసారా? అదే డెప్యూట్ చెయ్యమని రిక్వెస్ట్‌చేస్తూ'' అంటూ అమాయకంగా అడిగాడు గాలం.

''మీరు రాస్తారనుకున్నాను ''

''మీరు పేపరు డైరెక్టుగా కాన్ఫరెన్స్‌కి పంపినట్టే పైకికూడా అల్లాగే మీరు డైరెక్టుగా రాసారనుకుని అశ్రద్ధ చేసాను మీరోసారి నాకావిషయం గుర్తు చెయ్యాల్సింది'' అంటూ అసలు రంగు బయట పెట్టాడు

''కనీసం మీరు కాన్ఫరెన్స్‌కి వెళ్లటానికి అనుమతికోరినప్పుడైనా మీకు నా విషయం గుర్తు రాలేదా ?''

''రాలేదు''


''ఎట్లా రాకుండా ఉంటుంది ?'' ఈసారి గోపాలావ్ తీవ్రంగా అడిగాడు.

డాక్టర్ గాలానికి కోపం వచ్చింది ''మీకు తన కోపమె తనశత్రువు అన్న పద్యం రాదా ? మీ పనుల విషయంలో మీరే శ్రద్ధతీసుకోనప్పుడు నేను తీసుకుంటానని ఎట్లా అనుకున్నారు '' అని చిందులు త్క్కాడు గోపాలావ్ ఏదో చెప్పబోతే ''మీతో ఇంతవరకు మాట్లాడిందే ఎక్కువ మీకు నేను సమాధానం చెప్పకోవాల్సిన అవసరం నాకు లేదు '' అంటూ గాలం అక్కడనుంచి విసవిసా వెళ్లిపోయాడు.

గోపాలావ్ ఇంటికి వెళ్లి రెండు ఆస్ప్రిన్ మాత్రలు వేసుకున్నాడు ఈ అలవాటుకూడా అమెరికాలో అయిందే

''ఆఫీసులో ఏమైనా గొడవైందా గోపీ'' అని అడిగింది మణి గోపాలావ్ జరిగిన కథ చెప్పాడు ఆపైన ''గాలం గారిల్లా ఎందుకు మాట్లాడాడో తెలియదు'' అని ఆలోచనలో పడ్డాడు.

''ఏంటమ్మాయి, గోపన్నేంటో అంటున్నాడు'' అంటూ రంగంలోకి వచ్చాడు సిద్దయ్య. మణి గోపాలావ్ తనతో చెప్పినదంతా పూస గుచ్చి తండ్రితో చెప్పింది



''ఓష్ ఇంతేకదా ! నేదెల్బుకొచ్చి జెప్తాగాని నువ్వమ్మాయిన్దీసుకుని సిన్మాకెళ్లు'' అని గోపన్నని అనునయించి ఆజ్ఞాపించాడు

మణి తండ్రికేసి కృతజ్ఞత నిండిన కళ్లతోను, గోపీకేసి అనురాగం నిండిన కళ్లతోను చూసింది గోపీ కరిగిపోయాడు ఆ మూడ్‌లో మణి పిచ్చిది అనుకున్నాడు పాపం మణిని సినిమాకి తను తీసుకెళ్లకపోతే ఎవరు తీసుకెళ్తారు, అది తనవిధి అనుకున్నాడు అందుకని మణితో ''తయారవు'' అన్నాడు మణికళ్లు ఆనందంతో మెరిసిపోయాయి మణిమ్మాసి ''పిచ్చిపిల్ల'' అనుకున్నాడు సిద్దయ్య అభిమానంగా.

నీలంచీర, నీలం రవిక, నీలం గాజులు, నీలం రాళ్ల నెక్లెస్, నీలం చెప్పులు వేసుకుని, నీలం బొట్టు పెట్టుకుని మణి తయారైంది (ఈ రచయిత కథల్లో ఇవేం ఉండవని, అందుకనే బోరు కొడుతున్నాయని అనగా విని బాగుపడదామనే ఉద్దేశంతో ఈ వర్ణన ఇరికించాను) గోపన్నకూడా తెల్ల పాంటుమీద నీలం ఇంకుమచ్చ, తయారవుతున్న మణిని దగ్గరగా తీసుకున్నప్పుడు మణి పెట్టుకున్న నీలంబొట్టు అంటుకున్న తెల్లచొక్కా వేసుకుని మణికి మాచింగ్‌గా తయారయ్యాడు

''అదేమిటి గోపీ! మంచిబట్టలు వేసుకోండి'' అంటూ మణి గారాలు పోయింది ఆపైన పిసరంత నీలంఉన్న టెరికాటన్‌పాంటు, నీలం టెరిలిన్‌షర్టు, నీలం టై, మొసలిచర్మం జోళ్లు ఇచ్చి వేసుకోమంది అవన్నీ వేసుకుని రెండంగుళాల వెడల్పున బెల్టు పెట్టుకున్నాడు (రచయిత మరో మెట్టు పైకి వెళ్లాడు మగవాళ్లకి కూడా ఫాషన్లు మప్పుతున్నాడు)

సిద్దయ్య ఆ సాయంత్రం తనకితెల్సిన కృష్ణంరాజు దగ్గరకి వెళ్లి ''గాలం రామరాజు మీ చుట్టాలాయనేగదా ! మావాడినెందుకో అల్లరి పెట్టాడుట కనుక్కుని నాకు చెప్పాలి'' అంటూ కోరి. ''రెండ్రోజులు పోయాక వచ్చి కన్పిస్తాను'' అని సెలవు తీసుకున్నాడు అన్నమాట నిలబెట్టుకుని మూడోరోజు సిద్దయ్య కృష్ణంరాజు దగ్గరకు వెళ్లి అసలు విషయం కనుక్కుని వచ్చాడు.

సిద్దయ్య ఆరోజుర్రాత్రి భోజనాలు అయ్యాక మొదట్నో అనుకున్న ప్రకారం రత్తింటికి వెళ్లకుండా తెలుసుకున్న కథ గోపన్న చెవినెయ్యడానికి నిశ్చయించుకున్నాడు ''నాకు త్యాగాలు చెయ్యడం వచ్చు'' అనుకుని మురిసిపోయాడు

''అమ్మాయి ! అల్లుడెక్కడ ?'' అని మణిని అడిగి మేడమీదున్నాడని తెలుసుకుని తనూ మేడ మీదకు వెళ్లాడు. ఓ పెద్ద పొగాకుకాడ మధ్యకు చీల్చి పొడుగ్గా చుట్ట చుట్టాడు. దాన్ని రెండు చేతులమధ్యా పెట్టి దొర్లించాడు. పటుక్కున చివర కొరికాడు ఆ కొరికిన ముక్క కాస్సేపు బుగ్గనుంచుకుని ఆపైన ఉమ్మేసాడు ఇదంతా చేస్తూ గోపన్నకోకంట కనిపెడ్తూనే ఉన్నాడు.

''తెల్సుకున్నావా మామయ్యా?'' అని అడిగాడు గోపన్న. అది సిద్దయ్య క్కావలసిన ప్రశ్న.

''ఏ విషయం ?'' అని అడిగాడు సిద్దయ్య.

(30వ పేజీ చూడండి)

ఇంగ్లీషు పాఠశాల దేనికి ?

రాజబాబు, కె. విజయ ఇద్దరూ కల్సి ''అమెరికన్ స్కూల్ ఫర్ ఇంగ్లీష్'' అనే స్కూలు పెట్టారు. కొన్ని విషయాలకు విపరీతార్థాలు తీసే కొందరు వయసు మళ్లిన వింత మనుజుల చిత్తాలు మార్చి, పిల్లలలో స్వతంత్ర భావాలను, స్వచ్ఛంద ప్రవర్తనను కల్గించడమే ఈ స్కూలు స్థాపన ముఖ్యోద్దేశం అంటారు వీరిద్దరూ. ఏదీ జరగందే, ఏదీ చూడందే రాజబాబు, కె. విజయ స్కూలును ప్రారంభించివుండరు. మరి ఏం జరిగిందో, ఏవర్ని చూశారో తెల్సుకుందాం.

వీరిద్దరూ లాయరు సోమసుందరం ఇంటికెళ్లారు. అక్కడ లాయరుగారు ప్రసంగిస్తున్న ధోరణి విని చకితులయ్యారు. వయసు చాటున కొందరు చేస్తున్న చాపల్యాన్ని, మాటల్లో చూపిస్తున్న వచ్చి అబద్ధాల్ని కళ్లారా చూశారు. అప్పుడు వారి కిలా అనిపించింది. ఇలాంటి వారుండబట్టే విడాకులని, దావాలని, పంపకాలని, అన్యాయాలని జరుగుతున్నాయని గ్రహించారు.

ఇలాంటి అలవాట్లను అంకురంలోనే త్రుంచి వేయాలనుకున్నారు. అందుకే ''అమెరికన్ స్కూల్ ఫర్ ఇంగ్లీష్'' అనే నవ, యువ పాఠశాలను నెలకొల్పారు. పై గమ్మత్తు సుట్టం ''వైకుంఠపాళి'' చిత్రంలో చోటుచేసుకుంది. రాజబాబు, కె. విజయలు తమ ఆశయంలో విజయం సాధించారా ? లేదా ? తెలియడానికే కె. బాపయ్య దర్శకత్వంలో శరవేగంగా తయారౌతోంది ''వైకుంఠపాళి''. ఈ చిత్రాన్ని యం. రామకృష్ణారెడ్డి నిర్మిస్తున్నారు.

ఇరవైలో సత్యనారాయణ !


ప్రజలకు దగ్గరవాడవుతున్న సత్యనారాయణకు నటుడుగా ఎంత బలం వుందో, మొన్న తారలు నిర్వహించిన కదంబ కార్యక్రమాలు నిరూపించాయి.

ప్రేక్షకులు ఎక్కువగా చూడాలని వువ్విళ్లూరి పది ముగ్గురి కోసమే. అందులో సత్యనారాయణ ఒకరు.

ఆయన్ను యీమధ్య కలిసినప్పుడు, ఎన్ని చిత్రాలలో నటిస్తున్నారో చెప్పమన్నాను.

ఇరవైలో అన్నారు. వచ్చినవి ఎన్ని అని ప్రశ్నించాను. అన్నీ అలాంటివే అని చెప్పి, కొన్ని బాగా ఆకర్షించాయి అన్నారు. అవి ఏవన.

''మా వూరి గంగ, పద్మశ్రీ పిక్చర్స్, గౌతమీ పిక్చర్స్, సురేష్ మూవీస్, శ్రీ వాణీ ఆర్ట్స్ కంబైన్స్, గీతా ఆర్ట్స్ పిక్చర్స్, రామకృష్ణా సినీ స్టుడియోస్, సమత ఆర్ట్స్, మారుతీ ప్రొడక్షన్స్'' చిత్రాలలో తమ ధరించే వేషాలకు ప్రత్యేక ప్రశంసలు రాగలవన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.



''వయసు మనసులు'' చిత్రం దర్శకుడు రాంకుమార్ మిట్టల్,



'సుజన చిత్ర'లో శ్రీదేవి, రవికాంత్

అగ్రనటి అపూర్వ నటన

రంజిత్ మూవీస్ వారి రంగుల చిత్రం ''చీకటి వెలుగులు.'' అగ్రనటి అపూర్వ నటనతో అందరినీ ఆకర్షించే కథాగమనంతో, ఆనందాన్ని, మానసోల్లాసాన్ని కలిగించే శృంగార – హాస్య దృశ్యాలతో, గగుర్పొడిచే స్టంట్ సీట్స్‌తో, మళ్లీ మళ్లీ వినాలనిపించే మధుర సంగీతంతో నవరసభరితంగా నిర్మితమైంది.

''చీకటి వెలుగులు'' చిత్రం చూచిన కొందరు అన్న మాటలు :

''కె. ఎస్. ప్రకాశరావుగారి దర్శకత్వం టాప్‌గా వుంది. కృష్ణ అందంగా వున్నారు. బాగా చేశారు. వాణిశ్రీ అద్వితీయంగా నటించింది. పద్మప్రియకు మంచి ఫ్యూచర్ వున్నది. చిత్రం ఆద్యంతం విసుగు లేకుండా నడిచింది. చక్రవర్తి సంగీతం ఎంత మధురమో, ముళ్లపూడి మాటలుకూడా అంతే రుచిగా వున్నవి. స్వామి పెద్ద యసెట్. కాశ్మీరు–వూటీ దృశ్యాలు కన్నులపండువుగా వున్నాయి. డ్రామా వున్నది. హ్యూమరు వున్నది. రొమాన్సు వున్నది.'' ఈ మాటలు ఆంధ్రదేశం నుండి క్రికెట్ చూడడానికి వచ్చినవారి నోటంట వచ్చాయి.

నిర్మాత రంజిత్‌కుమార్ కష్టం వృథాపోదు–పోదు. ప్రేక్షకులు ఈ రంగుల చిత్రాన్ని యిష్టపడతారు. లక్ష్మి ఫిలింస్ విడుదల.

వాణిశ్రీ వేల్యూ !

ప్రేక్షకులలో వాణిశ్రీకి వేల్యూ దిన దిన ప్రవర్ధమాన మవుతున్న నిజాన్ని ఓర్వలేని కొందరు, ఆవిడను ఎట్లాగయినా యిరకాటంలో పెట్టాలని ప్రయత్నిస్తున్నారు. కానీ, అలాంటిదేమీ జరగదు.

గ్లామర్ + ట్యాలెంటు (రెండూ) వున్న ఏకైక నటి ఎవరంటె అగ్రనటి పేరు వినిపిస్తుంది. విక్టరీని తెచ్చిపెట్టే నటి ఎవరంటె, వాణిశ్రీనే చెప్తారు.

ఒకనాడు సావిత్రికి, మరొకనాడు అంజలీదేవికి ఎంత పాపులారిటీ, క్రేజు వుండేదో, యీనాడు వాణిశ్రీకి అంతే వుంది.

అసూయాపరులు నటనలో పోటీపడి, వాణిశ్రీకంటె బాగా చేసిందనిపించుకోవడం మంచిదిగాని, ఆవిడ పాపులారిటీని చూచి కళ్లెర చెయ్యడం న్యాయంగా లేదు.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక బాలట్‌ను పరికిస్తే, నూటికి 70 మంది వాణిశ్రీకి ఓటు చేసిన నిజం కనిపిస్తుంది.

దంపతుల అనురాగం

ఆమె తన జీవన జ్యోతిగా ఎంచే భర్త వాసు. అతడే తన సర్వస్వంగా భావించే భార్య లక్ష్మి. క్షణమైనా ఎడబాటు ఓర్వలేనిది వారి దాంపత్య జీవితం.

ఆనాటి రాత్రి కౌగిట్లో ఒదిగిన లక్ష్మిని కన్నార్పకుండా చూస్తూంటే వాసుకొక వింత కోరిక కలిగింది. ''లక్ష్మి, భగవంతుడు అసలు పగలంటూ లేకుండాచేసి, ఎప్పుడూ మధుర రేతిరిగా వుంచేస్తే...'' అంటూ చిలిపిగా ఆమె బుగ్గమీద చిటికవేశాడు.

అబ్బ, ఎంత ఆశ, అంటూ వాసు వొడిలో వాలింది.

''తెల్లవారితే, మళ్లీ పనులు, డబ్బు సంపాదన ... రేపు రాత్రికి బెంగుళూరు వెళ్తున్నాను'' అంటూ ప్రయాణం సంగతి బైటపెట్టాడు.

''ఏమండీ, యీ డబ్బు సంపాదనలోపడి నన్ను కూడా మర్చిపోతారేమో'' అని లక్ష్మి యింకేదో చెప్పబోతుంటె, ''అసంభవం, ఆనాడు నిన్ను కొబ్బరి



''మిస్ జూలీ''లో లక్ష్మి

తోటలో చూచినప్పుడె నిన్నే ఎన్ని జన్మలకయిన పొందాలి అన్న భావం ఏర్పడింది'' అంటూ ఆమెన గట్టిగా అదుముకొన్నాడు.

''లక్ష్మి, ఆ దేవుణ్ణి ఏం కోరుకొంటాని తెలుసా. నిన్ను నానుంచి దూరం చెయ్యొద్దని'' అని ఆమెను తనలో యిముడ్చుకొన్నాడు.


ఈ మధుర దృశ్యం డి. వి. ఎస్. ప్రొడక్షన్ వారి రంగుల చిత్రం ''జీవన జ్యోతి''లో లేతహృదయాలను గిలిగింతలు పెడుతుంది. అనురాగ దంపతులుగా శోభన్–వాణిశ్రీ నటించారు. బాక్సాఫీ దర్శకుడు విశ్వనాథ్‌గారి మరొక అపూర్వ సృష్టి జీవన జ్యోతి. నిర్మాత డి. వి. ఎస్. రాజు; విడుదల విజయా.





1975 రంగుల సంగీత వైభవం!
ఏ.వి.యం.సీజర్ సమర్పించు
మారుతీ ప్రొడక్షన్స
బాబు
ఈస్ట్‌మన్ కలర్
దర్శకత్వం. కె. రాఘవేంద్రరావు బి.ఎ.
నిర్మాత: ఏ.యల్. కుమార్ బి ఎ
లక్ష్మీ ఫిలింస్
LAKSHMI PUBS

సినిమా



'మావూరి గంగ'లో లక్ష్మి జగ్గయ్య

మారువేషాలలో శోభన్ రాజ్

సమత ఆర్ట్సువారి జేబు దొంగ వర్ణ చిత్రంలో ఆంధ్రుల అభిమాన నటుడు శోభన్‌బాబు వివిధ రూపాల్లో కనిపించి, డబ్బున్నవాళ్ల జేబులను కత్తిరించి లేనివాళ్లకు పంచిపెట్టే మంచి మనిషిగా నటిస్తున్నారు ఆయనకు తోడుగా రాజబాబు మంచి పనిలో భాగస్తుడుగా పని చేస్తున్నారు

ఈ యిద్దరూ మారు వేషాలలో వీధుల్లో విహరిస్తూ నిజాన్ని వివరించే విషయాలను ఆచార్య ఆత్రేయ ఎంత గమ్మత్తుగా రాశారంటే

చల్లంగ ఉండాలి మా రాజులు
నిండుగా వుండాలి మీ జేబులు
జాగ్రత్త జాగ్రత్త ఓ బాబులు
పక్కన్నే ఉన్నారు జేబుదొంగలు అంటూ

జాగ్రత్త' సిగ్నల్ యిచ్చారు

'జేబు దొంగ' చిత్రానికి విక్టరీ దర్శకత్వాన్ని వెంకటరత్నం ఛాయాగ్రహణాన్ని చక్రవర్తి సంగీతాన్ని నిర్వహించ, ఫలితం బ్రహ్మాండంగా రాకుండా వుండగలదా ?

నటించేవాళ్లు శోభన్ మంజుల రాజబాబు సత్యనారాయణ రావు గోపాలరావు రమాప్రభ రోజారమణి మురళీమోహన్ ప్రభాకరరెడ్డి వంటి వాళ్లయ్యుండ, పాత్రలు రక్తి కట్టకుండా వుండగలవా ? నిర్మాతలు చటర్జీ యూచేంద్రగార్లకు డబ్బుల వర్షం తప్పదు లక్ష్మి రిలీజ్

సురేష్‌లో శోభన్

చక్రవాకం తరువాత శోభన్‌బాబుతో శాంతినికేతన్ నిర్మించే వుద్దేశ్యం రామానాయుడుకు వున్నదనే వార్తను పాఠకులకు తెలియన్నాను

షూటింగు దగ్గరపడిందిగదా అని సురేష్ అధినేతను సమీపించి, శాంతి నికేతన్' వివరాలను అడిగాను

ప్రస్తుతానికి ఆ చిత్ర నిర్మాణాన్ని ఆపుచేసినట్టు చెప్పారు శోభన్‌బాబుతో ఒక కొత్తరకం పాత్రను వేయిస్తున్నట్టు పాత్ర స్వభావం గూర్చి కొంత చెప్పారు

రైతు పాత్ర తమిళ రచయిత బాలమురుగన్ రాసిన విశిష్టమైన కథలో రైతు పాత్రను శోభన్ పోషిస్తున్నారు ఇంతవరకు ఇట్టి పాత్రను శోభన్ చేయలేదేమో అనిపించింది

గ్రామ శ్రేయస్సును కోరే రైతుగా శోభన్ నటిస్తున్న సురేష్ మూవీస్ వర్ణ చిత్రానికి కె బాపయ్య దర్శకుడు

సంగీతాన్ని మహదేవన్ ఛాయను విన్సెంట్ నిర్వహించే ఈ చిత్రం షూటింగు ఏప్రిల్ నుంచి వుంటుంది నవయుగ విడుదల

విశేషాల విశ్వేశ్వర చిత్రం

నవ సమాజం చైతన్యం కోసం మరో చలన చిత్రం ప్రజలముందుకు వస్తోంది ఆ చిత్రం పేరు 'తీర్పు విడుదలకు ముందే ఈ చిత్రం ఎన్నో ప్రశంస లందుకుంది అంతర్జాతీయ ఫిలిం మార్కెట్‌లో ప్రదర్శింపబడింది చిత్రంలోని పాత్రలన్నింటిని నూతన తారలే పోషించడం ఈ చిత్రంలోని ఒక విశేషం మరో విశేష మేమిటంటే నటరత్న నందమూరి న్యాయమూర్తి పాత్రను పోషించడం జరిగింది ఇంకో ప్రత్యేకత గూడా వుంది అదే నిర్మాత యు విశ్వేశ్వరరావుగారు దర్శకత్వ బాధ్యతను స్క్రిప్ట్‌ రచనను పాటల రచనను చేయడమే అంతేగాక చిత్రంలోని పబ్లిక్ ప్రాసిక్యూటర్ పాత్రను విశ్వేశ్వరరావే పోషించారు

నేడు సంఘంలో జరుగుతున్న అన్యాయాలకు అక్రమాలకు కారణం ఎవరు ? పెరిగిపోతున్న ఈ పాపాలకు విరుగుడే లేదా ? వీటన్నింటికి తీర్పు నిచ్చేదెవరు ? తీర్పు చెప్పేదెవరు ? అనే అంశంపై తయారు చేయబడిన చిత్రమే తీర్పు

విశ్వేశ్వరరావు దర్శకత్వం అద్యంతం శోభించి, అన్ని తరగతుల ప్రేక్షకుల ఆకట్టుకునే విధంగా అమరిందంటున్నారు విశ్వేశ్వరరావుగారి దర్శకత్వ విజయానికిది నాంది పలుకుతుందనడంలో ఏమాత్రం సందేహం లేదంటున్నారు ఈ చిత్రంలోని కొన్ని ముఖ్య పాత్రలను ప్రభాకరరెడ్డి, ముక్కామల ధూళిపాళ, సావిత్రి పోషించారు


పద్మినీరాజన్ కథకు శ్రీశ్రీ మాటలను, చక్రవర్తి సంగీతాన్ని ఆర్ హనుమంతరావు కూర్పును సమకూర్చారు

సంగీతకు అవకాశం

యుగ, యుగానికి మానవుల మనస్తత్వాలలో, నడవడికలో ఎన్నో మార్పులొస్తున్నాయి ఇది కలి యుగం ఇప్పుడు జరుగుతున్నదంతా ఎక్కువ భాగం



భాగస్తులు లో జయింతి, నాగభూషణం



'మాయింటి దేవుడు' లో హరిబాబు విజయలలిత

దగానే కలిసి మెలిసి వుంటూనే కంఠాన్ని నలిపేసే పెద్దమనుషుల కాలమిది నీతి నిజాయితీ పేర్లెత్తితే నీళ్లకూడా పుట్టని కరువు రోజులివి ఆత్మకోసం ఎందరి జీవితాలకో స్వస్తి చెప్పించే స్వార్థపరుల ఆటలు నిరాటంకంగా కొనసాగుతున్న రోజులివి ఆదుపులో లేని నోళ్లు చెప్పిన అసత్యాలను నమ్మి అయినవాళ్లను, నమ్మినవాళ్లను నయవంచన చేసే మనుజుల కాలమిది ఇలా సమాజంలో జరుగుతున్న సత్యాలకు ప్రతిరూపమే ముత్యాల ముగ్గు చిత్రం

ఎది ఏమైనప్పటికీ పరిస్థితులు విషమించినప్పుడు ఎల్లాయి కార్య రంగంలోకి వురకడం దూరమైన వాళ్లను దగ్గర చేర్చడం దుష్టులకు బుద్ధి చెప్పడం జరుగుతోందని ఋజువు చేసే మరో వుపమానమే ముత్యాల ముగ్గు చిత్రం అవుట్‌డోర్‌లో షూటింగ్ చక చకా సాగుతున్న ఈ చిత్రంలో సంగీత శ్రీధర్ సూర్యకాంతం పూర్ణిమ జయమాలిని కల్పన హలం, ఎ వెంకటేశ్వరరావు సురేష్ వరప్రసాదరావు రావు గోపాలరావు అల్లు రామలింగయ్య ముక్కామల కాంతారావు చిరంజీవులు రాధా, మురళి ముఖ్య పాత్రధారులు


బాపు దర్శకత్వ దక్షతకు, ముళ్లపూడి మాటలు ఇషాన్ ఆర్యా (గరమ్‌హవాఫేమ్) కెమెరా పర్క్, మహదేవన్ స్వరమాధురి, మరింత నిండుదనాన్ని చేకూరుస్తున్నాయట అన్నపూర్ణ విడుదల చేసే ఈ చిత్రానికి యస్ వి యల్ నిర్మాత

డార్జిలింగ్‌కు జగపతి !

నమ్ముకున్న స్టాఫ్‌కోసం వర్ణ చిత్రాన్ని తలపెట్టిన జగపతి అధినేతను జగమంతా హర్షిస్తూ అభినందిస్తున్నది ఇట్టి మంచి పనిని మరెవ్వరూ చేయలేదింతవరకు

జగపతి స్టాఫ్ ఎంటర్‌ప్రైజస్ రంగులలో నిర్మిస్తున్న ఎచ్చిమారాజు షూటింగు డార్జిలింగ్ అవుట్‌డోర్‌తో ప్రారంభమవుతుంది ఏప్రిల్ నెలలో పక్షం రోజులపాటు శోభన్‌బాబు మంజుల డార్జిలింగ్ షూటింగులో పాల్గొంటారు

ప్రేక్షకుల నాడిని బాగా అవగాహన చేసు



"అందరూ మంచివారే"లో మంజుల, శోభన్

కొన్నారు గనకనే, రాజేంద్రప్రసాద్‌గారి ప్రతి చిత్రం శతదినోత్సవాన్ని చవిచూడగలుగుతున్నది

'ఎచ్చిమారాజు'కు వెంకటరత్నం, మహదేవన్, సంజీవి, కృష్ణారావు, హీరాలాల్ వంటి వుద్దండుల తోడ్పడుతున్నారు జనరంజకంగా రూపొందించే బాధ్యతను జగపతీశులు స్వీకరించ రిజల్టు స్వీటుగానే వుండగలదు అన్నపూర్ణా విడుదల

విజయభట్‌లో శోభన్

విజయభట్ మూవీస్ ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్న చిత్రం యొక్క షూటింగు మార్చిలో పక్షంరోజులు జరగడంతో పది రీళ్లు పూర్తయింది ఈ చిత్రంలో శోభన్ మంజుల అంజలీదేవి కృష్ణకుమారి ప్రభాకరరెడ్డి కాంతారావు, మాడా ప్రధాన తారాగణం సంగీతానికి మహదేవన్ ఛాయాగ్రహణానికి కన్నప్ప ఆర్టుకు జి వి సుబ్బారావు అధిపతులు ఎస్ ఎన్ భట్ నిర్మిస్తున్న యీ చిత్రానికి ఆదుర్తి సుబ్బారావు దర్శకుడు చిరంజీవి సత్యానంద్‌కు మరొక హాట్ చిత్రం యిది

ఆదుర్తి — శోభన్ కాంబినేషన్‌లో మంచి చిత్రం ఎదురుచూడడంలో తప్పులేదుగా !

భట్‌కు అక్టోబరు నుంచి రెండవ చిత్రానికి కూడా కాల్‌షీట్లు యిచ్చినట్లు శోభన్ చెప్పారు ఈ చిత్రానికి కూడా ఆదుర్తి — మహదేవన్—సత్యానంద్ — కన్నప్ప సాంకేతిక శాఖలను నిర్వహించగలరు

అంజలీదేవి కుమారుని పెండ్లి

భగవాన్ శ్రీ సత్యసాయిబాబావారి ఆశీర్వాద బలంతో విఖ్యాత నటి అంజలీదేవి ప్రఖ్యాత సంగీత దర్శకుడు ఆదినారాయణరావుగార్లు ఫిబ్రవరి 28న మదరాసు అబాట్స్‌బరిలో తమ కుమారుని వివాహాన్ని అత్యంత వైభవంగా జరిపారు వరుడి పేరు చిరంజీవి నిరంజన్‌కుమార్ వధువు పేరు సౌభాగ్యవతి భారతీదేవి

వెండి తెర అతిరథ మహారథులందరూ విచ్చేసి వధూవరులకు శుభాశీస్సులు అందచేశారు

— శ్రీనివాస్



'రాముని మించిన రాముడు' లో ఒక దృశ్యం

సీరియల్

అహం - అనురాగం

జి. పరిమళా సోమేశ్వర్

రవి అతని కథనంతా శ్రద్ధగా విన్నాడు

అతను చెప్పటం పూర్తవగానే మందు యిచ్చి పడుకోబెట్టి అక్కడినుండి వెళ్ళిపోయేడు

మర్నాడు ఉదయం అశ్వని రోజుకంటె నీరసంగా కనపడ్డాడు

రవిని చూస్తూనే "రవీ! నాకొక కోరిక వుంది తీరుస్తావా?" అనడిగేడు

"చెప్పండి మీ కోరిక ఏదైనాసరే, ఎలాటిదైనా సరే తప్పక తీరుస్తాను" అన్నాడు ఉద్రేకంగా రవి అశ్వని ఎటుపడీ చనిపోక తప్పదని అతనికి తెలుసు కనీసం అతని ఆఖరి ఘడియలలోనైనా ఆతని మనసుకు నచ్చిన పనులు చెయ్యాలని రవి ఆరాటం

"శ్యామలను తీసుకురా రవీ! ఒకసారి ఆమెను చూడాలనివుంది" అన్నాడు అశ్వని

రవి నిరుత్తరుడైనాడు

"శ్యామల సంగతి నాకెలా తెలిసిందా అనుకుంటున్నావు కదూ? నీకు తెలియకుండా ఒక అపచారం చేసేను రవీ! ఒకసారి నీ డైరీలు చదివేను ఇతరుల డైరీలు చదవకూడదని, అది సభ్యత కాదనీ నాకు తెలుసు కాని తరచుగా నువ్వు విచారంగా వుండటం, ఎంతటి ఆనంద సమయంలోనైనా నువ్వు చిన్నబోయిన ముఖంతో దిగులుగా కూర్చునివుండటం అన్నీ చూసేక నిన్ను బాధపెడుతున్న విషయమేమిటో తెలుసుకుని చేతనైతే నీ విచారాన్ని పోగొట్టటానికి ప్రయత్నిద్దామనే ఉద్దేశ్యంతో, కేవలం మానవసహజమైన దయ, సానుభూతితో నేనా డైరీలు చదివేను ఆ డైరీలలోని ప్రతి అక్షరంలోనూ నీకు శ్యామలమీద ఎంతటి ప్రేమ వున్నదో, ఆమెకు దూరమయినందుకు ఎంతగా చింతిస్తున్నావో వ్యక్తమవుతున్నయ్ నువ్వు శ్యామలను ప్రేమించి పెళ్లి చేసుకున్నావు ఏదో మాట పట్టింపువచ్చి — బహుశా ఆర్థికమైన విషయాలవల్లనే కావచ్చు — యింట్లోనుండి వచ్చేసేవు నువ్వు యిల్లు వదిలి వచ్చేటప్పుడు ఆమెకు నిండునెలలు ఇప్పుడామెకు ఒక పాపో, బాబో ఉండి వుంటారు నీకు తల్లి, యిద్దరు తమ్ముళ్ళు, ఒక చెల్లెలు వున్నారు నీ డైరీలనుబట్టి నాకు తెలిసినది యిదే! నిన్ను శ్యామలను గురించి అడుగుదామనుకుంటూ వుండగానే నాకీ జబ్బు వచ్చింది ప్రతిరోజూ నీతో యీ విషయం మాట్లాడదామనుకుంటూనే ఎందుకో మాట్లాడలేకపోతున్నాను నువ్వు ఏమనుకుంటావోనని భయం పైగా నీ డైరీలు చదివేనని నన్ను అసహ్యించుకుంటావనుకున్నాను కాని యిప్పుడు నాకలాటి భయాలేవీ లేవు నేను చనిపోతున్నాను చనిపోబోతున్న మనిషిమీద అసహ్యాన్ని పెంచుకునే శక్తి నీకు లేదని నాకు తెలుసు అంతేకాదు చనిపోయేముందు నేను చేసిన తప్పు నీముందు ఒప్పుకుని మరీ చచ్చిపోవాలనుకుంటున్నాను"

"ఊరుకోండి అశ్వనిబాబూ! ఇందులో తప్పేముంది? మీరు నాకు అన్నలాటివారు నా క్షేమాన్ని కోరి మీరు నా డైరీలను చదివేరు అదేమంత ఘోరమైన పాపమేమీ కాదు" అన్నాడు రవి

"సరే అయితే మరి శ్యామల సంగతి ఏమిటి? ఆమెను తీసుకురావూ? మీరిద్దరూ పార్వతీ పరమేశుల్లాగా పక్క పక్కన నిల్చుంటే చూసి తరించి కన్ను మూద్దామనుకుంటున్నాను శ్యామలను క్షమించు రవీ! నాకోసమయినా క్షమించు నిన్ను చూస్తుంటే నీ భార్య ఎంతటి ఉత్తమురాలో నాకు అర్థమవుతోంది నువ్వు కోరి చేసుకున్న స్త్రీ తప్పక ఉత్తమురాలే అయివుంటుంది ఔనా?"

"ఔను శ్యామల ఉత్తమురాలే! మేమిద్దరం ఒకరి నొకరు మనస్ఫూర్తిగా ప్రేమించి పెళ్లి చేసుకున్నాము కాని ఆమెకూ నాకూ మధ్య గల అంతస్తులను అడ్డుపెట్టుకుని లోకం మమ్మల్ని సుఖంగా బ్రతకనీయలేదు ఆమె లెక్చెరర్‌గా పని చేస్తోంది నాకు ఉన్న గుమాస్తా ఉద్యోగం కాస్తా ఊడిపోయింది ఆమెకు నామీద ఎంత ప్రేమ ఉన్నా లోకులనే మాటలకు తట్టుకోలేక ఉద్యోగం లేకుండా యింట్లో కూర్చున్న నన్ను నిరసించి మాట్లాడింది అసలే ఉద్యోగం దొరకలేదన్న చిరాకులో ఉన్న నేను కూడా రెచ్చిపోయేను ఇంట్లోనుండి వచ్చేసేను అంతటి ప్రేమానురాగాలనుకూడా కాదని మేమిద్దరం విడిపోయింది డబ్బు లేకపోవటం వల్లనే! అందుకే ఆ డబ్బు సంపాదించేవరకు ఆమెకు నా ఆచూకీ తెలియబరచకూడదనుకున్నాను ఇంక రెండు, మూడు నెలలలో నేనే ఆమె వద్దకు వెళ్లాలనుకుంటున్నాను" అన్నాడు రవి

> *జరిగిన కథ 17* స్త్రీల కళాశాల లెక్చెరర్ శ్యామల, విద్యార్థినులతో నెహ్రూ జూలాజికల్ పార్కుకు వెళ్లివచ్చి, అక్కడ తనను ప్రమాదం నుంచి కాపాడిన వ్యక్తి బి ఎ తప్పిన పేద చిరుద్యోగని అతనిద్వారా తెలుసుకుంటుంది చంద్రను పెళ్లి చేసుకోవటానికి కూతురు శ్యామల నిరాకరించగా దిగులుతో ఆరోగ్యం చెడి మరణిస్తారు వెంకటేశ్వరరావుగారు చంద్ర హెచ్చరిక లెక్కచేయక రవినే వివాహం చేసుకుంటుంది శ్యామల అయిష్టంగా బి ఏ పరీక్షకు కట్టి తప్పుతాడు రవి వుద్యోగం పోయి మానసికంగా దిగజారిపోయిన రవి – శ్యామల తొందరపాటు తనంవల్ల ఇల్లు విడిచి వెళ్లిపోతాడు తన తొందరపాటుకు పశ్చాత్తాప పడ్డ శ్యామల రవి కుటుంబాన్ని ఆదరిస్తుంది మద్రాసు బయల్దేరిన రవికి రైల్లో పరిచయమయిన సినీ రచయిత అశ్వనిబాబు ఆశ్రయం లభిస్తుంది ఆడబిడ్డ లక్ష్మి ప్రేమించిన రాజు కపట ప్రవర్తనను ఆమెకు తెలియచేసిన శ్యామల వర్ణాంతర వివాహం చేసుకున్న మరది రఘు రాధలను ఆదరిస్తుంది తన ప్రవర్తనకు పశ్చాత్తాపపడ్డ చంద్ర శ్యామల పరిస్థితికి జాలిపడతాడు సినీ రచయితగా వృద్ధిలోకి వస్తాడు రవి కాన్సర్‌తో బాధపడుతున్న అశ్వని రవికి తను గత జీవితంలో ప్రేమించిన వివాహిత స్త్రీ మరణం గురించి చెప్తాడు

"పోనీలే రవీ! ఎన్ని మాటలనుకున్నా నీ కర్తవ్యాన్ని నువ్వు గుర్తించేవు చాలు కాని యింకా రెండు, మూడు నెలలవరకు నా కోసం మృత్యువు ఆగదుకదా! అందుకే వెంటనే నువ్వు వెళ్లి ఆమెను తీసుకురా మీరు కలసి ఉండటం చూసి అప్పుడు నిశ్చింతగా వెళ్లిపోతాను" అన్నాడు అశ్వని

"ఇప్పుడు మిమ్మల్ని వదిలి ఎక్కడకు వెళ్తాను? ఎట్టి పరిస్థితులలోనూ మిమ్మల్ని వదిలి వెళ్లను నేను ఇప్పుడే శ్యామలకు వివరాలన్నిటితో ఒక ఉత్తరం వ్రాస్తాను నా ఉత్తరం చూసుకుని ఆమె తప్పక వస్తుంది" అన్నాడు రవి

"సరే! నీ యిష్టం" అంటూ కళ్లు మూసుకున్నాడు అశ్వని ఇంతలో ఎవరో వచ్చేరని చెప్పేడు నౌకరు

రవి లోపలికి రమ్మన్నాడు

ఒక పేపరు తాలూకువాళ్లు అశ్వనికి జబ్బు చేసిందని తెలిసి క్షేమ సమాచారా లడగటానికి వచ్చేరు అతనిని ఆ మాటా యీ మాటా అడిగి మాట్లాడుతున్నప్పుడు నాలుగైదు ఫొటోలు తీసుకుని వెళ్లేరు

రాత్రి అశ్వని నిద్రపోయిన తరువాత ఒక గంటసేపు కూర్చుని రవి శ్యామలకు ఉత్తరం వ్రాసేడు ఆ ఉత్తరం వ్రాస్తున్నంతసేపూ రవి మనసు రకరకాల అనుభూతులతో నిండిపోయింది

తమ వివాహమైన తరువాత శ్యామలకు ఉత్తరం వ్రాయటం యిది రెండవసారి

మొదటి ఉత్తరం తమ యిద్దరినీ విడదీసింది రెండవ ఉత్తరం తమని తిరిగి కలపబోతోంది! చిత్రంగా నవ్వుకున్నాడు రవి

మర్నాడు ఉదయమే ఆ ఉత్తరాన్ని స్వయంగా పోస్టు చేసేడు రవి

అతని గుండెలో ఏదో ఆరాటం ఆనందంతో పాటు ఏదో సంకోచం

ఏడు సంవత్సరాల తరువాత శ్యామల ఎలా ఉంటుంది? తనకి పాపో, బాబో పుట్టి ఉంటారు కదా పేరేమిటో, ఎవరి పోలికో!

ఆ రోజల్లా శ్యామలను గురించిన ఆలోచనలతోనే గడిపేడు రవి

అర్ధరాత్రి మంచి నిద్రలో ఉండగా రవి గది తలుపు నెవరో గబగబ బాదుతున్నట్లయి లేచి కూర్చున్నాడు

తలుపు తెరవగానే హోటలు కుర్రాడు "మీకోసం హైద్రాబాద్ నుండి ఎవరో వచ్చేరండీ!" అంటూ పక్కకు తప్పుకున్నాడు

ఎదురుగా ఏడేళ్ల బాబు చెయ్యి పట్టుకుని శ్యామల నిలబడి వుంది

కలా నిజమా అనుకుంటూ కళ్లు నులుము కుని మరల చూసేడు

సందేహంలేదు శ్యామలే !

ఎంత మారిపోయింది శ్యామల ! ఆ అంద మంతా ఏమయింది ? నల్లగా వడిలిపోయిన ముఖంతో, దైన్యం ఉట్టిపడే కళ్లతో చిక్కి శల్యమై పోయి వుంది

"శ్యామలా !" అంటూ గుండెను చీల్చు కుంటూ వచ్చింది ఆర్తనాదం

"రవీ !" అంటూ మరుక్షణంలోనే అతని చేతులలో వాలిపోయింది శ్యామల

"రవీ ! ఇక్కడ వుండి యిన్ని సంవత్సరాలుగా నాకు దూరంగా వున్నావన్నమాట ! ఇప్పటికైనా నన్ను క్షమించి యింటికిరా రవీ ! నేను పాపిష్టి దానినే ! కాని నా తప్పులకు నువ్వు నన్ను తిట్టు కొట్టు లేదా నీ చేతులతోనే నన్ను చంపెయ్ కాని యీ వియోగాన్ని మాత్రం నేను భరించలేను రవీ ! నీ బాబు చూడు "నాన్న యేడీ ? నాన్న యేడీ ?" అని వీడు యిన్ని సంవత్సరాలుగా అడుగు తుంటే ఏం సమాధానం చెప్పాలో తెలియక సతమత మవుతున్నాను వీడికి తండ్రిలేని పిల్లడన్న అపవాదు రానీయకు రవీ ! నాకోసం కాకపోయినా కనీసం వీడికోసమైనా నా తప్పులను క్షమించి యింటికిరా రవీ !" అంటూ వెర్రిగా ఏడవటం మొదలెట్టింది శ్యామల

"ఊరుకో శ్యామలా ! ఏడవకు కలుసు కున్నాం కదా ఇంక ఏడవవద్దు" అన్నాడు రవి ఆమె తల నిమురుతూ

"రవీ ! నాలో అహంకారం వున్నమాట నిజమే ! కాని ఆ అహంకారం వెనుక వున్న అను రాగాన్ని అర్థంచేసుకోలేక యిల్లు వదిలి వచ్చేసేవు ఆ అనురాగాన్ని గుర్తించినట్లయితే మనకీ దుస్థితి పట్టేదే కాదుకదా పోనీలే కనీసం ఉత్తరంగా నైనా నాకు బుద్ధిచెప్పేవు నా అహంకారాన్ని తుత్తునియలు చేసేవు" అన్నది కళ్లు తుడుచు కుంటూ శ్యామల

"నాలోమాత్రం తక్కువ అహం ఉన్నదా శ్యామలా ? నిన్ను ఎంత ప్రేమిస్తున్నా అహంకారాన్ని చంపుకోలేకనేకదా ఆ రోజు నీమీద చెయ్యి చేసు కున్నాను నీ మాటలకు రోషం తెచ్చుకుని యింట్లో నుండి వచ్చేసేను, కాని ఎంతకూ మనిద్దరం ఎవరికి వారు అహంకారంతో ఒకరి నొకరు బాధ పెట్టుకుని దూరమైనాము కాని మన యీ ఎడపాటు మనకు పుట్టబోయే సంతానం మీద ఎలాటి ప్రభావాన్ని చూపుతుందో ఆలోచించలేకపోయినాం అనవసరంగా మన అజ్ఞానంవల్ల యీ పసిమనసును బాధపెట్టేం మనం ఇకనుండి మనకోసం మాత్రమే కాదు మన బాబుకోసం కూడా బ్రతకాలి" అంటూ బాబును దగ్గరకు తీసుకున్నాడు

"బాబూ ! మీ నాన్నగారు యీయనే !" అంటూ సంతోషంగా బాబుతో చెప్పింది శ్యామల

బాబు కొంత భయంగా, కొంత సంతోషంగా, కొంత సంకోచంగా తండ్రి కౌగిలిలో ఒదిగిపోయేడు

"నా ఉత్తరం అప్పుడే అందిందా ?" అనడి గేడు రవి

"ఉత్తరమా ? నాకేమీ అందలేదే" అన్నది శ్యామల

"మరి ఎలా వచ్చేవు యిక్కడికి ? నా అడ్రెసు ఎవరు చెప్పేరు ?"

ఇవ్వాళ ఉదయం మీ ఫొటో అశ్వనిగారితో సహా పేపర్లలో పడింది అశ్వనిగారికి చాలా జబ్బుగా ఉన్నట్లు ఆయన యీ హోటల్లో ఉంటున్నట్లు, ఆయనకు మీరు సేవలు చేస్తున్నట్లు మీ యిద్ద రిని గురించిన వివరాలతో వార్తలు ఫొటోతోసహా అచ్చయినయ్ సినీ రచయిత అనగానే మీరేనని ఊహించుకున్నాను ఫొటోలో మీ పోలికలు స్పష్టంగా లేకపోయినా కొంతవరకు పోల్చుకున్నాను తప్పకుండా 'కవిత' పేరుతో చెలామణి అవుతున్న 'రవి' మీరే అయివుంటారన్న నమ్మకంతో అప్పటి కప్పుడు టాక్సీ మాట్లాడుకుని బయలుదేరి వచ్చేను నా నమ్మకం వమ్ముకాలేదు" అన్నది శ్యామల కళ్ల నీళ్లతో

తరువాత రవి తమ వాళ్లందరి సంగతులూ అడిగి తెలుసుకున్నాడు తల్లి మరణం, రఘు ఐయ్యేఎస్ అవటం, అతని వివాహం, రాము ఉద్యోగం, లక్ష్మి ఎమ్మెస్సీ ప్యాసయి లెక్చెరర్‌గా పని చేస్తూండటం — అన్నీ చెప్పింది

"నామీద కోపం వచ్చి యిల్లు వదిలిపోయేరు కదా మరి మీవాళ్లందరినీ ఎవరు చూస్తారను కున్నారు ?" అనడిగింది శ్యామల

"నువ్వు చూస్తావని నాకు తెలుసు శ్యామలా ! నీ దెంతటి పెద్ద మనసో నాకు బాగా తెలుసు తాత్కాలికంగా ఆవేశానికి లొంగిపోయినా నీలోని మానవత్వపు విలువలు నాకు బాగా తెలుసు ముఖ్యంగా నేను లేని సమయంలో మావాళ్లని బాగా చూసుకుంటావన్న నమ్మకం నాకుంది అందుకే అంత ధైర్యంగా వాళ్లకి నా ఆచూకీని తెలియనియ్య లేదు ఏదో నా స్వశక్తికి అదృష్టం తోడవటంవల్ల కొంత ఆస్తిని సంపాదించేను ఇప్పటికైనా నీ అంత స్తుకు సరిపోతానో లేనో నేను"

"ఇంకా ఎందుకలా దెప్పుతావు రవీ? తనకంటె తక్కువ స్థాయిలో ఉన్న భర్తని గౌరవించలేని అతి మామూలు స్త్రీలా నేను మూర్ఖంగా ప్రవర్తించిన మాట నిజమే! కాని ఈ యేడేళ్ల వియోగంలో నీమీద నా కెంతటి ప్రేమ ఉందో నాకే తెలిసివచ్చింది

భార్యాభర్తల మధ్య పరస్పరానురాగం, గౌరవం ఉన్న నాడు అంతస్తులు వారి నెన్నడూ దూరం చెయ్య లేవు నా అహంకారానికి కారణం నా ఉద్యోగపు హోదాయేనని నువ్వు యిప్పుడుకూడా భావిస్తున్న ట్లయితే రేపే నేను ఉద్యోగానికి రాజీనామా యిస్తాను ఇంట్లో ఉండి బాబును చూసుకుంటూ, మీ సేవలు చేస్తూ"

"మరీ అంతలేసి డైలాగులు మాట్లాడకు అసలే సినిమాలకోసం డైలాగులు వ్రాసి వ్రాసీ బోరుకొట్టిపోయింది నీకు నామీద గల గౌరవాన్ని చూపటానికి నీ ఉద్యోగం మానుకోనక్కర్లేదు నీ వ్యక్తిత్వాన్ని చంపుకోనక్కర్లేదు కాని ఒక్క మనవి మళ్లీ బియ్యే పుస్తకాలు తెచ్చి ఆ పాఠాలన్నీ చదవమని నా ప్రాణం తీయకు నీకు పుణ్య ముంటుంది" హాస్యధోరణిలో అన్నాడు రవి

"పుస్తకాల్లో కనిపించేకన్న ఎక్కువ పాఠాలనే మీరు జీవితంలో చదివేరు నాచేత చదివించేరు ఈ జన్మకీ జ్ఞానం చాలులెండి" తిప్పికొట్టింది శ్యామల

రవి అశ్వని సంగతులన్నీ చెప్పేడు



అతని కథ వింటూనే శ్యామల మనసు కరిగి పోయింది

తెల్లవారగానే శుభ్రంగా స్నానంచేసి జరీచీర కట్టుకుని, నుదుట ఎర్రని కుంకుమ పెట్టుకుని మందులు, పాలు తీసుకుని అశ్విని మంచం దగ్గరకు వచ్చింది శ్యామల

ఆమెవెనుకనే బాబుచెయ్యి పట్టుకు వచ్చేడు రవి

అశ్విని వాళ్ల ముగ్గురినీ మార్చి మార్చి మాసేడు అతని ముఖంలో సంతోషం, తృప్తి విరిసినయ్

"అమ్మా! శ్యామలా! వచ్చేవా అమ్మా? రవినింక ఎన్నడూ వదిలిపెట్టి వెళ్లకమ్మా రవి ఈ ఏడు సంవత్సరాలూ తల్లిలేని పిల్లవాడిలా ఎలా తల్లడిల్లిపోయేడో తెలుసా? చూడు రవీ శ్యామల అచ్చు నే నూహించుకున్నట్లే వున్నది నిజంగా నువ్వు చాలా అదృష్టవంతుడివి ఇంతటి ఉత్తము రాలిని వదిలిరావటానికి నీకు మనసెలా ఒప్పిం దయ్యా ఔనులే అదీ ఒకందుకు మంచిదే అయింది నువ్వు యిల్లు వదలి రాకపోతే నాకు నీవంటి తమ్ముడు దొరికేవాడు కాదుకదా సరే జరిగిందేదో జరిగిపోయింది ఇప్పటికైనా కుదురుగా యింటిపట్టున వుండు శ్యామలను ఒక్క క్షణం కూడా వదిలిపెట్టకు పాపం! శ్యామల చూడు ఎంత నీరసంగా వుందో! ఈ యేడేళ్లూ నీకోసం ఎంతగా దిగులు పెట్టుకుందో! ఆడదాని కళ్లలో కన్నీళ్లు తిరగటం ఏ మగవాడికీ శుభంకాదు రవీ! యివన్నీ యిప్పుడే ఎందుకు చెప్తున్నానంటే – మళ్లీ ఏ క్షణంలో నా ప్రాణం గుటుక్కుమంటుందోనని"

"ఊరుకోండి మీకు తప్పకుండా నయమవు తుంది మీరు బ్రతుకుతారు" అంది శ్యామల రుద్ధకంఠంతో

"నాకూ బ్రతకాలనేవుంది అమ్మా! కాని లాభంలేదు ఆశకు కూడా హద్దనేది వుండాలి నా చేజేతులా నేనే నా ఆరోగ్యాన్ని పాడుచేసుకున్నాను మృత్యుదేవతను ఆహ్వానించేను తీరా ఆమె సమీ పానికి వచ్చి చేతులు చాచిన తరువాత వద్దంటే

అహం – అనురాగం

వెళ్లిపోతుందా? ముచ్చటగావున్న మీ దంపతులను, ముద్దులొలికే యీ బాబునూ చూస్తూ నాకు యింకా కొన్నిరోజులపాటైనా బ్రతకాలనే వుంది కాని ఏం చెప్పగలం? ఆఁ బాబూ! యిటు రామ్మా!" అంటూ బాబును దగ్గరకు పిలిచేడు

బాబు బుగ్గ నిమురుతూ "నీ పేరేమిటి బాబూ?" అని ప్రేమగా అడిగేడు

"నా పేరు బాబు" అన్నాడు.

"ఇంకా బాబుకి పేరు పెట్టలేదండీ వాళ్ల నాన్న కిష్టమైన పేరు పెట్టుకుంటారని వూరు కున్నాను" అన్నది శ్యామల

"బాబు పేరు యీ రోజునుండి అశ్విని" అన్నాడు రవి

అలా అంటుంటే అతని కంఠం కృతజ్ఞతతో, భక్తిశ్రద్ధలతో కంపించింది

అశ్వినికి, శ్యామలకి యిద్దరికీ కళ్లనీళ్లు తిరిగినయ్

"అశ్విని! భలేగావుంది నా పేరు ఈ రోజు నుండి నన్ను అందరూ అశ్వినీ అనే పిలవండి" అన్నాడు సంతోషంగా బాబు

"ఎందుకు రవీ బాబుకా పేరు పెట్టేవు? నావంటి నిర్భాగ్యుడవ్వాలనా యేమిటి నీ కోరిక?" అన్నాడు అశ్విని

"కాదు బాబు మీ అంత గొప్ప రచయిత అవాలని" అన్నది శ్యామల

"మీ అంత మంచి మనిషిగా తయారవాలని" అన్నాడు రవి

"చాలు రవీ చాలు ఈ ఆఖరి క్షణాలలో నాకూ యీమాత్రం తృప్తి చాలు" అన్నాడు అశ్విని

మర్నాడు సాయం సంధ్యవేళ అశ్విని ప్రాణాలు అనంత వాయువులలో లీనమైపోయినయ్

రవికి సినిమా వ్యాపకం ఉండటంవల్ల మద్రాసులోనే స్థిరపడటానికి నిశ్చయించుకున్నాడు రాముని, లక్ష్మిని మద్రాసు వచ్చెయ్యమని ఉత్తరాలు వ్రాసేడు రఘుకి కూడా తమ సంగతులను తెలియ బరుస్తూ ఉత్తరం వ్రాసేడు

అశ్విని చనిపోయిన వారం రోజుల తరువాత హోటలులోని సామానంతా సర్దుకుని కొత్తగా కొన్న యింట్లోకి వెళ్లబోతుంటే రవికి అశ్విని సూటుకేసు కనపడింది దానిని చూడగానే అశ్విని చెప్పిన మాటలు జ్ఞప్తికి వచ్చి గబగబ తాళం తెరచేడు అందులో ఉన్న ఉత్తరంలో యిలా ఉంది

"రవీ! నేను చనిపోయేక యీ ఉత్తరంతో పాటు ఉన్న వీలూనామాను భద్రపరచుకో ఒకసారి నీ డైరీలు చదివేను నీ భార్య నుండి మాట పట్టింపువల్ల నువ్వు విడిపోయినట్లు గ్రహించేను నేను చనిపోయేలోపల మీ దంపతులు తిరిగి కలుసు కోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నాను ఒకవేళ అది సాధ్యం కాకపోతే నా మరణం తరువాతనైనా నా కోరికను నెరవేరుస్తావని భావిస్తాను నువ్వు యిల్లు వదలే సమయానికి నీ భార్య గర్భవతి అని నీ డైరీల ద్వారా తెలుసుకున్నాను నా పేర ప్రతి నెలా కొంత డబ్బును బ్యాంకులో వేస్తున్నావు కదా ఆ డబ్బు నా వెంట రాదు నాకు నా అన్నవాళ్లు ఎవ్వరూ లేరు అందుకే ఆ డబ్బంతా నీ ప్రథమ సంతానానికి చెందాలని వీలునామాలో వ్రాసేను నువ్వు ఎంతో అభిమానం గల మనిషివి ఇలాటి విషయాలు నీకు నచ్చవని నాకు తెలుసు కాని అంత కంటె ఆ డబ్బును ఎలా సద్వినియోగపరచాలో నాకు తెలియటంలేదు ఆ డబ్బును నువ్వు స్వీకరించి నీ సంతానానికి అందజేసినట్లయితే నా ఆత్మకి శాంతి కలుగుతుంది చివరి దశలో నాకోసం కన్నీరు కార్చి నిస్వార్థంగా నాకు సేవలు చేసిన వ్యక్తికి యీమాత్రం సహాయం చెయ్యటంలో నేనేమీ తెలివి తక్కువగా ప్రవర్తించలేదనుకుంటాను ఇట్లు,

జన్మ జన్మలకీ నీ స్నేహాన్ని కోరే

అశ్విని

రెండు వెచ్చని కన్నీటి బొట్లు ఆ ఉత్తరం మీద పడి అందులోని అక్షరాలను చెరిపివేసినయ్

[అయిపోయింది]

కాన్ఫరెన్సుల తిరునాళ్ల కథలు

(20వ పేజీ తరువాయి)

"డాక్టర్ గాలం ప్రవర్తన విషయం" గుర్తు చేసాడు గోపన్న

"ఒరే అల్లుడూ! ఓమాటంటాను, కోపం తెచ్చుకోమాకు ఇందులో అంతా నీతప్పేరా!" అన్నాడు సిద్దయ్య ఉపోద్ఘాతంగా

"నాతప్పా! ఎల్లా?" అని ఆశ్చర్యంగా అడిగాడు గోపన్న

"నీతప్పే, నీ కాయితాల మీద గాలంపేరు కొట్టేసావంటగా పైగా అవి కాన్ఫరెంచుకి నువ్వే డైరేట్టుగా పంపావంటగా!"

"కాయితమా! ఓ అదా నా పేపర్ మీద గాలంపేరు రాస్తేకదా కొట్టేయడానికి" అన్నాడు నవ్వుతూ గోపన్న

"గోపన్నా! నీ పెళ్లికి మీ నాన్న శుభలేఖ విషయంలో ఏం చేసాడురా?"

"ఏం చేసాడు!"

"మీ పెద్దనాన్న పేరుమీద అచ్చేయించాడు అంతేకాని తన పేరుమీద అచ్చేయించుకోలేదు అవునా?"

"ఆయన నాకు స్వయానా పెద్దనాన్న ఆయన మా కుటుంబానికి పెద్ద దానికి దీనికి సంబంధంలేదు నాకు గాలంగారేమన్నా పెద్ద నాన్నవుతారా? ఆయన నా పరిశోధనలో ఏం పాటు పడ్డాడని ఆయన పేరు పెట్టాలి?"

"మీ పెద్దనాన్న నీ పెళ్లికేం పాటు పడ్డాడు? ఏదో పెద్దాయన బతికున్నాడన్న గౌరవం కొద్దీ మీ నాన్న అల్లా అచ్చేయించాడు అవునా?"

"అవును"

"ఆయన మీ శుభం కోరేవాడని ఆయన పేరుండటం మీకు గౌరవం, శుభం అని పేరేసారు అవునా?"

"అవును"

"ఇంకా నీకు దానికీ దీనికి సంబంధం కనబడ్డం లేదా?"

"లేదు"

"నువ్వేం సైంటిఫిక్కోడివి? ఈమాత్రం తెలియనోడివి! ఆయన మీ యింటికి పెద్దయితే ఈయన మీ ఆఫీసుకి పెద్ద ఆయన పేరెడితే ఎల్లా శుభం జరుగుతుందో ఈయన పేరెట్టినా అంతే ఈయనకి మాత్రం నిన్నాశీర్వదించాలని వుండదూ! నువ్వవకాశం యివ్వకపోతే ఎట్లా?"

"అదికాదు మామయ్యా!"

"నువ్వూరుకో ఇంకేం జెప్పకు నువ్వు జేసింది తప్పుని తప్పు ఆయన పేరెట్టకపోడం నువ్వు చేసిన మొదటి తప్పు ఆయనంతట ఆయనే పెట్టుకునే అవకాశం లేకుండా నువ్వు కాయితాలు డైరేట్టుగా పంపడం రెండో తప్పు ఈ తప్పుల్జేసి పైగా నువ్వాయన్తో పోట్లాడ్తావా? మా గాందీ అంత పెద్దోడెల్లా అయ్యాడో తెల్సా! చేసిన తప్పు లొప్పుకోవడంవల్ల అట్టాంటి గాందీగారి దార్లో నడిచే సిద్దయ్య అల్లుడైన పన్జేసాడంటే నాకెంత నామర్దా కాయితాలు డైరేట్టుగా పంపినోడివి శాంక్షన్‌కి ఎందుకని నువ్వే అర్జీ పెట్టుకోలా? నాకు తెలవక అడుగుతాను" అంటూ సిద్దయ్య గోపన్నని దులిపేసాడు (ఇంకా వుంది)


ఆత్మాభిమానంతో నిలబడి పోరాడి చితికిపోయిన తనకుటుంబాన్ని పూర్వపు ఉన్నతికి చేర్చిన అతివ కథ.
రవి ఆర్ట్స్ థియేటర్స్
భాగస్తులు
దర్శకత్వం:
ఎ. భీమ్‌సింగ్
నిర్మాతలు:
సి. హెచ్. రాఘవరావు
కె. బసవయ్య
నవయుగ
VEEKAY

మే నెల. గాలి స్థంభించి వుక్కతో మనిషిని వుక్కిరి బిక్కిరి చేసింది గత సంవత్సరం. కాని యిప్పుడు దుర్మార్గుడు అకస్మాత్తుగ మంచివాడై పోయినట్లు పగలంతా ఎండ పండు మిరపకాయలా కాసినా రాత్రిళ్ళు చల్లదనాన్ని ఎక్కడినుంచో తస్కరించి తెస్తున్నట్లు పిల్లగాలులు మెల్లమెల్లగా వీచసాగాయి

నాలుగు చెఱలా వ్యాపించిన మర్రిచెట్టు నీడలో భిక్షువులు — పాంథులు రేపటి రోజు చింతలేనట్లు నిర్భయంగ గాఢనిద్రలో మునిగి పోయారు గాలి + వాన — ఎండ — గాడ్పులు వచ్చినా భీతిచెందనట్లు, సిమెంటు మిద్దెల్లో కాపురమున్నట్లు పక్షులు సేదతీరాయి

రాత్రి ఆ చల్లటి వేళలో 'పునీత' కళు

పెద్ద కథ


విప్పింది వేగుచుక్క కళ్లల్లో పొడుచుకున్నట్లయింది వేసవిలో మబ్బులు లేని ఆకాశం అతినీలంగ — నీలాల దుప్పటిపై ముత్యాలు కుమ్మరించినట్లు చిన్నవి — పెద్దవి — మరీ పెద్ద నక్షత్రాలు మిణుక్ మిణుక్‌మంటూ దేవుని నీడలోవున్న దేవతల్లా నవ్వుతున్నట్లున్నాయి గాఢంగా నిట్టూర్చి ప్రక్కకు ఒత్తిగిల్లింది ఆ ప్రక్క మరోమంచంపై 'అతను' పడుకున్నాడు నేరుగా గుండెలమీద చేతు లుంచుకొని పీలుస్తున్న ఆ గాలి మత్తు కలిగిస్తున్నట్లు మత్తుగా గాఢనిద్రలో

మనిషి నీడ

చిట్టారెడ్డి సూర్యకుమారి




ఆమె సున్నితమైంది...
ఆమె అర్థంకానిది...
ఆమె మృదువైంది, దృఢమైంది,
సౌందర్యం సంతరించుకున్నది...
అందుకే ఆమె పరిపూర్ణ స్త్రీ...
పట్టువంటి టాల్క్... అనురాగపూరితమైనది. మిమ్మల్ని
అలరించేందుకే ... సరిక్రొత్త సువాసనలతో మిమ్మల్ని
రంజింపచేసేది... క్షణక్షణం మీలో అపూర్వానుభూతిని
కల్గించేందుకు ప్రత్యేకంగా రూపొందించబడింది. అదే మీ
వీయిల్ ఆఫ్ లౌ... హేలో మాత్రమే సమర్పించగలిగేది.
హేలో
వీయిల్ ఆఫ్ లౌ టాల్క్
NEW
Halo
VEIL OF LOVE
TALC
ప్రత్యేకమైన
రూ 1.50 తగ్గింపు
అవకాశం
మా ప్రతి ఎకానమీ సైజ్
ప్యాక్ ఖరీదులో



ధర్మపథం

బులుసు వెంకట రమణయ్య

ముముక్షువు ఏమి చేయాలి ?

మోక్షాన్నికోరేవారు ఒక్కచోట కూర్చుంటే అది ఎంత మాత్రం లభ్యం కాదు దానికి కావలసిన వాటినిగురించి తెలుసుకుని, తత్సాధనకోసం ప్రయత్నించవలసి ఉంటుంది

దేనిని సాధించడానికయినా శరీరం మొదటి సాధనం దాన్ని భద్రంగా కాపాడుకోడానికి ఆహారం ఎంతో అవసరం ఆ ఆహారాన్ని సంపాదించడానికి ఏదయినా పని చెయ్యాలి ఆ పని దోషరహితంగా మాత్రం ఉండాలి ముముక్షువు యెప్పుడున్నా చెడ్డ పనులకు చాలా దూరంగానే ఉండాలి

ఇట్టి ఆహారంవల్ల ప్రాణాలను రక్షించుకొనడం సాధ్యమవుతుంది

ప్రాణాలను ఎందుకు రక్షించుకోవాలి ? అనే ప్రశ్నకే అవకాశం ఉండదు ప్రాణాలను కాపాడుకుంటూ ఉన్నప్పుడే తత్త్వాన్నిగురించి ఆలోచించడం సాధ్యమవుతుంది

అయితే- ఈ తత్త్వ జిజ్ఞాస ఎందుకు ? అనే సందేహం కొందరికి కలుగక మానదు తత్త్వాన్ని తెలుసుకుంటే- ఆత్మ స్వరూపం తెలుస్తుంది దానివల్ల దుఃఖమూలమైన జన్మపరంపర నశిస్తుంది ఆ తత్త్వావగతి వల్ల మరి యెట్టి దుఃఖమున్నా కలగనే కలగదు

ఈవిషయాన్ని ఈశ్లోకం వివరిస్తున్నది—

'ఆత్రాహారార్థం కర్మ కుర్యాదనింద్యం
కుర్యాదాహారం ప్రాణ సంధారణార్థమ్,
ప్రాణాః సంధార్యాస్తత్త్వ జిజ్ఞాసనార్థం
తత్త్వం జిజ్ఞాస్యం యేన భూయో న దుఃఖమ్'

ఈ ప్రపంచంలో మోక్షాన్ని కోరేవాడు మొదట ఆహారం సంపాదించడానికి నిర్దుష్టమైన కర్మను — అంటే జీవనానికి ఉపయోగించే మంచి పనిని చేపట్టాలి తన ప్రాణాన్ని రక్షించుకోడానికి ఆ ఆహారాన్ని స్వీకరించాలి తత్త్వాన్ని తెలుసుకొనుటకై తన ప్రాణాలను కాపాడుకోవాలి ఆ తత్త్వాన్ని చక్కగా అర్థం చేసుకుంటే ఇక దుఃఖమనేది ఉండదు— అంటే తత్త్వాన్ని గ్రహించినవాడు ఎట్టి దుఃఖానికీ లోనుకాకుండానే ఉండగలడు

మానవ జన్మ ఎత్తినందుకు తగిన ప్రయోజనం ఆత్మతత్త్వాన్ని అవగాహన చేసుకోవడమే అని గ్రహించవలసి ఉన్నది

వున్నాడు ఆ సురి వెలుతురులో నుదురు — ముక్కు అందంగ కనుపిస్తున్నాయి అతని పొడుగుకు మంచం చాలనట్లు కురుచగవుంది, అతని అందం కాని, భారీతనం కాని ఆమె మనస్సును తాకలేదు అతను తన భర్త అన్న తలంపే పునీత హృదయాన్ని కృంగజేస్తున్నది దీర్ఘంగ వెలువడిన నిట్టూర్పుతో భారం వదిలినట్లుగా కళ్ళు మూసుకుంది

దేవుని నీడలోవున్న సూర్య చంద్రులు — నక్షత్రాలు శూన్యంలో ఏ ఆధారంలేక వ్రేలాగుతున్నా గతులు తప్పక నిర్భయంగ తమ కాలాన్ని కర్తవ్యాన్ని జరుపుతున్నాయి, భూమి వున్నంతవరకు అవి వుంటాయి పక్షులకున్నంత నిర్భయత తనకు ఈ మనిషి నీడలో వుందా ?

తూర్పు తెల్లబడింది వేగుచుక్క కనుమరుగైంది శివుని మూడో నేత్రంలా సూర్యుడు ఎర్రముద్దగా నిల్చున్నాడు

''ఇండియా ఆటంబాంబును ప్రేల్చింది'' బ్రష్ నోట్లో పెట్టుకొని పేపరు రెండు చేతుల్తో పట్టుకొని గబగబ వంటగదిలోకి

మనిషి నీడ

వచ్చాడు అతను అపూర్వమైన వార్త విన్నట్లు పాలు పొంగిపోతున్నా అతనివైపుకి తిరిగింది పునీత ఉద్వేగంతో అతని ముఖం కందిపోయింది భర్త ముఖం చూడగానే అతనే ఆటంబాంబై తన జీవితాన్ని పేల్చేసాడన్నట్లుగ నిల్చుండిపోయింది

''అమ్మో! అమ్మో! .. ఆడది'' ఆ స్వరంలో మెచ్చుకోలు వీధివాకిట్లోకి వెళ్ళిపోయాడు.

కాఫీగ్లాసు పట్టుకొని హాలులోకి వచ్చింది అతను బయట వీధిలో యింకా యిరుగు పొరుగువారితో రాజకీయాలు చర్చిస్తున్నాడు అందరిలో అతని కంఠస్వరం మంద్రస్వరాన విసుగు లేకుండా వినబడుతూ వుంది కాఫీ గ్లాసు పట్టుకొని వెనక్కి వెళ్ళిపోయి గిన్నెలో పోసి మూతపెట్టి కుంపటి ప్రక్కన వుంచింది ఇడ్లీ పాత్రక్రింద బొగ్గు కణికలు ఎర్రగ మిర్రి మిరి తనవైపు చూస్తున్నట్లనిపించింది అంచేతికి చెంపనానించి వాటివైపు చూస్తుంటే—

చూస్తుంటే ఏగానే మనస్సు గతంలోకి వెళ్ళింది.

* * *


కాలేజీ ఆవరణనుంచి బయటికి వచ్చిన పునీత నీరెండలోనిల్చుని అతన్ని యధాలాపంగా చూసింది ఎరుగాలికి కదిలిన వెంట్రుకలను సరిచేస్తూ వంతెనపై నిల్చున్న అతని పెదాలు పలకరింపుగ చిన్నగ నవ్వాయి అతని గురించి ఆలోచిస్తూ ముందుకి సాగింది

ఒకటి కాదు రెండు సంవత్సరాలనుంచి అతను అలా నీడలా వెన్నంటి వున్నాడు కాని ఎందుకో తన మనస్సు ఆ వైపుకే మొగ్గటం లేదు ఇంటి గలాసిడ పొగిడే అందం - అణకువ అన కళ్ళకూ కనిపిస్తున్నా మనో నేత్రానికి మరేదో గోచరిస్తున్నట్లు తనను హెచ్చరిస్తున్నది ఆ కళ్ళులు తనకై ముక్కువను కురుపిస్తున్నా ఏదో మోసం దాగి వున్నట్లు, పరిచయానికంటే ముందొక్క అడుగుముందుకు వేయనంటున్నది హృదయం.

''పునీతా! కట్నం కానుకలు లేకుండా పెళ్ళాడటానికి ఒప్పుకొంటే ఏ పెళ్ళికొడుకైనా సంబంధాన్ని వదులుకోడు, అల్లాడు మంచి

టెలిరాడ్ ఆర్ టి 422

ఎంత చక్కని
టేబుల్ రేడియో అంటే అది పోర్టబుల్ అయితే
ఎంత బాగుండును అనిపింపజేస్తుంది...



దానిని మీతోపాటు తీసుకువెళ్ళేందుకు...
ఎక్కడికయినా సరే!

టెలిరాడ్ ఆర్ టి 422 ఎంతో చక్కని ఆకర్షణీయమైన రూపము గంది ఎసి మెయిన్లపై పనిచేసే 4 బ్యాండ్ల టేబుల్ రేడియో ఇది స్విచ్ వేయగానే పలకడం ప్రారంభించే ఈ రేడియో నిడుపైనది ఎత్తు తక్కువ గలది పొగపైనది, ట్రాన్సిస్టరైజ్ చేయబడినది సులభంగా ట్యూన్ చేసేందుకు వీలుగా టెలిరాడ్ ఆర్ టి 422 రేడియోకు పెద్ద డయల్ మరియు మీటర్ టైప్ ట్యూనింగ్ ఇండికేటర్ గలదు మీడియం, మరియు షార్ట్ వేవ్‌ల కొరకు బిల్ట్ ఇన్ ఏరియల్‌తో కూడినది


టెలిరాడ్ ఆర్ టి 422 ద్వారా మీ టేప్ రికార్డర్‌పై రికార్డ్ చేసుకోవచ్చు మీ రికార్డ్ ప్లేయర్‌ను పని చేయించుకోవచ్చు అంతేకాదు షార్ట్ వేవ్‌తో ఎంతో బాగా వినిపించేందుకుగాను ఎక్స్‌టెన్షన్ స్పీకర్ మరియు ఎక్స్‌టర్నల్ స్పీకర్‌తో కూడినది

Shilpi TL 5/74 tel

ఏ టెలిరాడ్ పరికరాన్ని కొన్నా మీకు లభించే లక్కీ కూపనుతో సింగపూర్ పోను రాను విమానటిక్కెట్టును లేదా వందలాది ఆకర్షణీయమైన బహుమతులు గెలుపొందవచ్చును నేడే మీ టెలిరాడ్ డీలరును సంప్రదించండి

ఆంధ్రప్రదేశ్ అసోసియేటెడ్ మార్కెటింగ్ ఏజన్సీస్, అమృతారావు షాపూర్‌బాగ్ 5-986/1, ఏ & బి. పాత్‌హోడ్, హైదరాబాద్-500001

ఈ అవకాశం కేరళ తమిళనాడ్, ఆంధ్రప్రదేశ్‌లలో మాత్రమే



వాడే ఏ దురలవాటు లేదు ఆఫీసు మేనేజరు మీ బాబాయికిచెప్పాడు''అంది యింటిగలావిడ.

''నీతా! బాగా ఆలోచించు అతను గ్రాడ్యుయేటు యు డి సి. ప్రమోషన్లు రాకపోవు ప్రయత్నిస్తే అంతకంటే మంచి ఉద్యోగం రాకపోదు ఇంతకంటే పెద్ద సంబంధాలు వచ్చినా కట్నం యివ్వాలి ఇచ్చే తాహతు వుందా! తల్లి తండ్రులు వున్నారా! మా అక్క డాక్టరైనా పాతికవేలు కట్నం యిస్తేగాని పెళ్లికాలేదు వచ్చిన ఈ సంబంధాన్ని చేసుకుంటావో యింకా ఏవో ఆశలు పెట్టుకొని వోల్డు మెయిడ్ అయిపోతావో ఆలోచించు'' అంటూ పోరుతూనే వుంది కోలెక్చరర్ సీతాలక్ష్మి

''నీతి! గోపాలంగారిని నీవు చేసుకోవా! చెప్పు నేను చేసుకుంటాను'' అంది ఒక స్నేహితురాలు

''మిస్ పునీతా! నీ అక్కగా, అమ్మగా సలహా యిస్తున్నా అతను నాతో మాట్లాడాడు .పెళ్లి చేసుకుంటానన్నాడు మీవాళ్లకి వ్రాయనా! ఎప్పటికైనా పెళ్లి చేసుకోవాల్సిందేగా! ముందు వచ్చిన సంబంధాల్ని కాదనుకుంటే తర్వాత వచ్చేవి యింతకంటే మంచివని గ్యారంటీ ఏముంది. నవ్వుతూ చూడకు ఏం! నన్స్‌లో కలిసిపోయే ఉద్దేశం వుందా! వుంటే మాతం మానుకో...'' అర్థోక్తిగా ఆగిపోయింది ప్రిన్సిపాల్ మిస్ ఏం జలీనా.

ఇంటికి చేరుకోగానే ఆలోచనలు కట్టిపెట్టి తనగదిలోకి వెళ్లిపోయింది.

మ ని షి నీ డ

పునీతకు తండ్రిలేరు యం ఏ. లో వుండగా తల్లిపోయింది అక్క, అన్నవున్నారు వారి వారి సంసారాలు చూసుకుంటూ ఎవ్వరి మీద ఆధారపడనవసరం లేకుండ వెంటనే ఉమన్స్ కాలేజీలో వుద్యోగం దొరికింది. కాలేజీకి దగ్గర్లో లక్ష్మీనరసమ్మ క్వార్టర్సులో గది అద్దెకు తీసుకుంది. చిన్న వసారా - హాలు- వెనుక మరో చిన్నగది అదే బాత్ రూము వంటగది ఇద్దరేసి వుండవచ్చు ఉద్యోగం చేసే అమ్మాయిల పై ఆనరరీ వార్డెన్‌గా ఆ యింటి గలామె అజమాయిషీ చేస్తుంది అమ్మాయిలు ఆ వార్డెనుకి కాస్త భయపడుతూనే వుంటారు ఎప్పటి విషయాలు అప్పుడు ప్రిన్స్‌పాల్‌కి చేరవేస్తుంటుందని. ప్రవేటు కాలేజీ కనుక ఎప్పుడైనా వుద్యోగం వూడిపోతుందని భయపడుతుంటారు

తలుపు తెరిచిన పునీతను చూసి సరోజ లోపలికి వచ్చి ''ఏం నీతా! తలుపులు బిగించుకొని లోన వున్నావు. వార్డెన్‌గారు పిలుస్తున్నారు'' నవ్వుతూ అంది.

''అక్కడ గోపాల్ వున్నాడా!'' అని అడగబోయి వూరుకుంది పునీత చెరిగిన తలను సరిచేసుకోకుండానే వెళ్లింది తల వంచుకొని వెళ్లిపోతున్న గోపాల్ కనుపించాడు

ఏ నెపంతో అతనిని తప్పించుకోగలదు. అతని ప్రేమ-నిరీక్షణ నిజమైతే ఈ అవకాశాన్ని కాలదన్నుకున్నట్లవుతుంది. మరి అతను నమ్మదగిన మనిషికాదు అంటుందే మనస్సు. తనను తాను ప్రశ్నించుకుంటూ వెళ్లింది.

హాలులో మంచంపై కూర్చున్న లక్ష్మీనరసమ్మ ''ఏమ్మా పునీతా మీ వాళ్లకి వ్రాశావా! ఏ సంగతి చెప్ప అబ్బాయి గోపాలంకి ట్రాన్సఫర్ వస్తుందట ..'' తలవంచుకొని కూర్చున్న పునీతను చూస్తూ'' చూడమ్మా! పునీతా! నీకు వుద్యోగం వుంది నీ బ్రతుకు నీవు బ్రతుక గలవు మరిద్దరిని పోషించ గలవు అవునా! నీకూ అన్న-అక్క వున్నారు. ఎంతమంది వున్నా ఎంత ఐశ్వర్యం వున్నా ఆడదానికి మగవాని నీడ అవసరం తల్లీ! భర్త నీడలో భార్య చల్లగా కాలం వెళ్ళబుచ్చాలి పసుపు కుంకుమలతో బ్రతకాలి చూస్తున్నావుగా ఆ కమల విమల


వాళ్లని తల నెరిసిపోయింది. పెళ్లయిందా! నీలాగే వాళ్లూ మొదట్లో పెళ్లి వద్దు అన్నారు ఇప్పుడు కావాలంటే అవుతుందా! పెద్దవాళ్ల మాట కాదనకు మీ వాళ్లకి వుత్తరాలు వ్రాయి .. వుత్తముడి మనసు నొప్పించకు ఆ అబ్బాయి మాటకి తల్లితండులు కాదనరంట ''అంది

పునీత ఆ రాత్రి అన్నకు, అక్కకు వుత్తరాలు వ్రాసింది తిరుగు టపాలో అన్న దగ్గర నుండి వుత్తరం వచ్చింది పని వత్తిడివల్ల రాలేకపోతున్నట్లు వ్రాసి ''పెళ్లికి తొందరేమి వచ్చింది. పెద్దవాళ్లు చూసి చేసేదాక ఆగాలి. నీ పెళ్లి బాధ్యత మా పైన వదులు'' అని వ్రాశాడు ఉత్తరం ఆఖరులో ''వంటిదానికి జబ్బు చేసింది మీ వదినకు నెలలు నిండాయి. జీతం రాగానే రెండువందలరూపాయలు పంపవలసింది'' అని వ్రాశాడు

పునీత భుజంపై నుండి ఆ వుత్తరాన్ని చదివిన విజ్జి ''నీకు పెళ్లవటం ముఖ్యంకాదు వాళ్ళకి నీ డబ్బు కావాలి నీతా! ఈ జన్మలో నీకు వాళ్ళు పెళ్లి చేస్తారంటే నేననమ్మను. నెలనెలా నీవు పంపుతున్న వంద వాళ్లకి నీ పెళ్లయినాకకూడ పంపుతావా...?''అంది.

'ఆలోచించ వలసిన విషయమే' అనుకుంటూ యింటికి వెళ్లింది. వరండాలో కూర్చున్న అక్క పునీతను చూసి లేచి ''చెల్లీ!'' అంటూ చేతుల్లోకి తీసుకొంది. ''ఆంటీ! ఆంటీ!'' అంటూ అక్క పిల్లలు పునీతకు వూపిరి ఆడనీయలేదు. తన వాళ్లని చూడగానే పునీతకు ఎక్కడలేని బలము, ధైర్యం వచ్చాయి. అక్క తెచ్చిన తినుబండా





గ్లాక్సో*
వారి నైసిల్
*[ట్రేడ్ మార్క్]

ఉదయము స్నానము తర్వాత శరీరముపై నైసిల్ చల్లుకోండి...



ప్రిక్‌లీహీట్ బాధ మీకు తెలియదు.

వైద్య పరిశీలన అనుసారం ఎక్కువ చెమట స్వేద గ్రంథులను మూసివేయటము వల్ల ప్రిక్‌లీహీట్ వస్తుంది దురద, బాధ కలుగుతుంది ఇది ఇలా వ్యాపిస్తూనే ఉంటుంది క్లోరోఫెనెసిన్ మరియు బోరిక్ పౌడర్ కల్గిన నైసిల్ మాత్రమే దీనిని అవగలదు ఇంకా ఇందులో మిశ్రితమైన జింకు ఆక్సైడ్ శరీరమునకు ఉపశాంతి మరియు రక్షణ ఇస్తుంది.

మా 'హాస్టల్'

పి వి యస్ మహేశ్వర్

నాంది

హాస్టల్లో బ్రతికేవారి బ్రతుకులు,
దూరపు కొండలపై నుండే గతుకులు,
ఆ మాటనడానికివిగో కారణాలు
ఇందు నిజాలు అక్షరాల పదహారణాలు,

ప్రస్తావన :

కష్టాలన్నీ చవిచూచే హాస్టలర్సం
ఒంటిగా బతకడంలో మాష్టర్సం
కాబోయే ఇంజనీర్లం
అవబోయే బలాదూర్లం

ఇక మా కష్టాలు

పరమేశా గంగ విడుము ...

మాకు కొళాయిల్లోంచి ఒదుల్తాడొకడు నీళ్ళు
అప్పుడప్పుడూ బద్ధకంవేసి తిప్పడు పంపు కీళ్ళు
నీళ్ళులేకమండిపోతూంటుంది మాకు ఒళ్ళు
ఏంచేస్తాం దాన్తోనేతగలేస్తాం మా ఒంటికుళ్ళు

జనాభా సమస్యలేక రైల్వే కంపార్ట్మెంట్

మారూంలో వుండాల్సింది ముగ్గురే ముగ్గురు
కానీ అఫీషియల్గా వుండేది నలుగురు
అనఫీషియల్గా చూస్తే ఐదుగురు
సప్లిమెంటరీపరీక్షల టైంలో ఎందుకులేగురూ.

తిండి గొడవ

ఏ నెలలో నైనా వచ్చిందంటే ట్వంటీథర్డు
మెస్బిల్లులతోనిండివుంటుంది మా నోటీసు బోర్డు
మెస్లో తిండికావాలంటే చూపాలి కార్డు
ఇది ఇచ్చే మాక్యాషియర్ ఆ రెండ్రోజులులార్డు

పుస్తకాలు జాగ్రత్త

రూంలో లేకుండా తెరచివుంచితే ర్యాక్స్
మళ్ళీ కనిపించవు వి పి పి రోత్తెప్పించుకున్న బుక్సు
ఏం చెప్పమంటారు పరీక్షల్లో మా పాట్లు
తీసుకుపోతే బుక్స్ మా క్లాస్ మేట్లు

కామా

ఇంతటిలో అవలేదు మా కష్టాలు
అవన్నీచెప్తే మాకెన్నో నష్టాలు
అందుకే ఇవి ఇంతటితో సమాప్తం
రాస్తాను మళ్ళీ కలిగితే ప్రాప్తం

రాలు అందరికీ పంచింది ఒరోజు అక్కతో సినిమాకి వెళ్ళింది పిల్లలకి గౌన్లు కొన్నది వారు కావాలన్న ఆటవస్తువులు కొనిచ్చింది దాచుకున్న డబ్బు కాక అప్పుచేసి వారిని సంతోషపెట్టింది చెల్లి బంగారునిధిలాగ అక్క కళ్ళకి కనుపించింది పిల్లలు నిద్ర పోయాక పునీతను అడిగింది "అబ్బాయి పేరేమిటి?" అంటూ వివరాలన్నీ అడిగింది.

తెలిసినంతవరకు చెప్పి "కొన్ని యింటి గలావిడకు తెలుసు అడుగు" అన్నది

అన్నీ విని చివరికి "పునీ! నీకు తెలియ నిది ఏముంది? పెళ్ళి చేసుకొని సుఖపడి నదిగను మీ బావ సంగతి తెలిసిందేగా. అమ్మ వున్నంతకాలం నాకు హాయిగా జరిగి పోయింది అన్న అమ్మ కాలేదుగా మా ఆయనకి వచ్చే జీతంలో ఈ కరువు రోజుల్లో పిల్లలకి కడుపునిండా పెట్టగలిగితే అదృష్టమే! ..." ఇలా ఎన్నో చెప్పుకు పోతున్న అక్కపై జాలిపడుతూ నిద్రా భారంతో కళ్ళు మూసుకుపోతూండగా వింటూ వుంది చివరివాక్యం విన్న పునీత వులిక్కిపడి కళ్ళు విప్పారించి "అక్కా ?!!" అంది "అవునే పునీ! నీవు బావని చేసుకో.. మన జీవితాలు హాయిగా వెళ్ళబారుతాయి మీరిద్దరు నిక్షేపంగా సంసారం చేసు కొంటూంటే నేను మీకు వండిపెట్టుతాను ఆయనకేం మగవాడు పిల్లల్ని కని నేనే యిలా వున్నాను అప్పటిలాగే వున్నారు ఆయన"

ఇక వినలేక 'శ్రవణేంద్రియాలను

మనిషి నీడ

బంధించిపెట్టే శక్తివుంటే' అనుకుంటూ కళ్ళు మూసుకుంది

మాట్లాడుతూ, మాట్లాడుతూ అక్క గుర్రు పెట్టింది కాని పునీతకు నిద్రదూరం అయింది

వున్న రెండ్రోజులు చెప్పిందే చెప్పి ఏడ్చి పోరింది తన తోడబుట్టినదాన్ని చూస్తుంటే అసహ్యమనిపించింది పునీత నిర్ణయం విన్న అక్క శపిస్తూ "ఇంతవరకు వున్న బంధం తెగిపోయింది నన్ను, నా బిడ్డల ముఖమైనా చూడలేదు నీ వెటుపోతే నాకేం! ఎవడ్ని చేసుకొంటే నాకేం!" అంది


కాలేజీనుంచి వచ్చిన పునీతకు అక్క వెళ్ళి పోయిన జాడలు కనుపించి తేలిగ్గా నిట్టూర్చి లోపలికి వెళ్ళింది బట్టలు మార్చుకుందుకు పెట్టెతీస్తే అందులో చీరెలు తక్కువై నట్లు కనుపించి జాలిగా నవ్వుకుంది తర్వాత పెట్టె అడుగునవున్న బంగారు గాజులు — ముత్యాల దండ కనపడకపోతే 'మనుష్యులు యింతేనా?' అన్నట్లుగ నవ్వుకుంది తనకున్న ఆత్మీయులు ఎలాంటి వారో తెలిసి వచ్చి ఒక లాటి ఉదాసీనత ఆవరించింది

మొట్టమొదటసారిగా లక్ష్మీనరసమ్మ యింట్లో పెళ్ళి విషయాలు మాట్లాడుతూ "రిజిష్టరు మ్యారేజ్ చేసుకుందాము" అంది పునీత గోపాల్తో "నీ యిష్టం" అన్నాడు కాని కాఫీ కప్పులు తెచ్చిన లక్ష్మీనరసమ్మ ముఖం చేటంత చేసి "పునీతా! మేమంతా లేమా! రిజిష్టరు మ్యారేజ్ ఎందుకు? చక్కగ ఇక్కడే పందిరివేసి మేమందరం మీ పెళ్ళి చేయమా!" అంది గోపాల్ దగ్గరవుండి పందిరి వేయించాడు అతని శ్రద్ధ చూసి ఈర్ష్య పడ్డారు చాలమంది పెళ్ళికి కాలేజీ స్టాఫు అటుగోపాల్ ఆఫీసు వాళ్ళూ వచ్చారు లక్ష్మీనరసమ్మ దగ్గరవుండి పెళ్ళి తతంగ మంతా నడిపించింది వారెన్గారి మంచి తనాన్ని అందరూ వేనోళ్ళ పొగిడారు

ఒడుదుడుకులు లేకుండా గడిచి పోతున్నది సంసారం లక్ష్మీనరసమ్మకి జీవితాంతం ఋణ పడి వుంటుంది, ఆ మాటే అన్నది అమెతో. పునీత తల నిమురుతూ "పిచ్చిపిల్ల" అంది ప్రేమగా

గోపాల్ తక్కువైనవాడు కాదు గవర్న మెంటు కాలేజీలో ఉద్యోగం వేయించాడు. అందరూ అభినందించారు పెట్టె బెడ్డింగు సర్దుకుంటున్న పునీతను చూసి కళ్ళ నీళ్ళు తుడుచుకుంది లక్ష్మీనరసమ్మ

క్రొత్త వూరు—క్రొత్త కాలేజీ ఇక్కడ జీవితం క్రొత్తగానే వుంది తనతో ముగ్గురే ఆడ లెక్చరర్స్, తక్కినయిద్దరు అవివాహితలు తక్కినవాళ్ళు పురుషులు. పని తక్కువ జీతం ఎక్కువ ఎంతో తీరిక చిక్కినట్లయింది. గోపాల్ ఆ వూరికే ట్రాన్స్ఫర్ చేయించు కున్నాడు ఆ నెల జీతం అంతా ఎప్పటిలా గోపాల్ చేతిలో వుంచింది డబ్బుతో పాటు పునీతను అక్కున చేర్చుకున్నాడు పునీత సిగ్గుపడుతూనే తన అనుమానాన్ని భర్తకు


ర్యాలిఫాన్ యొక్క ఆధునికంగా, ఉక్కుతో తయారు చేయబడిన
పీఠమూ, పిల్లలకు అపాయం కలుగకుండా ఉండటం కోసం తయారు చేయబడిన
ఆకర్షణీయమైన వల, ఏళ్ళ తరబడి పేచీ లేకుండా నడవటం కోసం తయారు
చేయబడిన ర్యాలిఫాన్ మోటారు, ప్రతిదీ కూడా బరువులో ఏమాత్రం
తేడా లేకుండా సరిచూసి రూపొందించబడిన బ్లేడ్లు, బట్టీలో తయారుచేసి
వెయ్యబడిన ర్యాలిఫాన్ ఇంపైన, ఆకర్షణీయమైన రంగులు, అదిగాక
అమ్మకం తర్వాత సేవను అందించటానికి ఎప్పుడూ తయారుగావుండే
ర్యాలిఫాన్ సిబ్బందీను.
15 ఏళ్ళ బట్టి అన్నిటికంటే ఎక్కువ అమ్మకం
అవుతూన్న పంకా, ఏ విధంగా ఉండాలా అన్నది
ర్యాలిఫాన్కు ఎంతో బాగా తెలుసు.
U RTF 22 TEL

చెప్పింది. సంతోషాన్ని వెలిబుచ్చక పోగా ముఖం మాడ్చుకున్నాడు.

కుంచించుకుపోతూ "మీరు తండ్రి కావటం మీకు సంతోషదాయకం కాదా!" అన్నది నిశితంగా అతని కళ్లల్లోకి చూస్తూ.

"తండ్రిని కావటానికి యిష్టమే! కాని యింత త్వరలో కాదు. చూడు. యిప్పుడున్న నీ శరీరపు బిగువు-అందం అంతలోనే అంతం కావలసిందేనా! అప్పుడేం ఏం ముంచుకు పోయిందని...నీకో లెక్చరర్‌కి యింకా పెళ్లి కాలేదు..."

మనస్సు నిరాకరిస్తున్నా అతని మాటల ప్రభావంకి లొంగిపోయి అతను తెచ్చిన మాత్రలు మింగింది.

'అనుమానమే కదా!' అని సరిపెట్టు కుంది. ఒకసారికాదు రెండుసార్లు విన్నది. 'ఇక మూడోసారి వినను' అని తీర్మానించు కున్నది.

ఈమధ్య కాలంలో పల్లెనుంచి పప్పులు, బియ్యం పట్టుకొని అత్తమామలు వచ్చారు. పునీతను చూశారు. మురిసిపోయారు. పునీతను మెచ్చుకుంటూ "అదీ వుంది. ఎందుకు. దీపపు సమ్మెటలా! చదువుకున్న దాని అణ కాలు దానికి ఎక్కడనుంచి వస్తాయి..." లోలోన గొణుక్కుంటున్న అత్తగారి మాటలు అర్థం చేసుకునే లోపల గోపాల్ వచ్చాడు. కొడుకు పెట్టిన బట్టలు చూసుకుని మురిసి పోయారు.

మరో నెల పునీత యిచ్చిన జీతం తీసుకొని ఈల వేస్తూ బజారుకు వెళ్లాడు నెల సామానులు తేవటానికి. పునీత జీతం కవరులో వుంచి భర్తకు యిచ్చేస్తుంది. "మీ జీతం నా జీతం ఏమి చేశారు. ఎంత ఖర్చు అవుతుంది. ఎంత దాస్తున్నారు" అన్న ప్రశ్నలు వేయలేదు. వేసే అవసరమూ రాలేదు. ఒకసారి అక్క మరోసారి అన్న దగ్గరనుంచి ఉత్తరాలు వచ్చాయి ఏవో అవసరాలకి డబ్బు పంపమని. ఆ వచ్చిన పుత్తరాలు గోపాల్‌కి యిచ్చింది నవ్వుతూనే అందుకున్నాడు. భర్త వాళ్లకి ఆ డబ్బు పంపే వుంటారని నమ్మింది.

సంధ్యవేళ జడవేసుకొని అద్దం పట్టుకొని వెలుతురులోకి వచ్చి నుదుట కుంకుమ దిద్దుకొనేవేళ ఓ ముసలాయన సంచి పట్టుకొని వాకిట్లో నిల్చుని వున్నాడు.

పునీత తలెత్తగానే "గోపాలం యింట్లో వున్నాడా?" అన్నాడు పల్లెనుంచి వచ్చిన ఏ రైతో అనుకుంటూ 'బజారుకు వెళ్లారు" అంది. దగ్గర్లో వున్న బెంచిపై కూర్చున్నాడు. యిల్లంతా కలియ చూశాడు. నిశ్శబ్దంగ పరిశుభ్రంగ వుంది. రేడియో — పంకా- లోన మంచాలు చూశాడు పునీతను చూశాడు. పునీత ప్రక్కన తన కూతుర్ని నిలబెట్టి చూసుకున్నాడు. ఏదో అర్థం అయినట్లు తలూపుతూ వచ్చే నిట్టూర్పును ఆపుకొనే ప్రయత్నం చేయలేదు.

ఎదుటి ముసలతను అలిసిపోయినట్లు దాహం అవసరమన్నట్లు కనుపించగా కూజా లోని నీళ్లువంపి యిచ్చింది స్టీలు చెంబుతో. చెంబును కరచుకొని గట గట త్రాగి "ఆడ కూతురివి చదువుకున్న దానివి. ఉద్యోగం కూడ చేస్తుంటివి. మా 'గంగ'ని కూడ పిలుపించుకో. అది అట్లా వుసురోమంటూ. వుంటే నీకు బాగుంటుందా! దాని ప్రాణం అంతా యిక్కడే మొగుడో మొగుడో అంటూ తీసుకుపోతా యిదో అదో అని దాటేస్తున్నాడు. పెద్ద పిల్లాడికి జ్వరం. కళ్లల్లో వత్తులేసుకుని కూమన్నది. ఎన్ని కబుర్లు పెట్టినా రాలేదు. నీవు ఆడకూతురివే — అల్లుడ్ని పంపకపోతే ఎట్లా?..."

తలలో పూలు పెటుకోవటానికి పూల మాలని సరిచేస్తూ "ఎవ్వరు తాతా నీవు? ఎవరు కావాలి? గోపాలం అంటే ఏ గోపాలం?..." అంది నవ్వును దాచుకుంటూ.

"గుమస్తా గోపాలం — మావూరి — కరణంగారి అబ్బాయి."


ఛళుక్కుమని ఒక మెరుపు- షాక్ తిన్నట్లు స్తంభించిపోయింది. మనోనేత్రం కదిలినట్లు హృదయం కలుక్కుమంది.

పిచ్చిగ చూస్తున్న తన చూపుల్లోని ప్రశ్నలకు తన జవాబు ఏమి లేదన్నట్లు అంత మెత్తగానే వచ్చిన మామగార్ని మర్యాద చేశాడు గోపాల్.

మూడోనాడు జట్కాలోనుండి దిగింది గంగ. ఆమె దిగేలోపల యిద్దరు మగపిల్లలు ముందునుంచి దూకేశారు. తల్లి దిగినాక ఏడుస్తూ దిగలేక నించుంది పిల్లది. ఆ పిల్లని దించి పడుకున్న పదేళ్లబ్బాయిని చంక లోకి ఎత్తుకుంది. నలుగురి పిల్లల తల్లి — నల్లగ సన్నగ పొడుగ్గా వుంది. అంత హుషారుగ వుంది. గొంతు కంగ్‌మని మ్రోగుతున్నది. మాట్లాడుతుంటే రెండు పళ్లు పెదాలుదాటి ముందుకు వచ్చాయి. కిటికీలో నుంచి తప్పుకొంది పునీత.

లక్ష్మీనరసమ్మ-విజ్జీ- సీతాలక్ష్మి —మిస్ ఏంజలీనా— వారి ముఖాలు యిప్పుడు ఈ క్షణంలో చూడాలనిపించింది.

అతని అందమైన ముఖంలో దాగివున్న



"నేను ఆ ఐదు రోజులు ఎవరి ముందుకూ వెళ్ళేదాన్ని కాదు.



ఇప్పుడు నాకు 'కేర్ ఫ్రీ' సానిటరీ నేప్‌కిన్‌లను
గురించి అదృష్టవశాత్తు తెలిసింది మరియు
నెలలో 30 పూర్తి రోజులు హాయిగా వున్నాను!"

వం.వర్‌రావ్‌గల క్రొత్త కేర్‌ఫ్రీ స్త్రీయొక్క
దేహమునకు పూర్తి సౌఖ్యమును, పూర్తి రక్షణను యిస్తుంది.
నెలలో ఆ ఐదు రోజులు స్త్రీయొక్క దేహమునకు ఒక ప్రత్యేక
మైన రకపు రక్షణ తప్పకుండా కావాలి. ఆ బాధ్యతను
తీసుకొనుటకు యిప్పుడు కేర్‌ఫ్రీ ఉంది.
కేర్‌ఫ్రీ యొక్క పై పొరయగు సాటిలేని పండర్‌రాప్ తేమను లోపలి
పొరలలోనికి త్వరగా పీల్చుకొంటుంది కనుక మీ చర్మము
పొడిగా ఉంటుంది మరియు మీరు సౌఖ్యముగా ఉంటారు.



[illegible]


కేర్‌ఫ్రీ [illegible] ఎంతో [illegible]. ఎందుకంటే, దానిని
ఉపయోగించిన తరువాత [illegible] 'ఫ్లష్' చేయవచ్చును
కనుక మీరు బయట తిరుగునపుడు లేక ప్రయాణములో
చికాకు ఉండదు.

కేర్‌ఫ్రీ మీ దేహమునకు సౌఖ్యముగా
సరిపోయేలా మార్చుకోగలిగే బెల్టుతో
లభిస్తోంది. ప్రతి ప్యాకులోను
ఉచితముగా యివ్వబడే కేర్‌ఫ్రీ
బెల్టు పెట్టబడింది.

అమ్మయ్య! మీరు నెలలో
80 పూర్తి రోజులు
హాయిగా ఉండగలరు!

ఇంకా, ఎక్కువ
మంది వనితలు
కావాలనే స్త్రీలకు
క్రొత్త, మేలు రకపు,
మార్చుకోగలిగే బెల్టు విడిగా
అమ్మబడుతోంది దానిని కేర్‌ఫ్రీ సానిటరీ
నేప్‌కిన్‌లను అమ్మే షాపులలో చూడండి.

ఇప్పుడు చేతిలో యిమిడే క్రొత్త పోలి బ్యాగ్‌లో



జాన్సన్ & జాన్సన్ స్త్రీలకు హాయియైన రక్షణకు

* Trade Mark © Johnson & Johnson India Ltd.

మనిషి నీడ

దేదో, తనను భయపెట్టుతూ వచ్చిన దేదో ఈరోజు తెలుసుకుంది. తనకు కనువిప్పు కలిగింది యిప్పుడే! ఏమిచేయగలదు. ఏమిచేయ లేదా! గంగ అతనితో మాట్లాడుతున్నది.

ప్రతి ఆడది తన మగనితో మాట్లాడే మాదిరే. అతను మరో పెళ్లి చేసుకుని కాపురం చేస్తున్నట్టు ఆమెకు మొదటినుంచి తెలిసి నట్లే వుంది. ఆ మాటల్లో విరుపులు లేక పోలేదు.

[ఇంకావుంది]

హైదరాబాద్ నోట్ బుక్ —తిరుమల రామచంద్ర

జాతీయ సాహిత్య పరిషత్తు

"జాతియాత్మను, జాతీయ సమైక్యాన్ని, ఆ సేతు శీత నగ వ్యాప్త సమానస్పందనను గురించి నేటి దైన్యావస్థనుంచి ఉత్తమ జీవన వ్యవస్థను నిర్మాణం చేసుకోవాలనే భూమికతో తమ తమ ప్రత్యేకతలతో, తమ తమ ధోరణులలో, తమ తమ ప్రక్రియలతో సమానాదర్శం, ఆదరంగల సాహిత్య బంధువులు ఒకవేదికగా రూపొందాలని ఆను ఆశ్కరించుకొన్న జతీయ సాహిత్య పరిషత్తు ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ ప్రథమ మహాసభలు మార్చి 8, 9 తేదీలలో కాచిగూడలోని వీర శైవ విద్యార్థి వసతిగృహం ఆవరణలో వైభవోపేతంగా జరిగాయి. ఆంధ్రప్రదేశ్ నానా గింపుల నుంచి ప్రతినిధులేగాక విద్వాంసులు అసంఖ్యాకంగా వచ్చారు. రెండు రోజులపాటు ఉదయం మధ్యాహ్నం, సాయంకాలం సభలు, మధ్యాహ్నం ప్రతినిధుల సమావేశాలు రెండు నాటి రాత్రి కవి సమ్మేళనం జరిగాయి. 8 వ తేదీ సభలు ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం ఉదయం దీపారాధనతో ప్రారంభించగా వేద విద్వాంసులు శ్రీ పాండురంగాచార్యులు, శ్రీ రామస్వామిశాస్త్రి, స్వస్తి వచనాలు పలుకగా డాక్టర్ ప్రమోద్ గర్ లాల్ స్వాగతం పలుకగా, ఆచార్య రాయప్రోలు సుబ్బారావు ప్రారంభోపన్యాసం చేశారు. అధ్యక్షుడు డాక్టర్ శ్రీ రామరాజు (పరిషత్తు అధ్యక్షులు కూడ) జాతీయ సాహిత్య పరిషత్తు ఉద్దేశాలను వివరిస్తూ, విదేశీ ల పలుకుబడితో పెడదారి పట్టిన వాఙ్మయాన్ని సరైన దరికి మళ్ళించడం తమ పరిషత్తు ఆశయమన్నారు. ఎన్నికలలో అయిన శ్రీ దేవులపల్లి రామానుజరావు తమ ప్రసంగంలో కమిటెడ్ రైటింగు అనే దాన్ని నేను విశ్వశ్రేయస్సుకు కమిటెడ్, లోకకల్యాణానికి కమిటెడ్ అని అర్థం చేసుకుంటున్నాను" అన్నారు. పరిషత్తు ప్రచురించిన 'అగ్నిగర్భ' కవితా సంపుటిని మహాకవి శ్రీ నాయని సుబ్బారావు, ఆవిష్కరిస్తూ, కవితా నాలుగ వ్యాసా యాలను చుట్టుసు తయారు చేరుకుంటలో పోల్చి చమత్కరించారు. ఆనాటి సాయంకాల సమావేశానికి ముఖ్య అతిథి ఆంధ్ర శ్రీ వి వి రామానుజాచార్యులు 'సాహిత్యంలో అన్ని ఇజాలు తమకు సమ్మతమేనంటూ, లోకకల్యాణం సంపాదన లక్ష్యంగా వుండాలన్నారు. రెండవనాటి సాహిత్యగోష్ఠికి కళాప్రపూర్ణ శ్రీ పద్మమూడి గోపాలకృష్ణయ్య అధ్యక్షత వహించారు. శ్రీ కోదాటి నారాయణరావు ప్రారంభోపన్యాసం చేశారు. ముఖ్య అతిథి విద్యామంత్రి శ్రీ మండలి వేంకట కృష్ణారావు సాహిత్య చర్చల ఆవశ్యకతను తెలిపారు. శ్రీయుతులు మధురాంతకం రాజారాం, మంజుశ్రీ, డాక్టర్ సంపత్కుమార్, జువ్వాది గౌతమరావు మన్నవ గిరిధరరావు, డాక్టర్ వేటూరి ఆనందమూర్తి, కోవెల సంపత్కుమారాచార్య, డాక్టర్ కేతవరపు రామ కోటిశాస్త్రి, డాక్టరు ముదిగొండ శివప్రసాద్, తిరుమల రామచంద్ర మొదలైనవారు పాల్గొన్నారు. మధ్యాహ్నం గోష్ఠిని రాజకుమారి ఇందిర ధనరాజుగిర్ ప్రారంభించారు. రాత్రి కవి సమ్మేళనాన్ని ప్రముఖ విద్వత్కవి శ్రీ గుంటూరు శేషేంద్రశర్మ ప్రారంభించి, కవిత మానవుని మనోబుద్ధులను ఉన్నత లోకాలకు తీసుకుపోవాలని, చమత్కారం రవ్వంతైనా వుండాలని అన్నారు. శ్రీయుతులు కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, అనుముల కృష్ణమూర్తి, డాక్టర్ ఎల్లా దుర్గయ్య, పొట్లపల్లి రామారావు, కళోజీ, రామప్ప శాస్త్రి, యెల్దండ రఘుమారెడ్డి, సిలా బంగయ్య, చెదూరి గోపాలరావు శ్రీభాష్యం విజయ సారథి, రాజకుమారి ఇందిరదేవి మొదలయిన వారు పాల్గొన్నారు. సభలు ఆసాంతం జయప్రదంగా జరిపించిన పరిషత్తు నిర్వాహకులు శ్రీయుతులు బండారు సదాశివరావు, రవ్వ శ్రీహరి మొదలయినవారు అభినందనలకు పాత్రులయ్యారు.

కన్నడ రచయితకు సన్మానం

సుప్రసిద్ధ కన్నడ రచయిత శ్రీ ఎం. వి. నాగరాజరావుకు షష్టిపూర్తి సందర్భంగా అఖిలభారత తెలుగు రచయితల మహాసభ మార్చి 6 వ తేదీన రవీంద్ర భారతిలో సన్మానించింది. ఈ సన్మానాన్ని విశ్వసాహితి ఏర్పాటు చేసింది. విశ్వసాహితి అధ్యక్షులు, వినోద యాత్రా శాఖా మంత్రి శ్రీ దేవానందరావు అధ్యక్షత వహించారు. విద్యాశాఖా మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు ఈ సందర్భంలో వెంగుళూరు ఆంధ్ర భారతి సదురగారైన కుమారి మంగళ ఎస్. రావును సన్మానించారు. చారిత్రకారులు శ్రీ రామమూర్తి, శ్రీ ఆలవుల సాంబశివరావు, శ్రీ నాగరాజరావును సన్మానించారు. శ్రీమతి కృష్ణవేణి సంజీవయ్య (విశ్వ భారతి సాంస్కృతిక శాఖ అధ్యక్షురాలు) ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. విశ్వసాహితి ఉపాధ్యక్షులు పోతుకూచి సాంబశివరావు స్వాగతం చెబుతూ, శ్రీ నాగరాజరావు, కుమారి మంగళగార్ల సేవను ప్రశంసించారు. ప్రధాన కార్యదర్శి శ్రీ కొత్తపల్లి సుబ్రహ్మణ్యం ధన్యవాదాలు సమర్పించారు.

ఉపశ్రుతి

"విప్లవ రచయితల సంఘం ప్రపంచ తెలుగు మహాసభను బహిష్కరించాలని శ్రీ శ్రీ అధ్యక్షతన నిర్ణయించిందట విన్నారా?" అన్నాను ఒక ఉపద్రవ రచయితను. "స్వామీ, శ్రీ శ్రీ గారు కేంద్ర సాహిత్య అకాడెమీ బహుమతి వద్దన్నారు మొదట. తర్వాత పుచ్చుకున్నారు. కనుక, మాటలు చేతలు వేరు గదా?" అన్నారు ఆయన.

FREE! ఉచితం!

ఎందుకీ బాధలు

ఈ లోకములో బాధలు కష్టాలు కన్నీళ్లు లేని వారెంతమంది యున్నారు? అరబ్బీయులు ఒక సామెత చెప్పుతుంటారు, "ఎప్పుడూ ఎండ కాసే ప్రదేశాలు కొంత కాలానికి ఎడారిగా మారుతాయట వెలుగును వెంబడించి చీకటి, చీకటిని వెంబడించి వెలుగు, వచ్చినట్లు కలిమిలేములు, కష్టసుఖాలు, జీవితములో ఒక భాగం కాదా! మనము ఒకటి కావాలని కోరుకొన్నప్పుడు, మనకిష్టమున్నా లేకున్నా మరియొకటి కూడ దానిని వెంబడిస్తుంది చీకటి లేక దినం సంపూర్తికాదు చింతలు లేక జీవితం కూడ సంపూర్తికాదు

ఏటు తిరిగి దేవుని బిడ్డలకు ఆ దేవుడు బాధలతో ఆదరణను అనుగ్రహిస్తాడు కాబట్టి ఆ బాధలు వారికి బాధలుగా కనిపించవు

Farry Cross by అనేస్త్రీ తన 18వ నెలలోనే కళ్ళ దృష్టి పోగొట్టుకొని గుడ్డిదయ్యింది ఒక వైద్యుడు పరధ్యానములో కళ్ళు కడిగే ద్రావకమనుకుని (midd eye wash) ఏదో Acidను ఆమె కళ్ళలో పొరపాటున గుమ్మరించారు దాని ఫలితముగా ఆమె తన కళ్ళ దృష్టిని శాశ్వతంగా కోల్పోయింది అంతే తానొక అంధురాలని తన జీవితమంతా దుఃఖిస్తూ నిట్టూర్పు విడుస్తూ కాలం గడపలేదు ఆమె క్రీస్తుప్రభు గూర్చి తెలుసుకుని ఈ మాటలు పలికింది "I know I have come to see things in my blindness that I could never have seen if I had retained the use of my eyes" అంటే "నా బాహ్య నేత్రాలతో చూడలేని సంగతులను నా గుడ్డితనములో చూడగలుగుచున్నాను" అని పలికింది నిజమే! ఇహలోకంపట్ల మన బాహ్యనేత్రములు మూయబడితేనేగాని, మన ఆత్మీయ నేత్రములు తెరువబడవు క్రీస్తుప్రభు అందించే ఆదరణవలన మన విషాదాల అడ్డుబండలు ఆత్మ విజయపు సోపానాలుగా మారగలవు

ఎక్కడన్న చూడండి, ప్రవహించే జలాలు పరిశుభ్రంగా ఉంటాయి గాని, ప్రవహించని జలాలు మురికి కుపాలు, ఆరోగ్యం హరించే క్రిమికీటకాదులకు పుట్టిల్లు, కష్టాలు కన్నీళ్లు ఎదురైనదని, మన జీవితపు స్రవంతి ప్రవాహించటం ఆగిపోతె అది కూడ ఆత్మజలితో కూడిన బీడు చెరువుగా మారిపోగలదు ప్రవహించని మృత్యు సముద్రం (Dead sea) దీనికి నిదర్శనం వేదనలను బాధలను తప్పించుకొని చీకు చింత లేని జీవితాలను ఎలా జీవించాలో నేర్పుటకు క్రీస్తుప్రభు ఈ లోకమునకు రాలేదు జీవితములో ఏది సంభవించిన ఏక రీతిగ వాటిని ఎదుర్కొని స్థిరంగ నిబ్బరముతో నిలిచి నిశ్చలత్వం కలుగజేయుటకు ఆయన ఈ లోకమునకు వచ్చాడు" లోకములో మీకు శ్రమ కలుగును ధైర్యముగ నుండుడి నేను లోకమును జయించియున్నాను" అని పలికిన క్రీస్తు గూర్చి తెలుసుకున్నారా?

– చదలవాడ చంద్రమతీదేవి.

రంగుల వల

(12వ పేజీ తరువాయి)

సిల్కులాల్చీ వేసుకుని సిల్కుపంచ తొడుక్కున్నారు కళ్ళకి గోల్డుఫ్రేం అద్దాలు బట్ట తల నిగనిగలాడుతూవుండి సువాసనలు వెదజల్లుతూంది అయిదు వేళ్ళకీ రవ్వల వుంగరాలు తళతళలాడుతున్నాయి మెడలో పులిగోటితో సన్నని బంగారు గొలుసు వ్రేలాడుతూవుంది తొణకక బెణకక నిలబడివుండిన చలపతిని చూసి టక్కున నమస్కారమండి అంటూ వినయం వొలకపోసాడు రాజారావు

'ఎవరూ? రాజారావా? ఏమిటీ అకాలమైన రాకడ?' అంటు చిర్నవ్వు నవ్వి 'రా రా' అంటు ఆహ్వానించారు చలపతి

కంగారు కప్పిపుచ్చుకొంటూ రాజారావు ఆయనకి అందర్నీ పరిచయం చేసేడు ఆయన్ని చూస్తూవుంటె భూషయ్య కాలు చేతులు వణికాయి నోరు బిగదీసుకుపోయింది పిచ్చి చూపులు చూస్తువుండిపోయాడు

చలపతిగారు అందరికీ నమస్కారాలు చేసి కూర్చోమని ఆహ్వానించేరు

అందరూ కూర్చోగానే, కుర్రాడు ఐస్ క్రీములు, యాపిలు ముక్కలు, జీడిపప్పులు తెచ్చి అందరిముందు పెట్టాడు

ఆడవాళ్ళు సిగ్గుపడుతూ ఒక మూలన మంచంమీద కూర్చున్నారు, గుసగుసలుగా కబుర్లలో పడ్డారు. వాళ్ళ మాటలు ఆ గదిలోని రోజువుడ్ మంచాలమీదా ఆ మంచాల మీది ఫ్యామ్ పరుపులమీదా, ఆ ప్రక్కనే వున్న డ్రసింగ్ టేబులుమీదా, నిలువుటద్దం మీదా మూలను గోడలోవున్న ఎయిర్కండిషనర్‌మీదా, టెలిఫోనుమీదా, బాత్ రూంలోని గైజర్‌మీదా కేంద్రీకృతమయ్యాయి

రాజారావే అందర్కీ తలా ఒకప్లేటూ ఇచ్చేడు ఆ చేత్తోనే చలపతిగారి ఆదేశం మేరకు ఎయిర్కండిషనర్‌ని 'ఆన్' చేసేడు గదిలో వాతావరణం మెత్తగా గమ్మత్తుగా చల్లగా వుంది.

కుతూహలంగా జీడిపప్పు కొరుకుతూ, 'ఆ రాజారావుగారూ! ఎప్పుడు వచ్చారు హైద్రాబాదు? ఏమిటి విశేషాలు చెప్పండి' అంటూ అడిగాడు చలపతిగారు.

రాజారావు ఆయనకి విషయమంతా విపులంగా చెప్పేడు, అంతా చలపతిగారు

కళ్లముందే కలలు ఫలించిన రోజు

మన రాష్ట్రంలో 70 శాతానికి పైగా ప్రజలు గ్రామాల్లో నివసిస్తున్నారు. వారి ఆశలూ ఆశయాలూ, వారి సుఖాలూ సంతోషాలూ అన్నీ వారు దున్నుకొనే పొలంమీదే ఆధారపడి వున్నాయి. ఆ పొలాన్ని వారు దున్నుకొనే పద్ధతీ, దాని ఫలసాయంమీద వారికిగల హక్కు భుక్తాల తీరుతెన్నులూ ఆ ప్రజల సాంఘిక జీవితంపైనా, ఆర్థిక స్థితిగతులపైనా ఎంతగానో ప్రభావం చూపిస్తాయి అందుకే అత్యధికశాతం ప్రజలకు సాంఘిక, ఆర్థిక న్యాయాన్ని కల్పించే ఉద్దేశంతో భూసంస్కరణల చట్టాన్ని శాసనసభ రూపొందించింది

మన రాష్ట్రంలో ఈయేడు జనవరి 1 వ తేదీనుండి భూసంస్కరణలు అమలు జరుగుతున్నాయి. 1973 వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ భూసంస్కరణల (భూకమతాల గరిష్ట పరిమితి) చట్టం – అంటే 1973 సంవత్సరపు 1 వ చట్టం – ఆనాటినుండి అమల్లోకి వచ్చింది.

ఈ చట్టంలోని 8 (1) వ సెక్షను పకారం, 1971 జనవరి 24 వ తేదీనగానీ, తరువాతగానీ బదలీ చేయబడిన లేక ఒక ట్రస్టు ఏర్పాటుచేయబడిన భూమితోసహా 1975 జనవరి 1 వ తేదీనాటికి 10 ఎకరాల మాగాణి లేక 25 ఎకరాల మెట్ట భూమికి మించిన భూమి విస్తీర్ణం కలిగివున్న ప్రతివ్యక్తీ, లేక కుటుంబ యూనిట్, ప్రకటించబడిన తేదీలగాయితు 30 రోజులలోగా, లేక ప్రభుత్వ ప్రకటనద్వారా పొడిగింపబడిన గడువులోగా భూమి వివరాలను ట్రిబ్యూనల్ ముందు ప్రకటించు కోవాలి. 1974 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ భూసంస్కరణల (భూకమతాల గరిష్ట పరిమితి) నిబంధనలలో నిర్ణయించిన 1 వ ఫారం రూపంలో యీ ప్రకటన జరగాలి. ఈవిధంగా ప్రకటించే గడువును ప్రభుత్వంవారు 1975 ఏప్రిల్ 11 వ తేది వరకు పొడిగించారు.



24 (1) సెక్షన్ ప్రకారం ఏ వ్యక్తి అయినా ఉద్దేశపూర్వకంగా, తగిన కారణం లేకుండా యీవిధంగా తన భూకమతాల వివరాలను ప్రకటనచేయని పక్షంలో రెండేండ్లవరకు జైలుశిక్ష, లేక రెండు వేల రూపాయల జుల్మానాకుగానీ, లేక యీ రెండు శిక్షలకుగానీ పాత్రుడవుతాడు.

భూకమతాల వివరాలు ప్రకటించవలసినవారు ఎక్కువభాగం పల్లెసీమల్లో వుండేవారుగనుక వారికి బాగా తెలియ గలందులకై యీ ప్రకటన చేయబడింది.

వెంటనే, గడువులోగా, అందరూ యీ వివరాలు ప్రకటించవలసిందిగా విజ్ఞప్తి.

ఆం. ప్ర. ప్ర. సమాచార, పౌర సంబంధ శాఖ, హైదరాబాదు.

DIPR/503-C3/Advt/75

త్వరలో సీరియల్ !

'శమంత – హేమంత'

ప్రారంభం !

వివరాలు మైవారం !

—సం.

రంగులపల

ప్రశాంత వదనంతో చిర్నవ్వు నవ్వుతూ విన్నారు. విని 'అబ్బాయికి అమ్మాయి నచ్చిందా? మరి' అని అడిగేరు.

'అదంతా ముందే అయిపోయింది. కోరిన కట్నం ఇస్తాడు మా బావ.' లాంఛనాలన్నీ ఇస్తాం. ఏం కావాలో సెలవిస్తే అన్నీ 'అమలు జరుపుతాం" అన్నాడు రాజారావు.

'నలభై ఎకరాలు మాగాణి. మువ్వయి ఎక రాల మెట్ట ప్రత్తి వేశాము' అంటూ పొంగలు కార్చుకుంటు చెప్పేడు భూషయ్య. చలపతి ఆయన్ని సాదరంగా చిరునవ్వుతో చూసేరు. ఆమాపుకి కంగారుపడి తబ్బిబ్బ యిన భూషయ్య నోట మాటరాక మరి మాటలు పెగులలేదు.

అంతా రాజారావే చూసుకొన్నాడు.

ముంజాలని ఆయనకి చూపించేడు. కట్నం వ్యవహారాలు అన్నీ మాట్లాడేడు. లాంఛనాల లిస్టులు తయారుచేసేడు. వివరాలన్నీ సవివ రంగా ఖరారు చేసుకొన్నాడు.

(ఇంకా వుంది)

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street,

జి ఎస్ కొమన్నూతుల

ఏమండీ రామలక్ష్మిగారూ, మీరు ఆడవారైనంత
(మా)త్రాన స్వజాతి అభిమానం వుండాలంటారా ?
ప్రశ్నలకు జవాబులే కనిపించవు!
మీరు సరిగ్గా చూడ్డంలేదు మీ సంక్షేపెక్కువ
...తి అభిమానమేనా ప్రదర్శించలేని ఆడది
...డా ఆడదేనా— అంటారు మీరే—మళ్లీ ఇదేం
...?!

ఆర్ వి మద్రాసు.

నిరుద్యోగ సమస్య ఎలా పరిష్కరించేది ?
ఏముందీ ? అందరికీ ఉద్యోగాలిచ్చి! (మరి అంద
రికీ ఉద్యోగాలివ్వడం ఎలా ? అని అడక్కండి అదే
...రదు !)


"అన్న దమ్ముల కథ"లో రోజా, చంద్రమోహన్

...డి. కె. మహబూబాబాదు.

...మతం జీవితానికి ముఖ్యం అంటారా ?
...మతం అంటే ఏమిటని మీ ఉద్దేశ్యం ? నా
...లో మతం అంటే కట్టుబాటు నైతికమైన
...బాటుకి లొంగని ప్రవర్తన—విలువ లేకుండా
...ంది.

..., ఆర్ ఎల్. సిరుననగాండ్ల,

...ంధ్ర ప్రాంతానికేనా మీ ప్రశ్నావళి ?
...ందుకలా అనుకుంటున్నారు ? భిలాయి,
..., తిరుచునాపల్లి — మద్రాసు. ఎన్నెన్ని
...తాల నుంచి రావడంలేదు ప్రశ్నలు ? నాకు
...తియ దృక్పథంలేదు !

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

ఎమ్ ఎమ్ తాడిపర్తి

శాంతియుతంగా సాగిపోతున్న స్త్రీ జీవితాలను సమానత్వం కావాలంటూ, సబలలమంటూ ప్రశాంతత లేకుండా చేస్తున్నారు

ప్రశాంతత కనీసం స్మశానంలో కూడా మీకు లభించదు. అక్కడా కొట్టుకు కొట్టుకు చచ్చిన జీవులు చెట్లు కొమ్మలకి వేలాడుతూనే వుంటాయి స్త్రీ జీవితాలు శాంతియుతంగా సాగిపోతున్నాయని మీలాంటి వాళ్లు అనుకోవడం— పిల్లి కళ్లు మూసుకుని పాలు తాగుతూ ఎవరూ "కనిపించకి పోడాన్ని" "చూడ్డం లేదని" అనుకోడం లాంటిది పెంపుడు కుక్కలకన్న హీనంగా భార్యలని చూసే పెద్దమనుష్యులున్నారు వుంచుకున్న ముండకి బంగారం పళ్లకిలిచ్చి కట్టుకున్న దానికి గంజి నీళ్లు కూడా పొయ్యని మహానుభావులున్నారు. లోకం మీది కోపం పెళ్లాం మీద తీర్చుకునే చేతకాని వాళ్లున్నారు మానసికంగా చిత్రహింస పెట్టే క్రూర మృగాలకంటే క్రూరమైన వాళ్లున్నారు వీళ్లలాంటి వాళ్లు— స్త్రీ జీవితం ప్రశాంతంగానే సాగిపోతోందనుకోవడం అరికాళ్ల కింద మంటలు రేపి ఆడది నాట్యం చేస్తోంది అనడంలా వుంటుంది. దెయ్యం వేదం వల్లె వేస్తున్నట్టు, మేక తోలు కప్పుకుని తోడేలు శాంతిశాంతి అంటున్నట్టు— అసహజంగా— అసహ్యంగా వుంటుంది! ఈ పరిస్థితి మారడానికి సమానత్వం కావలసిందే!

కె. ఆర్. మద్రాసు.

నాకు మీ చేతి వంట రుచి చూడాలని వుంది.

వద్దు తల్లీ, కోరి ప్రాణం మీదికి ఎందుకుతెచ్చుకుంటావు?!

డి ఎస్ ఆర్ సిద్దిపేట

కర్ర కాలితే బూడిద అవుతుంది మరి మనిషి మనసు కాలితే—

బూడిదే అవుతుంది! 'బంగారం' అవుతుందని భ్రమ పడకండి!

సుధ, తిరుపతి.

వివాహమనేది స్త్రీ పురుషుల మానసిక అనుబంధం నవసమాజంలో కేవలం స్త్రీ తన అలంకరణల కోసం, ఆడంబరాలకోసం సంఘ కట్టుబాటుకోసం— భర్తను పూహించుకుంటుంది సమర్థించుకోగలరా?

ఏం భాయీ, సవాల్ చేస్తున్నట్టుందే! మానసిక సంబంధానికి— వాస్తవ పరిణామం— కదా—సంతానం?! తమరి సంగతి మరిచి వివాహమనే పదాన్ని నిర్వచిస్తున్నారు! ఆడంబరాలకోసం, అలంకరణల కోసం భర్తే అక్కరలేదు సంపాదించుకునే నేర్పుంటే చాలు! మానసికంగా పెరిగిన ప్రేమకు ఫలితం కల్గి ఆ ఫలితానికి యీ సమాజంలో విలువ వుండాలన్న సదుద్దేశ్యమే— వివాహం చేసుకోడానికికారణం!

ఎస్. బి బిబికుంద్

ఏమండీ రామలక్ష్మిగారు ఈ రోజుల్లో ఆడవారు మరీ బరితెగించి పోతున్నారు?

బరితెగించడం కాదు— మేమూ మనుషులమేనని చెప్పుకుందుకు భాష నేర్చుకుంటున్నారు

ఎ ఎస్. వి. డి. ముత్తారిపాలెం.

ఆడది ఒక్కసారి పోగొట్టుకుంటే తిరిగి పొందలేనిది ఆత్మగౌరవం అన్నారు మేం శీలం అనుకుంటున్నాం—

బంగ్లాదేశ్‌లో చెరచబడ్డ లక్షలాది మహిళలు 'శీలం' కోల్పోయారనా మీ ఉద్దేశం ? కాదు— బ్రతికి వున్నన్నాళ్లు వాళ్లు పోగొట్టుకొన్నది ఆత్మగౌరవమే కదా!

వై. ఎం. ఎస్. ఆర్. పామ్నూరు

ఇంటిపేరు ఒకటే కదా ? సుప్రసిద్ధ నవలా రచయిత్రి కవుసల్యాదేవి గార్కి అరికెపూడి, కోడూరి అను రెండు యింటిపేర్లు ఎందుకొచ్చాయి

కోడూరి కవుసల్యగా పేరు తెచ్చుకుని అరికెపూడి వారింటి కోడలైనట్టుంది పామూన్యులు అరికెపూడి కవుసల్య అంటే యీవిడెవరో కొత్త రచయిత్రి అనుకునే ప్రమాదం వుందని అది లేకుండా రెండు పేర్లూ జోడించి రెండు కుటుంబాలకీ తన ఘనకీర్తి పంచుతూంది.


సంగీత నాటక అకాడమీ "ఫెలోషిప్"ను రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నుంచి అందుకుంటున్న శ్రీమతి ఎం. ఎస్. సుబ్బలక్ష్మి. [స్వాతి 7 న్యూఢిల్లీ]


యువతి లాగే
ఉండాలని
అభిలాషపడే
యువతికి
చీరలు
DCM
TEXTILES
600